


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — PEN POWER TELUGU DAILY — ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 350 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శనివారం 23 ఆగస్టు 2025 వెల : 5/-రూ॥
VOLUME :11 ISSUE :350 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SAT 23 AUGUST 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

## చైనాలో కుప్పకూలిన రైల్వే బ్రిడ్జి...
# 12 మంది మృతి

- చైనాలో నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి కూలి ఘోర ప్రమాదం
- యెల్లో రివర్‌పై కుప్పకూలిన రైల్వే వంతెన
- ఘటనలో 12 మంది కార్మికులు మృతి, నలుగురు గల్లంతు
- స్టీల్ కేబుల్ ఫెయిల్ అవడమే కారణమని ప్రాథమిక నిర్ధారణ
- ప్రపంచంలోనే అతిపెద్ద స్టీల్ ట్రస్ ఆర్చ్ బ్రిడ్జిగా గుర్తింపు



వివరాలు 2లో..

## గాజాలో తీవ్ర కరవు నెలకొంది
### అధికారికంగా ప్రకటించిన ఐక్యరాజ్యసమితి

- మధ్యప్రాచ్యంలో కరవును ప్రకటించడం ఇదే మొదటిసారి
- ఐరాస నివేదిక పూర్తిగా అబద్ధమని కొట్టిపారేసిన ఇజ్రాయెల్
- ఇదంతా హమాస్ చేస్తున్న తప్పుడు ప్రచారమని ఇజ్రాయెల్ ఆరోపణ
- వెంటనే కాల్పుల విరమణ జరగకపోతే పరిస్థితి మరింత తీవ్రం కానుందని హెచ్చరిక



వివరాలు 2లో..

## జస్టిస్ సుదర్శన్ రెడ్డి నక్సలిజానికి మద్దతిచ్చారు
### ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డిపై అమిత్ షా తీవ్ర వ్యాఖ్యలు

- ఉపరాష్ట్రపతి ఎన్నికల వేళ వేడెక్కిన రాజకీయాలు
- ఆయన ఇచ్చిన సల్వా జుడుం తీర్పు వల్లే నక్సలిజం పెరిగిందని వెల్లడి
- ఆ తీర్పు లేకపోతే 2020 నాటికే నక్సలిజం అంతమయ్యేదని వ్యాఖ్య
- సుప్రీంకోర్టు వేదికను కాంగ్రెస్ దుర్వినియోగం చేసిందని విమర్శ



వివరాలు 2లో..



## దేశానికే ఆదర్శంగా ఏపీ 'నైపుణ్యం పోర్టల్'

- యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు నైపుణ్యం పోర్టల్
- పరిశ్రమల అవసరాలకు, యువత నైపుణ్యాలకు మధ్య వారధిగా పోర్టల్ ఉండాలన్న లోకేశ్
- దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు ఇంటర్ లో ఎంపీసీ, బైపీసీకి అనుమతించాలని ఆదేశం

పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేం దుకు ప్రభుత్వం తీసుకొస్తున్న 'నైపుణ్యం పోర్టల్'ను దేశానికే ఆదర్శం గా నిలిచేలా రూపొందించాలని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. పరిశ్రమల అవసరాలకు, యువత నైపుణ్యాలకు మధ్య వారధిగా ఈ పోర్టల్ పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. ఉండవల్లిలోని తన నివాసంలో నైపుణ్య అభివృద్ధి శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఈ కీలక ఆదేశాలు జారీ చేశారు.
సెప్టెంబర్

వివరాలు 2లో..

# ఎన్డీయేలో ఉన్నాం...
## విపక్షాల అభ్యర్థికి ఎలా మద్దతిస్తాం?

- ఢిల్లీలో ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌తో చంద్రబాబు భేటీ
- రాధాకృష్ణన్‌కు టీడీపీ పూర్తి మద్దతిస్తుందని ప్రకటన
- ఆయన దేశం గౌరవించే వ్యక్తి అని చంద్రబాబు ప్రశంస
- గెలిచే అవకాశం లేకున్నా ఇండియా కూటమి అభ్యర్థిని నిలబెట్టడంపై విమర్శ
- ఎన్డీయేలో ఉంటూ ప్రతిపక్ష అభ్యర్థికి మద్దతివ్వలేమని స్పష్టీకరణ



పెన్ పవర్ డెస్క్:గెలిచే అవకాశం లేదని స్పష్టంగా తెలిసినప్పటికీ, కేవలం రాజకీయాల కోసం ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిని బరిలో నిలుపుతోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు విమర్శిం చారు. ఎన్డీయే కూటమిలో భాగస్వామిగా ఉన్న తెలుగుదేశం పార్టీ, ప్రతిపక్ష అభ్యర్థికి ఎలా మద్దతు ఇస్తుందని ఆయన ప్రశ్నించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న చంద్రబాబు ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌తో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్డీయే భాగస్వామ్య పక్షాలన్నీ ఏకగ్రీవంగా సీపీ రాధాకృష్ణన్‌ను ఎంపిక చేశాయని, ఆయనకు తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని చంద్రబాబు స్పష్టం చేశారు. రాధాకృష్ణన్ తనకు పాత మిత్రుడని, దేశం గౌరవించదగిన వ్యక్తి అని కొనియాడారు. ఆయన ఉపరాష్ట్రపతి పదవికే వన్నె తెస్తారని, అలాంటి వ్యక్తికి మద్దతు ఇవ్వడం ఆనం దంగా ఉందని అన్నారు."తెలుగుదేశం పార్టీ ఎన్నిక లకు ముందు నుంచే ఎన్డీయేలో ఉంది. కేంద్రంలో, రాష్ట్రంలో మేం ఎన్డీయే ప్రభుత్వంలో భాగస్వాము లుగా ఉన్నాం. అలాంటప్పుడు ప్రతిపక్షాలు మా నుంచి మద్దతు ఆశించడం సరికాదు" అని చంద్ర బాబు పేర్కొన్నారు. ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి తెలుగు వ్యక్తి అనే అంశంపై మాట్లాడుతూ, గెలిచే అవకాశం ఉన్నప్పుడే అభ్యర్థిని నిలబెట్టాలని అభిప్రాయపడ్డారు. గతంలో పీవీ నరసింహారావు విషయంలో తెలుగు వ్యక్తి అనే భావనతో కాంగ్రెస్‌లో లేకపోయినా టీడీపీ మద్దతిచ్చిందని, కానీ ప్రస్తుత పరిస్థితులు వేరని ఆయన వివరించారు. కూటమి ధర్మానికి కట్టుబడి ఎన్డీయే అభ్యర్థికే తమ ఓటు ఉంటుందని ఆయన తేల్చిచెప్పారు.

## ఏపీలో ఉచితంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ...

- ఆగస్టు 25 నుంచి రాష్ట్రవ్యాప్తంగా స్మార్ట్ రేషన్ కార్డుల ఉచిత పంపిణీ
- మొత్తం 1.45 కోట్ల కుటుంబాలకు నాలుగు దశల్లో కార్డుల అందజేత
- గ్రామ, వార్డు సచివాలయాల సహకారంతో రేషన్ షాపుల వద్ద పంపిణీ
- క్యూఆర్ కోడ్, టోల్ ఫ్రీ నంబర్‌తో సరికొత్తగా స్మార్ట్ కార్డులు
- పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాకు టెక్నాలజీతో చెక్: మంత్రి నాదెండ్ల
- కొత్తగా 6.71 లక్షల రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటన



పెన్ పవర్ డెస్క్: ఆంధ్రప్రదేశ్‌లోని రేషన్ కార్డుదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఒక శుభవార్త అందించింది. అత్యాధునిక సాంకేతికతతో కూడిన స్మార్ట్ రేషన్ కార్డులను రాష్ట్రవ్యాప్తంగా ఉచితంగా పంపిణీ చేసేందుకు శ్రీకారం చుట్టింది. ఈ నెల 25వ తేదీ నుంచి నాలుగు దశల్లో ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల

వివరాలు 2లో..

## అవినీతిపై సరికొత్త అస్త్రం..
### జైలు నుంచి ఫైళ్లపై సంతకాలు చేసే రోజులు పోయాయి



- అవినీతిపై కొత్తగా తెచ్చిన మూడు బిల్లులను సమర్థించిన ప్రధాని మోదీ
- తీవ్ర ఆరోపణలతో అరెస్టయితే 30 రోజుల్లో బెయిల్ తప్పనిసరి అని వెల్లడి
- బెయిల్ రాకపోతే 31వ రోజు పీఎం, సీఎం పదవికి రాజీనామా చేయాలి
- జైలు నుంచి ఫైళ్లపై సంతకాలు చేసే రోజులు పోయాయంటూ పరోక్ష విమర్శలు
- కొత్త చట్టాలంటే ప్రతిపక్షాలకు భయం పట్టుకుందని ఎద్దేవా
- కాంగ్రెస్, ఆర్జేడీల అవినీతిపై బీహార్ సభలో తీవ్ర స్థాయిలో ధ్వజం

వివరాలు 2లో..

## కోనసీమలో గోదావరి ఉధృతి..
### అధికారులను అప్రమత్తం చేసిన మంత్రి అచ్చెన్నాయుడు

- కోనసీమలో గోదావరి వరద పరిస్థితిపై మంత్రి అచ్చెన్నాయుడు సమీక్ష
- అధికారులు 24 గంటలూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు
- గోదావరి ఉధృతితో నీట మునిగిన పలు లంక గ్రామాలు
- ప్రాణాలకు తెగించి పడవలపైనే ప్రజల రాకపోకలు
- సహాయక చర్యల్లో జాప్యం వద్దని మంత్రి కీలక సూచనలు



పెన్ పవర్ డెస్క్:గోదావరి నది ఉగ్రరూపం దాల్చడంతో కోనసీమ జిల్లాలో ని లంక గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. పెరుగుతున్న వరద ప్రవాహంతో

వివరాలు 2లో..

## వైసీపీ ముసుగు మళ్లీ తొలగింది.. లోనున్న కాషాయ కండువా మరోసారి బయటపడింది

- ఉపరాష్ట్రపతి ఎన్నికలో ఎన్డీయేకు వైసీపీ మద్దతివ్వడంపై షర్మిల విమర్శ
- బీజేపీతో తెర వెనుక అక్రమ పొత్తు కొనసాగిస్తోందని మండిపాటు
- బాబు, జగన్, పవన్ ముగ్గురూ బీజేపీకి తొత్తులేనన్న షర్మిల

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లో అధికార వైసీపీ మరోసారి తన బీజేపీ అనుకూల వైఖరిని బయటపెట్టుకుందని, ఆ పార్టీ బీజేపీకి బీ-టీమ్‌గా పనిచేస్తోందన్నది మళ్ళీ రుజువైందని ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల విమర్శించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థికి మద్దతు

వివరాలు 2లో..





## యూరియా బ్లాక్ మార్కెట్ దందా జరుగుతోంది
### ప్రభుత్వంపై కాకాని తీవ్ర ఆరోపణలు

- కూటమి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరించిందన్న కాకాని
- రాష్ట్రంలో యూరియా బ్లాక్ మార్కెట్‌కు తరలిపోతోంది
- బస్తాకు రూ.200 అదనంగా వసూలు చేస్తున్నారని ఆరోపణ

వివరాలు 2లో..

## చైనాలో చరిత్రలోనే అతిపెద్ద సదస్సు!
### మోదీ సహా హాజరుకానున్న 20 మంది ప్రపంచ నేతలు

- చైనాలోని టియాంజిన్‌లో జరగనున్న ఎస్సీఓ శిఖరాగ్ర సదస్సు
- చరిత్రలోనే అతిపెద్ద సమావేశంగా చైనా ప్రకటన
- ఈ నెల 31 నుంచి సెప్టెంబర్ 1 వరకు రెండు రోజుల భేటీ
- హాజరుకానున్న ప్రధాని మోదీ, పుతిన్, జిన్‌పింగ్‌తో పాటు 20 మంది నేతలు
- పాల్గొననున్న ఐరాస సెక్రటరీ జనరల్, ఇతర అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు
- సదస్సు ద్వారా తమ ప్రాబల్యాన్ని చాటుకోవాలని చూస్తున్న చైనా



పెన్ పవర్ డెస్క్:చైనాలోని టియాంజిన్ నగరం ఒక భారీ అంతర్జాతీయ సదస్సుకు వేదిక కానుంది. షాంఘై సహకార సంస్థ (ఎస్సీఓ) శిఖరాగ్ర సమావేశం ఈ నెల 31, సెప్టెంబర్ 1 తేదీల్లో జరగనుందని, ఇది సంస్థ చరిత్రలోనే అతిపెద్దదిగా నిలవనుందని చైనా శుక్రవారం ప్రకటించింది. ఈ కీలక సమావేశానికి భారత ప్రధాని నరేంద్ర మోదీ సహా సుమారు 20 మంది ప్రపంచ దేశాల అధినేతలు హాజరుకానున్నారు. ఈ వివరాలను చైనా విదేశాంగ శాఖ సహాయ మంత్రి లియు బిన్ మీడియా సమావేశంలో వెల్లడించారు. ఎస్సీఓ కూటమికి ఈ ఏడాది చైనా అధ్యక్షత వహిస్తోందని, ఆతిథ్య దేశంగా నిర్వహిస్తున్న ఐదో సదస్సు ఇదేనని ఆయన తెలిపారు. ఈ సదస్సులో చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, భారత ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొంటారని ధృవీకరించారు.

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

### ఈ ఎమ్మెల్యేలను మార్చాల్సిందేనా?

# కొత్తవారు వస్తారా?

కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత ఏడాదిలోనే అనేక వివాదాలు చోటు చేసుకున్నాయి. అయితే ప్రభుత్వ పరంగా కాదు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల కాదు. కేవలం ఎమ్మెల్యేల వల్లనే పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది. ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకూ ఎమ్మెల్యేలో చాలా మంది పార్టీ లైన్ దాటి వ్యవహరిస్తున్నారు. లెక్కలేని తనం వారిలో కనిపిస్తుంది. నియోజకవర్గానికి తామే బాస్ లుగా వ్యవహరిస్తున్నారు. తాము ఎన్నికయింది ఎవరి వల్లనన్నది గుర్తించని పరిస్థితుల్లోకి కొందరు ఎమ్మెల్యేలు వచ్చేశారు. అందుకే టీడీపీ నాయకత్వానికి ఈ ఎమ్మెల్యేలతో ఇబ్బందికరంగా మారింది. నిజానికి చెప్పాలంటే చంద్రబాబు నాయుడు గత మూడు దఫాలు ముఖ్యమంత్రిగా చేసినప్పుడు తలెత్తని వివాదాలు ఇప్పుడు కనిపిస్తున్నాయి.

**నాడు ఎమ్మెల్యేలు...**

నాడు ఎమ్మెల్యేలు ఒక పద్ధతిని పాటించేవారు. నియోజకవర్గాల్లో ఎలాంటి అవినీతి పనులకు, అక్రమాలకు వేలు పెట్టేవారు కాదు. అవసరమనుకుంటే స్థానిక నియోజకవర్గ ప్రజలకు సాయం చేసి వారి మన్ననలను పొందేవారు. కాకుంటే బయట ప్రాంతాల్లో వ్యాపారాలు చేసుకోవడంతో పాటు ఏదో ఒక పెద్ద పైరవీని చేసుకుని తాము ఎన్నికల్లో ఖర్చు పెట్టుకున్న మొత్తాన్ని తిరిగి రాబట్టుకునే ప్రయత్నం చేసేవారు. అప్పట్లో ఇవేమీ బయటకు వచ్చేవి కావు. కానీ ఇప్పుడు ఇలా కాదు. నియోజకవర్గాల్లోనే ఎమ్మెల్యేలు దుకాణాలు తెరిచారు. ఇసుక, మద్యం ఏ విషయంలోనూ వేలు పెట్టకుండా ఉండలేకపోతున్నారు. నియోజకవర్గం ప్రజల వద్దనే చేతులు కూడా చాచేవారు కూడా లేకపోలేదు. దీనికి తోడు హంగామా, అనుచరుల ముందు ఎమ్మెల్యే అని చెప్పుకోవడానికి చేస్తున్న వీరంగం చేస్తున్నారు.

**కంట్రోల్ చేయడం ....**

వీరిని కంట్రోల్ చేయడం నాయకత్వానికి కూడా సాధ్యం కాదు. అలవాటు పడిన ప్రాణం ఊరికే ఉండదు. అందుకే ఎమ్మెల్యేలు చేసిన తప్పులను ఒక్కొక్కటిగా నాయకత్వం లెక్క పెట్టుకోవాల్సి వస్తుంది. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేల పనితీరుపై నివేదికలు తెప్పించుకుంటున్నారు. పార్టీ నుంచి సస్పెండ్ చేసుకుంటూ పోతే చాలా మందిని చేయాల్సి వస్తుంది. అందుకే వార్నింగ్ లతో సరిపెడుతున్నారు. అయితే ప్రస్తుతం ఉన్నఎమ్మెల్యేల్లో చాలా మందికి వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లు దొరకడం కూడా కష్టమేనని అంటున్నారు. మొన్నటి ఎన్నికల్లోనే చంద్రబాబు సీనియర్ నేతలను నిర్దాక్షిణ్యంగా పక్కన పెట్టారు. ఈసారి ఇప్పుడు వివాదాల్లో చిక్కుకుంటున్న వారికి మాత్రం నో టిక్కెట్ అన్నది పార్టీ వర్గాల నుంచి వినిపిస్తున్న టాక్. కార్యకర్తల అభిప్రాయం కూడా ఇలాగే ఉండటంతో నాలుగేళ్లు వీరు ఏం చేసినా వార్నింగ్ లతో సరిపెట్టాల్సిందే. అంతే తప్ప చర్యలుండవు. అసలు చర్యలు ఎన్నికల్లోనే.

## వైసీపీ ముసుగు మళ్లీ తొలగింది.. లోనున్న కాషాయ కండువా మరోసారి బయటపడింది

- మొదటి పేజీ తరువాయి

ప్రకటించడం ద్వారా వైసీపీ అసలు రంగు బయటపడిందని ఆమె ఆరోపించారు. ఈ విషయంపై ఆమె ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. "వైసీపీ ముసుగు మళ్ళీ తొలగింది. లోనున్న కాషాయ కండువా మరోసారి బయటపడింది. మోదీకి దత్తపుత్రుడే అని రాష్ట్ర ప్రజలకు కుండబద్దలు కొట్టినట్లు అర్థమైంది" అంటూ ఆమె పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్షం ముసుగులో ఉన్నది కూడా మోడీ పక్షమేనని స్పష్టమైందని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాన పార్టీలన్నీ బీజేపీకి అనుకూలంగానే వ్యవహరిస్తున్నాయని షర్మిల ఆరోపించారు. "బీజేపీ అంటే... బాబు, జగన్, పవన్.. ముగ్గురు మోదీ గారి తొత్తులే. బీజేపీకి ఊడిగం చేసే బానిసలే" అని ఆమె తీవ్రస్థాయిలో విమర్శించారు. టీడీపీ, జనసేన పార్టీలు తెర మీద పొత్తు పెట్టుకుంటే, వైసీపీ మాత్రం బీజేపీతో తెర వెనుక అక్రమ పొత్తు కొనసాగిస్తోందని అన్నారు. వైసీపీ తీరు రాష్ట్రంలో కూటమి పక్షాలతో కుస్తీ, ఢిల్లీలో మతపిచ్చి బీజేపీతో దోస్తీ అన్నట్లుగా ఉందని ఆమె ఎద్దేవా చేశారు. ఎన్డీయే అభ్యర్థికి మద్దతు ఇవ్వడానికి వైసీపీకి సిగ్గుండాలని ఆమె వ్యాఖ్యానించారు.

# యూరియా బ్లాక్ మార్కెట్ దందా జరుగుతోంది

రాష్ట్రంలో యూరియాకు తీవ్ర కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు అమ్ముకుంటున్నారని వైసీపీ నేత, మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. బస్తాకు రూ. 200 వరకు అదనంగా వసూలు చేస్తూ వ్యాపారులు రైతులను దోచుకుంటుంటే ప్రభుత్వం చోద్యం చూస్తోందని ఆయన మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వ్యవసాయ రంగాన్ని పూర్తిగా గాలికి వదిలేసిందని విమర్శించారు.

రైతులు ఎండనకా వాననకా యూరియా కోసం పడిగాపులు కాయాల్సిన దుస్థితి ఏర్పడిందని కాకాని ఆవేదన వ్యక్తం చేశారు. "బూస్టర్ డోస్ సమయంలో యూరియా అందకపోతే పంటలు పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉంది. కానీ ప్రభుత్వం ముడుపులు తీసుకుని ప్రైవేట్ వ్యక్తులకు యూరియాను కట్టబెట్టింది" అని ఆయన ఆరోపించారు. ఒకసారి ఎరువుల నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, మరోసారి కొరత ఉందని చెబుతూ ప్రభుత్వం పరస్పర విరుద్ధ ప్రకటనలు చేస్తోందని దుయ్యబట్టారు. అసలు ఏ హోల్‌సేల్ వ్యాపారులకు ఎరువులు సరఫరా చేశారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రైతుల వేషాలు వేసి, సెట్టింగులు ఏర్పాటు చేసుకుని మాట్లాడటం తప్ప అన్నదాతలకు చేసిందేమీ లేదని కాకాని విమర్శించారు. "రాష్ట్రంలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదు. అతివృష్టి, అనావృష్టితో రైతులు నష్టపోతే కనీసం సమీక్షలు నిర్వహించిన పాపాన పోలేదు. ఇది రైతుల గురించి ఆలోచించని దుర్మార్గమైన ప్రభుత్వం" అని అన్నారు.

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతు భరోసా కేంద్రాల (ఆర్బీకే) ద్వారా రైతులకు అండగా నిలిచామని, ధరల స్థిరీకరణ నిధితో ఆదుకున్నామని గుర్తు చేశారు. కానీ నేటి కూటమి ప్రభుత్వంలో నేతలు దోచుకోవడానికే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇతరుల పథకాలను కాపీ కొట్టడం మినహా చంద్రబాబుకు కొత్తగా ఆలోచించడం తెలియదని కాకాని ఎద్దేవా చేశారు.

# జస్టిస్ సుదర్శన్ రెడ్డి నక్సలిజానికి మద్దతిచ్చారు

ఉపరాష్ట్రపతి ఎన్నికల వేళ రాజకీయాలు వేడెక్కాయి. విపక్ష ఇండియా కూటమి అభ్యర్థి, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డిపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా సంచలన ఆరోపణలు చేశారు. సుదర్శన్ రెడ్డి తన తీర్పు ద్వారా నక్సలిజానికి పరోక్షంగా ఊతమిచ్చారని, ఆయన నక్సలిజం మద్దతుదారు అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

శుక్రవారం ఢిల్లీలో జరిగిన మనోరమ న్యూస్ కాన్‌క్లేవ్‌లో అమిత్ షా మాట్లాడుతూ, "జస్టిస్ సుదర్శన్ రెడ్డి నక్సలిజానికి సహకరించిన వ్యక్తి. ఆయన ఇచ్చిన సల్వా జుడుం తీర్పు వల్లే దేశంలో నక్సల్ ఉగ్రవాదం ఏళ్లపాటు కొనసాగింది. ఒకవేళ ఆ తీర్పు రాకపోయి ఉంటే, 2020 నాటికే నక్సలిజాన్ని పూర్తిగా తుడిచిపెట్టేవాళ్లం," అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వామపక్షాల ఒత్తిడికి తలొగ్గి ఇలాంటి వ్యక్తిని అభ్యర్థిగా నిలబెట్టిందని, సుప్రీంకోర్టు వంటి పవిత్రమైన వేదికను దుర్వినియోగం చేసిందని ఆయన విమర్శించారు.

**ఏమిటీ సల్వా జుడుం తీర్పు?**

ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులను ఎదుర్కోవడానికి 2005లో అప్పటి ప్రభుత్వం గిరిజన యువతతో 'సల్వా జుడుం' పేరుతో ఒక పౌర సైన్యాన్ని ఏర్పాటు చేసింది. వీరికి ఆయుధ శిక్షణ ఇచ్చి స్పెషల్ పోలీస్ ఆఫీసర్లుగా నియమించింది. అయితే, ఈ దళంపై మానవ హక్కుల ఉల్లంఘన ఆరోపణలు వెల్లువెత్తాయి. దీనిపై దాఖలైన పిటిషన్‌ను విచారించిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం 2011లో చరిత్రాత్మక తీర్పు వెలువరించింది. పౌరులకు ఆయుధాలిచ్చి ప్రభుత్వమే హింసను ప్రోత్సహించడం రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేస్తూ సల్వా జుడుంను రద్దు చేసింది. కాగా, అధికార ఎన్డీఏ కూటమి తమ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను బరిలోకి దింపిన విషయం తెలిసిందే. ఆయన తమిళనాడుకు చెందిన సీనియర్ బీజేపీ నేత.

# గాజాలో తీవ్ర కరవు నెలకొంది

## అధికారికంగా ప్రకటించిన ఐక్యరాజ్యసమితి

గాజా నగరంలో తీవ్ర కరవు స్థితి నెలకొందని ఐక్యరాజ్యసమితి (ఐరాస) శుక్రవారం అధికారికంగా ప్రకటించింది. మధ్యప్రాచ్య చరిత్రలో ఒక ప్రాంతంలో కరువును ప్రకటించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. అయితే, ఈ నివేదికను ఇజ్రాయెల్ తీవ్రంగా ఖండించింది. ఇదంతా హమాస్ ప్రచారం చేస్తున్న అబద్ధమని కొట్టిపారేసింది. దీంతో గాజాలో వాస్తవ పరిస్థితులపై భిన్న వాదనలు వినిపిస్తున్నాయి.

ఇంటిగ్రేటెడ్ ఫుడ్ సెక్యూరిటీ ఫేజ్ క్లాసిఫికేషన్ (ఐపీసీ) అందించిన నివేదిక ఆధారంగా ఐరాస ఈ ప్రకటన చేసింది. గాజా నగరంతో సహా దాదాపు 20 శాతం ప్రాంతంలో కరవు పరిస్థితులు ఉన్నాయని నివేదిక స్పష్టం చేసింది. వెంటనే కాల్పుల విరమణ జరిగి, మానవతా సాయం అందకపోతే ఖాన్ యూనిస్, దీర్ అల్-బలా వంటి దక్షిణ ప్రాంతాలకు కూడా ఈ సంక్షోభం విస్తరించే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరించారు. జెనీవాలో జరిగిన సమావేశంలో ఐరాస సహాయ ప్రధాన అధికారి టామ్ ఫ్లెచర్ మాట్లాడుతూ, ఇది పూర్తిగా నివారించదగిన కరవు అని అన్నారు. ఇజ్రాయెల్ క్రమపద్ధతిలో అడ్డంకులు సృష్టించడం వల్లే సరిహద్దుల్లో ఆహార సరఫరా నిలిచిపోయిందని ఆయన ఆరోపించారు. "ఇది మనందరినీ వెంటాడే కరవు" అని ఆవేదన వ్యక్తం చేశారు. యుద్ధంలో ఆకలిని ఒక ఆయుధంగా ఉపయోగించడం యుద్ధ నేరమని ఐరాస మానవ హక్కుల అధికారి వోల్కర్ టర్క్ పేర్కొన్నారు.

మరోవైపు, ఐరాస నివేదికను ఇజ్రాయెల్ విదేశాంగ శాఖ తీవ్రంగా ఖండించింది. ఇది పూర్తిగా తప్పుడు, పక్షపాత నివేదిక అని పేర్కొంది. "గాజాలో కరవు లేదు. ఈ నివేదిక హమాస్ చెబుతున్న అబద్ధాలపై ఆధారపడి ఉంది" అని ఆరోపించింది. గాజాకు సహాయ సరఫరాను పెంచేందుకు తాము అన్ని చర్యలూ తీసుకుంటున్నామని ఇజ్రాయెల్ సైనిక సంస్థ 'కోగాట్' తెలిపింది.

**కరవు నిర్ధారణ ఇలా...!**

ఒక ప్రాంతంలో కరవును ప్రకటించాలంటే ఐపీసీ కొన్ని కఠినమైన నిబంధనలను పాటిస్తుంది. జనాభాలో కనీసం 20 శాతం కుటుంబాలు తీవ్ర ఆహార కొరతను ఎదుర్కోవడం, 30 శాతం చిన్నారులు తీవ్ర పోషకాహార లోపంతో బాధపడటం, ప్రతి 10,000 మందిలో ఇద్దరు పెద్దలు లేదా నలుగురు చిన్నారులు ఆకలితో మరణించడం వంటివి ఈ నిబంధనలలో ముఖ్యమైనవి. గాజాలో ఈ పరిస్థితులు ఉన్నాయని ఐపీసీ నిర్ధారించింది. అయితే, ఘర్షణల కారణంగా మరణాల సంఖ్యను కచ్చితంగా ధృవీకరించడం కష్టంగా ఉందని నిపుణులు చెబుతున్నారు. గతంలో సోమాలియా, దక్షిణ సూడాన్ వంటి దేశాల్లో కరవును ప్రకటించినా, మధ్యప్రాచ్యంలో ప్రకటించడం ఇదే తొలిసారి. 2023 అక్టోబర్ 7న హమాస్ దాడి తర్వాత మొదలైన ఈ ఘర్షణల్లో ఇప్పటివరకు 60,000 మందికి పైగా పాలస్తీనియన్లు మరణించినట్లు గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది.

# చైనాలో కుప్పకూలిన రైల్వే బ్రిడ్జి... 12 మంది మృతి

చైనాలో నిర్మిస్తున్న ఓ భారీ రైల్వే వంతెన నిర్మాణంలో ఉండగానే కుప్పకూలింది. యెల్లో రివర్‌పై శుక్రవారం జరిగిన ఈ ఘోర దుర్ఘటనలో 12 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోగా, మరో నలుగురి ఆచూకీ గల్లంతైంది. సిచువాన్-కింగ్‌హై రైల్వే ప్రాజెక్టులో భాగంగా ఈ వంతెనను నిర్మిస్తున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో సైట్‌లో ప్రాజెక్ట్ మేనేజర్‌తో సహా మొత్తం 16 మంది ఉన్నట్లు 'పీపుల్స్ డైలీ' వెల్లడించింది. స్టీల్ కేబుల్ తెగిపోవడమే ఈ దుర్ఘటనకు కారణమని ప్రభుత్వ వార్తా సంస్థ జిన్హువా తెలిపింది. ఈ ఘటనలో పది మంది అక్కడికక్కడే మరణించగా, తీవ్రంగా గాయపడిన మరో ఇద్దరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. చైనాలో రెండో అతిపెద్ద నది అయిన యెల్లో రివర్‌పై నిర్మిస్తున్న తొలి రైల్వే స్టీల్ ట్రస్ ఆర్చ్ బ్రిడ్జి ఇదే కావడం గమనార్హం. అంతేకాదు, ప్రపంచంలోనే అతిపెద్ద స్పాన్ డబుల్-ట్రాక్ స్టీల్ ట్రస్ ఆర్చ్ బ్రిడ్జిగానూ ఇది గుర్తింపు పొందింది. వంతెనకు చెందిన ప్రధాన ఆర్చ్ భాగం ఒక్కసారిగా నదిలో కూలిపోయిన దృశ్యాలను చైనా సెంట్రల్ టెలివిజన్ (సీసీటీవీ) ప్రసారం చేసింది. సమాచారం అందుకున్న వెంటనే వందలాది మంది సహాయక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

చైనాలో భద్రతా ప్రమాణాల అమలు బలహీనంగా ఉండటంతో ఇలాంటి నిర్మాణ ప్రమాదాలు తరచూ జరుగుతుంటాయని విమర్శలు ఉన్నాయి. గతేడాది డిసెంబర్‌లో కూడా షెన్‌జెన్ నగరంలో ఓ రైల్వే నిర్మాణ ప్రదేశం కూలి 13 మంది కార్మికులు గల్లంతైన విషయం తెలిసిందే.

# అవినీతిపై సరికొత్త అస్త్రం..

అవినీతిపై తమ ప్రభుత్వం మరింత కఠినంగా వ్యవహరించబోతోందని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. తీవ్రమైన అవినీతి ఆరోపణలతో అరెస్టయిన ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు, మంత్రులు 30 రోజుల్లోగా బెయిల్ పొందలేకపోతే, 31వ రోజున తమ పదవులకు రాజీనామా చేయాల్సిందేనని ఆయన అన్నారు. ఇందుకు సంబంధించిన మూడు కొత్త బిల్లులను ఆయన గట్టిగా సమర్థించారు. శుక్రవారం బీహార్‌లోని గయలో జరిగిన ఓ బహిరంగ సభలో ప్రధాని మోదీ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.

ఈ కొత్త చట్టాలను చూసి ప్రతిపక్షాలు ఎందుకు భయపడుతున్నాయో ప్రజలందరికీ తెలుసని మోదీ చురకలంటించారు. ఎన్డీయే ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ అవినీతి నిరోధక బిల్లుల పరిధిలోకి దేశ ప్రధాని కూడా వస్తారని ఆయన గుర్తుచేశారు. "ఈ చట్టం అమల్లోకి వస్తే, ఏ ముఖ్యమంత్రి, మంత్రి లేదా ప్రధానమంత్రి అయినా అరెస్ట్ అయిన 30 రోజుల్లోగా బెయిల్ తెచ్చుకోవాలి. లేదంటే వారు తమ పదవిని వదులుకోవాల్సి ఉంటుంది" అని ప్రధాని వివరించారు.

ప్రస్తుత చట్టాల ప్రకారం, ఒక చిన్న ప్రభుత్వ ఉద్యోగి 50 గంటల పాటు అదుపులో ఉంటే సస్పెండ్ అవుతాడని, కానీ ముఖ్యమంత్రులు, మంత్రులు మాత్రం జైల్లో ఉంటూ కూడా అధికార ప్రయోజనాలను అనుభవిస్తున్నారని మోదీ అన్నారు. ఇటీవల కాలంలో జైలు నుంచే ఫైళ్లపై సంతకాలు చేయడం, ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయడం చూశామని, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను ఉద్దేశించి పరోక్షంగా వ్యాఖ్యానించారు. నాయకుల తీరు ఇలా ఉంటే అవినీతిపై పోరాటం ఎలా సాధ్యమవుతుందని ఆయన ప్రశ్నించారు.

స్వాతంత్ర్యం తర్వాత 60-65 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో అవినీతి కేసులు లెక్కలేనన్ని ఉన్నాయని, కానీ తమ ప్రభుత్వానికి ఒక్క అవినీతి మరక కూడా అంటలేదని మోదీ అన్నారు. బీహార్‌లోని ఆర్జేడీ అవినీతి గురించి

ప్రతి చిన్న పిల్లాడికి కూడా తెలుసని ఎద్దేవా చేశారు. అవినీతిపై పోరాటాన్ని చివరి వరకు తీసుకెళ్లాలంటే ఎవరినీ వదిలిపెట్టకూడదనేది తన గట్టి నమ్మకమని చెప్పారు. కాంగ్రెస్, ఆర్జేడీ ప్రభుత్వాలు ప్రజాధనం విలువను ఎన్నడూ గుర్తించలేదని, తమ ఖజానాలు నింపుకోవడానికే దాన్ని ఉపయోగించాయని ఆరోపించారు. అందుకే వారి హయాంలో ప్రాజెక్టులు ఏళ్ల తరబడి అసంపూర్తిగా ఉండేవని, ప్రాజెక్టు ఆలస్యమయ్యే కొద్దీ దాని నుంచి డబ్బులు దండుకునేవారని ప్రధాని మోదీ తీవ్రంగా విమర్శించారు.

### ఏపీలో ఉచితంగా స్మార్ట్ రేషన్

# కార్డుల పంపిణీ...

- మొదటి పేజీ తరువాయి

శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. శుక్రవారం విజయవాడ సమీపంలోని కానూరు సివిల్ సప్లైస్ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఈ వివరాలను వెల్లడించారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆశయాలకు అనుగుణంగా, ప్రభుత్వ సేవల్లో పారదర్శకతను పెంచి, చివరి వ్యక్తి వరకు ప్రయోజనాలు అందాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని 1 కోటి 45 లక్షల కుటుంబాలకు ఈ స్మార్ట్ కార్డులను అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్డుల పంపిణీ ప్రక్రియను ఆయా రేషన్ దుకాణాల వద్ద గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది సహకారంతో పండుగ వాతావరణంలో నిర్వహిస్తామని అన్నారు.

స్మార్ట్ కార్డు ప్రత్యేకతలు ఇవే

ఈ కొత్త స్మార్ట్ కార్డులు కేవలం గుర్తింపు పత్రాలుగా కాకుండా, అనేక భద్రతా ఫీచర్లతో వస్తున్నాయని నాదెండ్ల మనోహర్ వివరించారు. ప్రతి కార్డుపై ప్రభుత్వ అధికారిక చిహ్నంతో పాటు, కుటుంబ సభ్యుల వివరాలు స్పష్టంగా ఉంటాయి. మోసాలకు తావులేకుండా భద్రత కోసం ప్రత్యేకంగా క్యూఆర్ కోడ్‌ను ఏర్పాటు చేశారు. అలాగే, వినియోగదారులు తమ సమస్యలు, ఫిర్యాదులను నేరుగా తెలియజేసేందుకు వీలుగా టోల్ ఫ్రీ నంబర్ 1967ను కూడా కార్డుపై ముద్రించారు. ఈ సాంకేతికత వినియోగం ద్వారా ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) బియ్యం అక్రమ రవాణాను సమర్థవంతంగా అరికట్టవచ్చని ఆయన ధీమా వ్యక్తం చేశారు. దేశంలోనే ఇంత భారీ స్థాయిలో టెక్నాలజీతో కూడిన కార్డులు పంపిణీ చేయడం బహుశా ఇదే తొలిసారి కావచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.

**నాలుగు విడతల్లో పంపిణీ ఇలా...**

కార్డుల పంపిణీని ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేసేందుకు ప్రభుత్వం పక్కా ప్రణాళికను సిద్ధం చేసింది. నాలుగు విడతల్లో జిల్లాల వారీగా పంపిణీ షెడ్యూల్‌ను మంత్రి ప్రకటించారు.

మొదటి విడత (ఆగస్టు 25): విజయనగరం, విశాఖపట్నం, ఎన్టీఆర్, తిరుపతి, నెల్లూరు, శ్రీకాకుళం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల్లో పంపిణీ ప్రారంభమవుతుంది.

రెండో విడత (ఆగస్టు 30): చిత్తూరు, కాకినాడ, గుంటూరు, ఏలూరు జిల్లాల్లో జరుగుతుంది.

మూడో విడత (సెప్టెంబర్ 6): అనంతపురం, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, అనకాపల్లి జిల్లాల్లో చేపడతారు.

నాలుగో విడత (సెప్టెంబర్ 15): బాపట్ల, పల్నాడు, వైఎస్సార్ కడప, అన్నమయ్య, శ్రీ సత్యసాయి, కర్నూలు, నంద్యాల, ప్రకాశం జిల్లాల్లో కార్డుల అందజేత పూర్తవుతుంది.

## చైనాలో చరిత్రలోనే అతిపెద్ద సదస్సు!

- మొదటి పేజీ తరువాయి

వీరితో పాటు టర్కీ అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగాన్, ఇండోనేషియా అధ్యక్షుడు ప్రభోవో సుబియాంటో, మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం, వియత్నాం ప్రధాని ఫామ్ మిన్ చిన్ వంటి ప్రముఖ నేతలు కూడా ఈ భేటీలో పాల్గొంటారని లియు బిన్ వివరించారు. దక్షిణాసియా నుంచి పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలీ, మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు కూడా హాజరవుతున్నట్లు తెలిపారు. అంతేకాకుండా, ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రస్‌తో పాటు 10 అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు కూడా ఈ సదస్సుకు రానున్నారు. ప్రస్తుతం ఎస్సీఓ కూటమిలో రష్యా, భారత్, ఇరాన్, కజకిస్థాన్, కిర్గిజ్‌స్థాన్, పాకిస్థాన్, తజికిస్థాన్, ఉజ్బెకిస్థాన్, బెలారస్, చైనా సభ్యదేశాలుగా ఉన్నాయి.

# దేశానికే ఆదర్శంగా ఏపీ 'నైపుణ్యం పోర్టల్'

- మొదటి పేజీ తరువాయి

నెలలో ఈ పోర్టల్‌ను ప్రారంభించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని లోకేశ్ సూచించారు. ఈ సందర్భంగా అధికారులు పోర్టల్ పనితీరు, దాని లక్ష్యాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం మంత్రి పోర్టల్ డెమోను పరిశీలించారు. దేశంలో మరెక్కడా ఇలాంటి సమగ్రమైన పోర్టల్ లేదని ఆయన ప్రశంసించారు. ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ స్కీమ్‌తో 'నైపుణ్యం పోర్టల్'ను అనుసంధానించాలని ఆయన అధికారులకు సూచనలు చేశారు.

ఈ పోర్టల్ ద్వారా రాష్ట్రంలోని నైపుణ్య కేంద్రాలు, న్యాక్, సీడాప్‌లను ఒకే వేదికపైకి తీసుకువస్తున్నట్లు అధికారులు తెలిపారు. దీని ద్వారా ఏటా సుమారు 50 వేల మంది యువతకు వివిధ రంగాల్లో శిక్షణ ఇచ్చేందుకు వీలు కలుగుతుందని వివరించారు. ఇప్పటికే 36 రంగాలకు సంబంధించి 3 వేలకు పైగా జాబ్ కేటగిరీలను పోర్టల్‌లో నమోదు చేసినట్లు వారు పేర్కొన్నారు. ఇదే సమావేశంలో మంత్రి నారా లోకేశ్ మరో ముఖ్యమైన నిర్ణయం తీసుకున్నారు. దృష్టి లోపం ఉన్న విద్యార్థులు ఇంటర్మీడియట్‌లో ఎంపీసీ, బైపీసీ వంటి సైన్స్ గ్రూపుల్లో చేరేందుకు అనుమతి మంజూరు చేశారు. వారికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించి, వారి చదువుకు అండగా నిలవాలని అధికారులను ఆదేశించారు.

## కోనసీమలో గోదావరి ఉద్ధృతి..

- మొదటి పేజీ తరువాయి

ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు జిల్లాలో వరద పరిస్థితిపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలతో టెలిఫోన్‌లో మాట్లాడిన ఆయన, క్షేత్రస్థాయి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వరద ముప్పు పొంచి ఉన్న గ్రామాల్లో యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. సహాయక చర్యల్లో ఎలాంటి జాప్యం జరగకూడదని, అవసరమైతే ప్రజలను తక్షణమే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. ప్రజల భద్రతే ప్రథమ కర్తవ్యంగా భావించి, 24 గంటలూ అందుబాటులో ఉంటూ పరిస్థితిని పర్యవేక్షించాలని అధికారులకు మంత్రి సూచించారు. ప్రభుత్వం కూడా ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తోందని ఆయన భరోసా ఇచ్చారు.

మరోవైపు, క్షేత్రస్థాయిలో పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. గోదావరి పరీవాహక ప్రాంతాలు వరద నీటితో నిండిపోవడంతో అనేక లంక గ్రామాలు బాహ్య ప్రపంచంతో సంబంధాలు కోల్పోయాయి. అయినవిల్లి మండలంలోని ముక్తేశ్వరం కాజ్‌వే వంటివి నీట మునగడంతో, స్థానిక ప్రజలు ప్రయాణాల కోసం పూర్తిగా పడవలపైనే ఆధారపడుతున్నారు. అయితే, అత్యంత ప్రమాదకరంగా ఎలాంటి లైఫ్ జాకెట్లు ధరించకుండానే ప్రయాణిస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. లైఫ్ జాకెట్లు లేకుండా ప్రయాణికులను ఎక్కించుకోవద్దని జిల్లా కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా, వాటిని అమలు చేయడంలో స్థానిక అధికారులు శ్రద్ధ తీసుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా



# నేటి స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల్లోసమిష్టి పాత్ర అవసరం

**ఉత్తమ పరిశుభ్రతకు రాష్ట్ర అవార్డులు కలెక్టర్ సూచనలు**

**జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్టణం, ఆగస్టు 22 :** స్థానిక ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, సామాజిక కార్యకర్తలు సమష్టి భాగస్వామ్యంతో స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిం చాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. ఆగస్టు నెల థీమ్ “వర్షాకాలం పరిశు భ్రత” కు అనుగుణంగా కార్యలాపాలు చేపట్టాలని సూచించారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికా రులకు పలు అంశాలపై మార్గదర్శకాలు జారీ చేశారు. ఆయా మండల స్పెషల్ ఆఫీసర్లు దగ్గరుండి కార్యక్రమాలను పర్యవేక్షించాలన్నా రు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా అత్యం త పరిశుభ్రత పాటిస్తూ.. ఉత్తమ రీతిలో కార్యక లాపాలు నిర్వహించే వారికి రాష్ట్ర ప్రభుత్వ స్వచ్ఛ అవార్డులు కూడా ఇవ్వనుందని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. ఉత్తమ మున్సిపాలిటీ, ఉత్తమ గ్రామ పంచాయతీ, ఉత్తమ పాఠశాల, ఆసుపత్రి, రైతు బజార్, పరిశ్రమ, బస్టాండ్, పట్టణంలో అయితే స్వచ్ఛ వారియర్స్ పేరుతో, గ్రామీణంలో అయితే గ్రీన్ అంబాసిడర్స్ పేరుతో అవార్డులు ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమాలను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఆగస్ట్ నాలుగో శనివారం నిర్వహించే కార్యక్ర మాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఆయా కార్యాలయాలు, గృహాల్లో నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, డ్రెయిన్లను శుభ్ర పరచాలని చెప్పారు. డెంగీ, మలేరియా, చికెన్ గున్యా వంటి వ్యాధులు వ్యాప్తిచెంద కుండా చర్యలు తీసుకోవాలన్నారు. సాగునీటి నీటి కాలువలు, నల్లాలు, నీటితో నిండిన ప్రాం తాలలో ప్రత్యేక పారిశుధ్య చర్యలు, మురుగు నీటి కాలువల శు భ్రపరిచే కార్యక్రమాలు చేయాలన్నారు. దోమల నివారణకు ఫాగింగ్ కార్యకలాపాలు చేపట్టాలన్నారు. కమ్యూనిటీ, పబ్లిక్ టాయిలెట్లు శు భ్రపరచడం, చేతులు కడుక్కోవడానికి వీలుగా సౌకర్యాలు కల్పించా లన్నారు. నీటి ద్వారా సంక్రమించే వ్యాధులపై ఇంటింటికి వెళ్లి అవగాహన కార్యక్రమాలు చేయాలన్నారు. నీటి నాణ్యత పరీక్ష సురక్షితమైన తాగునీటి ఏర్పాట్లు చేయాలని చెప్పారు. చెత్త ఉండే పాయింట్లను గుర్తించి శుభ్రపరచాలన్నారు. పాఠశాలల్లో, ఇళ్లల్లో కమ్యూనిటీ చేతులు కడుక్కోవాడంపై ప్రచారాలు నిర్వహించాలని పేర్కొన్నారు. వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో డ్రైడే కార్యక్రమాలను చేపట్టాలన్నారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని, రీసైక్లింగ్ యూనిట్ల ఆవశ్యకతను గుర్తించి చర్యలు తీసుకోవాలని సూచించారు. సంబంధిత హ్యాష్ట్యాగ్‌లను ఉపయోగించి సాసా ( ప్లాట్‌ఫామ్‌లో ఛాయాచిత్రాలు, రీల్స్, నివేదికలను షేర్ చేయాలని చెప్పారు. సీపీవో ద్వారా నివేదికలు సమర్పించాలని చెప్పారు.

# జీవీఎంసీ సర్వసభ్య సమావేశం

- స్టీల్ ప్లాంట్ రక్షణకై ఏకమైందే కౌన్సిల్
- నగర మేయర్ పీలా శ్రీనివాసరావు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్ ఆగస్టు 22. :** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ సర్వసభ్య (సాధారణ) సమావేశంలో పలు అంశాలకు సభ్యులు ఆమోదం తెలిపారని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని నూతన సమావేశ మందిరంలో పలువురు శాసనసభ్యులు, కార్పొరేటర్లతోపాటు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జీవీఎంసీ ఉన్నతాధికా రులు లతో కలిసి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధాన అజెండాలోని 84 అంశాలు, 67 అంశాలతో టేబుల్ అజెండాల తో పాటు మొత్తం 151 అంశాలు పొందుపరిచగా, వాటిని సభ్యులు చర్చించి ప్రధాన అజెండాలోని మొదటి అంశంలో నాలుగు అంశాలపై చర్చ జరిగిందని, అలాగే 40, 41 అంశాలు వాయిదా వేయగా టేబుల్ అజెండాలోని అన్ని అంశాలకు సభ్య లు ఆమోదం తెలిపారని మేయర్ తెలిపారు. కౌన్సిల్ సమావేశం ప్రారంభంలోనే కార్పొరేటర్లు అందరూ స్టీల్ ప్లాంట్ పై చర్చ జరిపి స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తీర్మానం చేసి ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. అనంతరం మేయర్ జీరో అవర్ ప్రకటించగా సభ్యులు తమ వార్డులలోని పలు అంశాలతో పాటు అభివృద్ధి పనుల పై జీరో అవర్లో చర్చించగా, ఆయా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని సభ్యులకు మేయర్ తెలిపారు.

# పరిశుభ్రతకు పెద్దపీట వేస్తూ నేడు

# జిల్లాలో స్వర్ణంధ్ర స్వచ్ఛాంధ్ర





**జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్**

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, అనకాపల్లి, ఆగస్టు 22 :** పరిశు భ్రతకు పెద్దపీట వేస్తూ నేడు జిల్లాలో స్వర్ణంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంన్ని జిల్లాలో పెద్దఎత్తున నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధికారులను ఆదేశించారు. శు క్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలొ నేడు శనివారం ఉదయం జిల్లాలో నిర్వహించ ను స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమం పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ట త్మాకంగా నిర్వహిస్తున్న స్వర్ణంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలొ బాగంగా జిల్లాలో ప్రతి నెల మూ డో శనివారం నిర్వహిస్తున్న సంగతి విదితమే. నేడు ఆగష్టు 23 న శనివారం ఉదయం పరిశు భ్రతకు పెద్దపీట వేస్తూ స్వచ్ఛాంధ్ర కార్యక్రమా లను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యమాన్ని జిల్లాలో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలతో పాటు మండల గ్రమ స్థాయిలో పెద్ద ఎత్తున నిర్వహించాలని. స్వర్ణంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం లొ బాగాంగ ఈ ఆగస్టు నెల థీమ్ “వర్షాకాలం పరిశుభ్రత”గా ప్రభుత్వం నిర్ణయిం చిందని ఈ మేరకు అన్ని విభాగాల అధికారులు చర్యలు చేపట్టాలని, ఆయా మండల, నియో జకవర్గల ప్రత్యేక అధికారులు దగ్గరుండి కార్య క్రమాలను పర్యవేక్షించాలన్నారు. ముఖ్యంగా ఆరోగ్యం, పరిశు భ్రత, వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, చికున్ గున్యా వంటి కాలానుగుణ వ్యాధుల నివారణపై దృష్టి సారించాలన్నారు. సాగునీటి నీటి కాలువలు, నల్లాలు, నీటితో ఉలకు నిండిన ప్రాంతాలలో ప్రత్యేక పారిశుధ్య చర్యలు, మురుగునీటి కాలువల శుభ్రపరిచే కార్యక్రమాలు చేయాలని సూచించారు. దోమల నివారణకు ఫాగింగ్ కార్యకలాపాలు చేపట్టాల న్నారు. కమ్యూనిటీ, పబ్లిక్ టాయిలెట్లు శుభ్రప రచడం, చేతులు కడుక్కోవడానికి సౌకర్యాలు ఉండేలా చూడాలన్నారు. నీటి ద్వారా సంక్రమిం చే వ్యాధులపై ఇంటింటికి వెళ్లి అవగాహన కార్యక్రమాలు చేయాలన్నారు. నీటి నాణ్యత పరీక్ష సురక్షితమైన తాగునీటి ఏర్పాట్లు చేయాలని చెప్పారు. చెత్త ఉండే పాయింట్లను గుర్తించి శు భ్రపరచాలన్నారు జిల్లా అధికారులు, నియో జకవర్గ, మండల స్థాయి ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మున్సిపాల్ కమిష నర్లు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ, ఆశా వర్కర్లు, ప్రజాప్రతినిధులు అందరు ఉత్సా హంగా భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు.

ఈ సమావేశంలో అనకాపల్లి, నర్సీపట్నం ఆర్డీఓ లు షేక్ అయిషా, వి వి రమణ, జిల్లా పంచాయ తీ అధికారి సందీప్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి, జి రామారావు ద్వామా, డి ఆర్ డి ఎ, హౌసింగ్ పథక సంచాలకులు,ఇతర జిల్లా అధి కారులు, మండలల నుండి వీడియో కన్ఫరన్స్ ద్వారా ఎంపీడీఓ లు, మున్సిపాల్ కమిషనర్లు, యాంగ్ ప్రొఫెషనల్స్ తదితరులు పాల్గొన్నారు

# శ్రావణ లక్ష్మికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఈవో దంపతులు







**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 22 :** శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామివారి దేవస్థానం, సింహగిరి పై శ్రావణ లక్ష్మి పూజలు ఆలయ కార్యనిర్వాహణాధికారి వేంద్ర త్రినాధరావు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా ప్రారంభమైంది. శ్రావణ లక్ష్మికి పట్టు వస్త్రాలు ఆలయ ఈవో దంపతులు సమర్పించారు. ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి కె.తిరుమలేశ్వరరావు, అడ్మినిస్ట్రేటివ్ సహాయ కార్యనిర్వహణాధికారి వాడ్రేవు రమణమూర్తి, పర్యవేక్షణ అధికారి బరువు సత్య శ్రీనివాస్ పర్యవేక్షణలో ఉత్సాహంగా మహిళా భక్తులు పాల్గొన్నారు. అంగరంగ వైభవంగా శ్రావణ శుక్రవారం సామూహిక వరలక్ష్మి ఉచిత వ్రతాలు,మొదటి విడతలో సుమారు 1000 మంది మహిళల పాల్గొన్నారు. పసుపు%-%కుంకుమ, గాజులు, కలస, స్వామివారి ప్రసాదం పంపిణీ చేశారు. ఆలయ స్థానాచార్యులు డాక్టర్ టిపి రాజగోపాల్, ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు, సీతారామాచార్యులు ఆధ్వర్యంలో వేద పండితులు అధ్యాపకులు అర్చక బృందం వేదమంత్రోచ్చారణల మధ్య అంగరంగ వైభముగా శ్రావణలక్ష్మి వ్రతం ప్రారంభమైంది. భక్తుల సౌకర్యం కోసం అద్భుత ఏర్పాట్లు, భక్తుల ఆనందోత్సాహంతో విజయవంతమైన ప్రారంభించారు.

# 2025 సంవత్సరంలో సూపర్ 50 బ్యాచులకు గాలికి వదిలేసిన ఐటీడీఏ





**పాడేరు,పెన్ పవర్, ఆగస్టు 22:** అల్లూరి జిల్లా పాడేరు ఏజెన్సీ 11 మండలకేంద్రంలో సూపర్ 50 బ్యాచ్ ఏర్పాటు చేయాలని %+ూఖ% డిమాండ్ చేస్తున్నారు.

గత రెండు సంవత్సరాలుగా గుత్తులపుట్టు మరియు మోదపుట్టు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో సుమారు 100 మంది విద్యార్థిని విద్యార్థులకు సూపర్ 50 బ్యాచ్ ఏర్పాటుకు అప్పటి పాడేరు ఐటిడిఏ పి ఓ అభిషేక్ , డిడి రజిని చాలా కృషి చేశారు. 2025 విద్యా సంవత్సరంలో మూడు నెలలు గడిచిన ఇప్పటివరకు సూపర్ 50 బ్యాచులు ఏర్పాటు చేయకపోవడం వెనుక నిర్లక్ష్యం తెలియజేయాలన్నారు.

ఇప్పుడున్నటువంటి ఐటీడీఏ పీఓ మరియు డిడి పట్టించుకోకపోవడం చాలా బాధాకరం అన్నారు, కావున తక్షణమే సూపర్ 50 బ్యాచ్ లను ఏర్పాటు చేసి పరిశీలన చేయాలన్నారు, ఈ రెండు మండలాలు కాకుండా జిల్లా వ్యాప్తంగా అన్ని మండలకేంద్రంలో విద్యార్థిని విద్యార్థులకు సూపర్ ఫిఫ్టీ బ్యాచులు ఏర్పాటు చేయాలని గిరిజన విద్యార్థి సంఘం సూచనా

గత సంవత్సరంలో సూపర్ 50 బ్యాచ్ లో ఉత్తీర్ణులైన విద్యార్థులు ఎంబిబిఎస్,సివిల్స్ సర్వీసెస్, కాలేజ్ ఆఫ ఎక్సెన్స్ ,త్రిబుల్ ఐటీ ఇంజనీరింగ్ మరియు సెంట్రల్ యూనివర్సిటీ వెళ్ళటానికి ఆస్కారం ఉంటుంది.అలాగే విద్యార్థులు ఒక నైపుణ్యాన్ని బయటకు తీయడానికి ఇది ఒక చక్కటి అవకాశం కనుక ఈ యొక్క సూపర్ ఫిఫ్టీ బ్యాచ్ లను ఏర్పాటు చేయడం జరిగింది.

కావున తక్షణమే సూపర్ ఫిఫ్టీ బ్యాచ్ ను పాడేరు ఐటిడిఏ పిఓ గారు డిడి గారు చొరవ తీసుకొని దీని మీద ఆలోచించి తరగతులు ప్రారంభించాలని గిరిజన విద్యార్థి సంఘం డిమాండ్ చేస్తుంది

ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం నాయకులు జిల్లా అధ్యక్షులు కిరసాని కిషోర్, మణుగూరు బాబుజి, (డివిజన్ అధ్యక్షులు) బూడిదే మాధవరావు, (జిల్లా ప్రధాన కార్యదర్శి)అనిల్, కొండలరావు, చందు పాల్గొన్నారు.

# పోస్టర్ అడాప్షన్ గోడ పత్రికలను విడుదల చేసిన జాయింట్ కలెక్టర్



**పాడేరు,పెన్ పవర్, ఆగస్టు 22 :** పిల్లల దత్తత అంశంలో నిబంధనలు అనుసరించాలని సంబంధిత అధికారులను జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె.అభిషేక్ గౌడ ఆదేశించారు. పిల్లల దత్తత అంశానికి సంబంధించి మహిళాశిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన ఫోస్టర్ అడాప్షన్ కేర్ పోస్టర్లను శుక్రవారం ఐ.టి.డి.ఏ, మీటింగ్ హాల్ లో జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించి, ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు లేని ఆరేళ్లు పైబడి 18 ఏళ్ల లోపు ఉన్న పిల్లలను రెండేళ్ల పాటు పెంచి ప్రేమానురాగాలు పంచిన అనంతరం శాశ్వత దత్తత కల్పించాలన్నారు. కార్యక్రమంలో పాడేరు సబ్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్, జిల్లా రెవెన్యూ అధికారి కె.పద్మలత, జిల్లా విద్యాశాఖ అధికారి టి. బ్రహ్మాజీ, డి.ఎల్.పి.ఓ. పి.ఎస్.కుమార్, డి.సి.పి.ఓ డా.టి. సద్దు తదితరులు ఉన్నారు.

# వినాయక చవితి సందర్భంగా రోడ్లపై తాళ్లు పెట్టడంపై పోలీసులు హెచ్చరిక




**గూడెం కొత్తవీధి,పెన్ పవర్ ఆగస్టు 22:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలోని గ్రామాల్లో వినాయక చవితి వేడుకల సందర్భంగా కొంతమంది యువకులు, ముఖ్యంగా పిల్లలు రోడ్డుకు అడ్డంగా తాళ్లు (తాడు) వేసి చందాలు అడుగుతున్నారు. ఈ చర్యలు రోడ్డుప్రమాదాలకు దారితీయగలవని జి.కె.వీధి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ అప్పలసూరి ప్రజలకు హెచ్చరిక జారీ చేశారు. తాజాగా జాతీయ రహదారులపై కూడా ఈ విధమైన చర్యలు చోటు చేసుకుంటున్నట్టు పోలీసులకు సమాచారం అందింది. వేగంగా ప్రయాణిస్తున్న వాహనాలు అకస్మాత్తుగా అడ్డుపడే తాడును గుర్తించలేకపోవడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశముందని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, గ్రామీణ ప్రాంతాల్లో వేడుకలు జరుపుకుంటున్న సమయంలో రోడ్లపై ఇటువంటి అడ్డంకులు కలిగించకుండా ఉండాలని సూచించారు.ప్రత్యేకంగా నేషనల్ హైవేలు, ప్రధాన రహదారులపై తాళ్లు పెట్టడం పూర్తిగా నిషేధించబడిందని, అలాంటి చర్యలు చేపట్టిన వారి మీద చట్టపరమైన చర్యలు తప్పవని పేర్కొన్నారు.వినాయక చవితిని శాంతియుతంగా, సురక్షితంగా జరుపుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కరించాలి





- వినతుల పరిష్కారం వేగవంతం చేయాలి
- పిజిఆర్ఎస్ కు 119 అర్జీలు
- జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ

**పాడేరు,పెన్ పవర్, ఆగస్టు 22 :** వినతుల పరిష్కారానికి వేగవంతం చేయాలి, అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ అన్నారు. సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వినతులు వెల్లువెత్తాయి. జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం జె అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, డిఆర్ఓ కె.పద్మలత సంయుక్తంగా వివిధ మండలాల నుండి వచ్చిన తాగునీటి, రహదారులు, సిసి రోడ్లు, డ్రైనేజీలు, అటవీ హక్కు పత్రాలు, రోడ్డు విస్తర్ణలో దుకాణాలు నష్టపోయి దుకాణాలకు ప్రత్యామ్నాయంగా భూములు కేటాయింపుపై ఫిర్యాదులు అర్జీదారుల నుండి 119 వినతులు స్వీకరించారు. అర్జీ దారుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులకు అందించి త్వరితగతన పరిష్కరించాలని ఆదేశించారు.

జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అర్జీలపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కరించాలన్నారు. ఆర్జీలు రీ ఓపెన్ కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే అర్జిదారులు మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని, తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్కు కాల్ చేయవచ్చున్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ ను సంప్రదించవచ్చున్నారు.

**స్వీకరించిన ఫిర్యాదులు**

చింతపల్లి మండలం బెన్నవరం గ్రామ పంచాయితీ నక్కమెట్ట గ్రామం చెందిన వంతల త్రినాద్, పోతురాజు గుమ్మాలు గ్రామానికి చెందిన మర్రి సాంబ శివరావు గ్రామంలో మినీ గోకులాల షేడ్స్ నిర్మించడం జరిగిందని వాటికీ సంబంధించిన బిల్లులు నేటికీ చెల్లింపులు జరగలేదని, సంబంధిత బిల్లుల సొమ్ము ఇప్పించమని కోరుతూ వినతి పత్రం సమర్పించారు

హుకుంపేట మండలం మర్రిపుట్టు గ్రామానికి చెందిన సిహెచ్ కాంతమ్మ తను గిరిజన కులానికి చెందిన వికలాంగుల రాలునని తనకి వికలాంగుల పెన్షన్ ఇప్పించవలసినదిగా కోరుతూ వినతి పత్రం సమర్పించారు

హుకుంపేట మండలం కొంతిలి గ్రామానికి చెందిన ఎ సత్యవతి తనకి కొంతిలి గ్రామంలో 80 సెంట్ల భూమి ఉన్నదని, ఆ భూమి కొందరు అన్యాయం ఆక్రమించు కున్నారని తనకు న్యాయం చేయవలసినదిగా కోరుతూ వినతి పత్రం సమర్పించారు

హుకుంపేట మండలం బి. బొడ్డ పుట్టు పంచాయతీ, దబ్బ గురువు గ్రామానికి చెందిన గిరిజన కులానికి చెందిన వి. రాజులమ్మ తన భర్త 2021 వ సంవత్సరం మరణించారాని పెన్షన్ కోసం అప్పటి నుండి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా తనకి నేటికీ పెన్షన్ మంజూరు కాలేదని తనకి పెన్షన్ మంజూరు కోరుతూ వినతి పత్రం సమర్పించారు

డుంబ్రి గూడ మండలం కొల్లాపుట్టు గ్రామ పంచాయితీ పరిధి లో డెక్కపారు గ్రామములో సుమారు 25 కుటుంబాలు నివాసిస్తున్నారని, గ్రామానికి రోడ్డు సౌకర్యము లేనందున చాలా ఇబ్బందులు పడుత్తున్నారని, బొడ్ల మామిడి జంక్షన్ నుండి డెక్కపారు గ్రామం వరకు సుమారు 1కీ.మీ దూరం ఉంటుందని, డెక్కపారు గ్రామం వరకు తారురోడ్డు మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు

జి. మాడుగుల మండలం కొత్తపల్లి గ్రామానివాసి వంతల మచ్చుమ్మ హౌసింగ్ లిస్ట్ లో తనపేరు ఉందని, సిస్టమ్ లో ప్రపోజుడ్ సైట్ అని చూపిస్తుందని హౌసింగ్ అధికారులు అంటున్నారు. లింటల్ లెవెల్ వరకు నిర్మాణం చేయడం జరిగింది, బిల్లు పెట్టడానికి అవడం లేదని విన్నవించుకుంటూ వినతి పత్రం అందజేశారు

ఈ కార్యక్రమంలో ఎస్డిసి, ఎంవిఎస్ లోకేశ్వరరావు, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ డా. విద్యాసాగర్, జిల్లా విద్యాశాఖ అధికారి పి. బ్రహ్మాజీ, డిఆర్డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ మురళీ, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి ఝాన్సీ రామ్ పడాల్, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి.ఎస్ నందా, సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ అధికారి డా.వి.ఏ.స్వామి నాయుడు వివిధ శాఖల అధికారులు, తాహాసిల్దార్లు తదితరులు ఉన్నారు.

# ఎయు లో మెగా రక్తదాన శిబిరం





- వందలాది విద్యార్థులు రక్తదానం
- బ్రహ్మకుమారిల సేవలు ప్రశంసనీయం

**ఎ. యు, పెన్ పవర్ ఆగస్టు 22 :** రక్తదానంపై అపోహలు విడనాడి అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలు గా నిలవాలని ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ఆచార్య జి. నాగేశ్వరరావు పిలు పునిచ్చారు. శుక్రవారం ఆంధ్ర విశ్వవిద్యా లయం కెమిస్ట్రీ విభాగంలో ప్రజాపిత బ్రహ్మకు మారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యం లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. మహారాణిపేట శాఖ నిర్వాహకురాలు బ్రహ్మ కుమారి శివలీల అక్కయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమా నికి ఆచార్య నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రక్తదానం చేసేవారు సమాజానికి స్ఫూర్తిదాతలుగా నిలు స్తారని ఆయన అన్నారు. యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఏయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎంవిఆర్ రాజు మాట్లాడుతూ ప్రతిరోజూ దేశంలో వేల ప్రమా దాలు, నిమిషానికి వందలాది మంది క్యాన్సర్ బారిన పడి ప్రాణాలు కోల్పోతు న్నారని, రక్తదానం చేసే వారిని మించిన దాతలు లేరని పేర్కొన్నారు. బ్రహ్మకుమారిలు సమాజ సేవలో చేస్తున్న కృషి ప్రశంసనీయం అన్నారు. సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ బ్రహ్మకుమారిస్ రక్తదాన శిబిరాలు సమాజానికి ఎంతో దోహదం చేస్తున్నాయని తెలిపారు. దేశవ్యాప్తంగా వారు చేస్తున్న సేవలు స్ఫూర్తిదా యకమని అన్నారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బ్రహ్మకుమారి శివలీల అక్కయ్య మాట్లాడుతూ "ప్రకాశమని దాది 18వ దివసం" సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామని తెలిపారు. కేజీహెచ్ వైద్యుల సహకారంతో విద్యార్థులు, అధ్యాపకు లు, బ్రహ్మకుమారులు కలిసి బారీగా రక్తదానం చేశారని చెప్పారు. అవసరమైన వారికి రక్తాన్ని అందించడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ సందర్భంగా రక్తదానం చేసిన వారికి ఆచార్యులు, గౌరవ అతిథుల చేతుల మీదుగా సర్టిఫికెట్లు, బహుమ తులు అందజేశారు. శనివారం కూడా కేజీహెచ్ లో రక్తదాన శిబిరం కొనసాగుతుందని శివలీల తెలిపారు.

ఈ కార్యక్రమంలో కేజీహెచ్ వైద్యురాలు డా. దేదీప్య, బ్రహ్మకుమారిస్ ప్రతినిధి బీకే రామేశ్వరి తదితరులు పాల్గొన్నారు. ఆంధ్ర యూనివర్సిటీ కి చెందిన విద్యార్థులు, అధ్యాపకులు విస్తృతం గా పాల్గొని రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేశారు.

# పాడేరు పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్ మేళా

**పాడేరు, పెన్ పవర్,ఆగస్టు 22:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యభివృద్ధి సంస్థ (%ూూూణజ%), పాలిటెక్నిక్ కాలేజ్ పాడేరు నందు ఆగస్టు 25వ తేదీ సోమవారం ఉదయం 10గం.ల నుండి సాయంత్రం 4గం.ల వరకు 12 కంపెనీలతో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు డా.%ూ%. రోహిణి జిల్లా నైపుణ్యభి వృద్ధి అధికారి ఈ ప్రకటన లో తెలిపారు. ఈ జాబ్ మేళా "అపోలో ఫార్మసీ, నవత రోడ్ ట్రన్స్పోర్ట్, కేర్ ఫర్ యు, మీ షో ఇతర ప్రముఖ కంపనీలు పాల్గొంటున్నాయి.

ఇంటర్మీడియట్, డిప్లొమా, డిగ్రీ, బి.టెక్ మరియు ఆపై చదువు పూర్తి చేసిన నిరుద్యోగ యువతీ యువకులు ఇంటర్వ్యూ కు పాన్ కార్డు, ఆధార్ కార్డు మరియు సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో హాజరు కావాలన్నారు. ఇంటర్వ్యూ లో ఎంపిక కాబడిన అభ్యర్థులకు నెలకు రూ. 10,000/- నుండి 20,000 వరకు జీతం ఇవ్వటం జరుగుతుందని తెలిపారు.

ఈ సదవకాశాన్ని జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగ పరుచుకోవాలని జిల్లా నైపుణ్యభి వృద్ధి అధికారి డా.పి.రోహిణీ తెలిపారు. మరిన్ని వివరములకు %ప్ట్రజూం://ఖుఅజూబఅఖుఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ% లేదా పవన్ : 6302636174, నవీన్ : 7569923256 ఫోన్ నెంబర్లకు సంప్రదించవచ్చు అన్నారు.

# వరలక్ష్మీ దేవికి వ్రత పూజలు వైభవంగా చేసిన రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత







**పాయకరావుపేట, పెన్ పవర్,ఆగస్టు 23:** నక్కపల్లి మండలం సారిపల్లిపాలెంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత నివాసంలో శ్రావణ మాసం ఆఖరి శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మీ వ్రత పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. సుమారు ఎనిమిది వేల మంది మహిళలు పాల్గొని, భక్తిశ్రద్ధలతో వ్రతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక వేదికను ఏర్పాటుచేసి అమ్మవారిని ఆశీనులను చేసి అష్టోత్తర శతనామావళితో పూజలు నిర్వహించారు. వ్రత విశిష్టతను వేద పండితులు వివరించగా, హోం మంత్రి అనిత మహిళలందరితో కలిసి పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ముత్తయిదువులకు, మహిళలకు మంత్రి వస్త్రాలను బహూకరించి ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ శ్రావణ మాసంలో వరలక్ష్మీ వ్రతం అంటే మహిళలకు పెద్ద పండుగ అని అన్నారు. ప్రతీ ఏడాది లాగే ఈ సంవత్సరం కూడా సామూహికంగా పూజలు నిర్వహించామన్నారు. నియోజకవర్గం నలుమూలల నుంచి వచ్చిన మహిళలు నన్ను, నా కుటుంబాన్ని ఆశీర్వదించారు అని చెప్పారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ఎన్డీయే నాయకులకు మంచి జరగాలని అమ్మవారిని ప్రార్థించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు సతీమణి పద్మావతి, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ సతీమణి లావణ్యదేవి,

అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు సతీమణి అరుణ, పాయకరావుపేట నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల కోసం దేశంలో రెండే స్టేడియాలు దక్షిణాదికి ఒకటి విశాఖలో





- రూ. 200 కోట్లతో కొమ్మాదిలో దివ్యాంగుల స్టేడియం ఎమ్మెల్యే గంటా
- ద్రోణాచార్య, అర్జున అవార్డు గ్రహీతలకు సత్కారం

**భిమిలి, పెన్ పవర్ ఆగస్టు 22 :**విశాఖను క్రీడా హబ్ గా తీర్చి దిద్దుతామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ ను ఇతర రంగాలతో పాటు క్రీడా రంగంలో కూడా నెంబర్ వన్ గా నిలబెడతామని ఆయన అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా కొమ్మాది ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో అమరావతి ఛాంపియన్ షిప్ పోటీలను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గచ్చిబౌలి మాదిరిగా విశాఖలో కూడా ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కొమ్మాది లో స్పోర్ట్స్ కాంప్లెక్స్ కు శ్రీకారం చుట్టారన్నారు. దివ్యాంగుల కోసం దేశంలో రెండు స్టేడియంలు మంజూరు చేయగా, దక్షిణాదిలో ఒకటి ఆంధ్రప్రదేశ్ కు కేటాయించారని పేర్కొన్నారు. కొమ్మాదిలో 22 ఎకరాల్లో రూ. 200 కోట్లతో ఈ దివ్యాంగుల స్టేడియం నిర్మించనున్నామని వెల్లడించారు. ప్రత్యేక క్రీడా పాలసీ తీసుకురావడం సహా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రభుత్వ స్థలం, ఉన్నత ఉద్యోగం, నగదు ప్రోత్సాహకం ఇస్తున్నానని వివరించారు. అంతర్జాతీయ క్రీడా వేదికలపై ప్రతిభ కనబరచడం ద్వారా అనేక చిన్న దేశాలు ప్రపంచ ప్రఖ్యాతి చెందాయని తెలిపారు. క్రీడా ప్రాంగణాల అభివృద్ధి.. క్రీడాకారులను ఆర్థికంగా ఆదుకోవడానికి సి.ఎస్.ఆర్. నిధులు, దాతల సాయాన్ని తీసుకోవాలన్నారు. గెలుపు, ఓటములు కంటే ఆడడం ముఖ్యమని, క్రీడల్లో ప్రావీణ్యం సాధించడం వల్ల యువతను కుంగబాటుకు దూరం చేయవచ్చని చెప్పారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా శాప్ ఆధ్వర్యంలో విస్తృత కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని అభినందించారు. శాప్ చైర్మన్ ఎ. రవి నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాల్లో.. పోటీ పరీక్షల్లో.. క్రీడాకారులకు 3 శాతం రిజర్వేషన్ కోటా ఇస్తున్నామని, అందులో భాగంగా డీఎస్సీలో 427 పోస్టులు కేటాయించామని తెలిపారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలో క్రీడా రంగం పూర్తిగా నిర్వీర్యమైపోయిందన్నారు. ప్రతి స్కూల్ కి క్రీడా మైదానం ఉండాలని విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ నిబంధన తీసుకు వచ్చారని పేర్కొన్నా రు. యువ నాయకుడు గంటా రవితేజ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచే అమరావతి ఛాంపియన్ షిప్ వేదికను విద్యార్థులందరూ వినియోగించుకోవాలన్నారు.

జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ ఎస్.వెంకటేశ్వరరావు, శాప్ డైరక్టర్లు బుచ్చిరాజు, జగదీశ్వరి తదితరులు పాల్గొన్నారు. ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఐ. వెంకటేశ్వరరావు, అర్జున అవార్డు గ్రహీతలు నీలంశెట్టి లక్ష్మి, ఎంవీ మాణిక్యాల రావు, ఎస్.జయరాం సహా విశాఖకే చెందిన జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులు పూజారి శైలజ, కనకదుర్గ, పుణ్యవతి, హరి కమల్, కంచర్ల సూర్యనారాయణ, ప్రతాప్ కుమార్, సాయి సంహిత, వి. దేవుళ్లను గంటా శ్రీనివాస రావు, రవి నాయుడు సన్మానించారు. అనంతరం పోటీల్లో పాల్గొన్న క్రీడాకారుల నైపుణ్యాలను తిలకించారు. స్పోర్ట్స్ కాంప్లెక్స్ ప్రాంగణంలో మొక్కలు నాటారు.

# పోలీసుశాఖ ఔన్నత్యాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకువెళ్ళాలి

- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,



**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం ఆగస్టు 22 :**విజయనగరం జిల్లా పోలీసుశాఖలో హెూంగా ర్డుగా పని చేస్తూ, ఇటీవల రాష్ట్ర స్థాయి పోలీసు నియామక మండలి వెల్లడించిన ఫలితాల్లో సివిల్ కానిస్టేబుళ్ళుగా ఎంపికైన ఆరుగురు హెూంగార్డ్సు జిల్లా ఎస్పీ గార్ని ఆగస్టు 22న జిల్లా పోలీసు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవగా, జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ వారిని అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, మాట్లాడుతూ ఇప్పటి వరకు పోలీసుశాఖలో హెూంగార్డులుగా పని చేస్తూ, వివిధ రకాలైన పోలీసు విధులను నిర్వహిస్తూ, సహాయకులుగా సమర్ధవంతంగా పని చేసారన్నారు. ఇకపై పోలీసుశాఖలో పూర్తి స్థాయిలో పని చేయుటకు కానిస్టేబుళ్ళుగా ఎంపికకావడంతో మీపై బాధ్యతలు కూడా పెరిగాయన్నారు. పోలీసుశాఖ పైగల అవగాహ న, అనుభవంతో మరింత ఉన్నతంగా సేవలం దించాలన్నారు. క్రమశిక్షణ, నిజాయితీతో పని చేసి, పోలీసుశాఖ ఔన్నత్యాన్ని మరింత పెంచాలని, విధుల్లో నిబద్ధతతో పని చేసి, ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందిం చాలని నూతనంగా కానిస్టేబుళ్ళుగా ఉద్యోగా లు సాధించిన హెూంగార్డులకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ సూచించారు. అనంతరం, కానిస్టేబు ళ్ళుగా ఎంపికైన హెూంగార్డులు ఎం. నాగరాజు జి.ఈశ్వరరావు జె.గౌరి నాయుడు బి. సత్యన్నా రాయణ టి.దేవి,ఎస్. గౌరి నాయుడు లను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అభినందించి, సాలు వలతో ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో హెూంగార్డ్సు ఇన్చార్జ్ ఆర్ఐ ఆర్.రమేష్ కుమార్, హెూంగార్డ్సుఇన్చార్జ్ హెచ్.సి.లు శ్రీను, రాజు పాల్గొన్నారు.

# డుంబ్రిగుడ కేజీబీవీ లో సందర్శించిన ఎమ్మెల్యే మత్స్య లింగం.

**విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి.**





**డుంబ్రిగుడ, పెన్ పవర్, ఆగష్టు,22:** డుంబ్రిగుడ కేజీబీవీ పాఠశాలలో 10వ తరగతి ఉత్తీర్ణత శాతం సున్నా రావడంతో అరకు ఎమ్మెల్యే రేగం మత్స్య లింగం ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రం కేజీబీవీ పాఠశాలలో ఎమ్మెల్యే మత్స్య లింగం శుక్రవారం సందర్శించి పదవ తరగతి విద్యార్థులతో మెనుపై అడగక విద్యార్థులు తికమ అవ్వడంతో తిన్న మెనూ చెప్పేందుకు ఎందుకు ఆలోచిస్తున్నారని విద్యార్థులకు ఎమ్మెల్యే చెప్పారు. అనంతరం విద్యార్థుల హాజరు పట్టికను తనిఖీ చేసి, ఇంటర్ విద్యార్థినిలతో మాట్లాడి సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని చెప్పారు. పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ కూడా 10వ తరగతిలో ఉత్తీర్ణత శాతం సున్నా రావడంపై అసంతృప్తిగా ఉందని చెప్పారు. ఉన్నత స్థాయికి ఎదగాలన్న విద్యపై దృష్టి సారించాలని విద్యార్థులకు చెప్పారు. తల్లితండ్రుల ఆశయాలు, ఉపాధ్యాయులు చేసిన శ్రమకు తగ్గ ఫలితం రావాలంటే ప్రతి ఒక్కరు విద్యపై దృష్టి పెట్టి శత శాతం ఉత్తీర్ణత సాధించేందుకు విద్యార్థులు కష్టపడాలని చెప్పారు. విద్యార్థులపై తల్లితండ్రుల తర్వాత ఉపాధ్యాయులకె బాధ్యత ఉంటుందని చెప్పారు. విద్యార్థులు ఉపాధ్యాయులతో సన్నిహితంగా ఉండి ఎటువంటి సమస్యలు వచ్చిన, వ్యక్తిగత సమస్యలు ఉన్న ఉపాధ్యాయులకు చెప్పాలని చెప్పారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్య అందించడంతో పాటు అప్పుడప్పుడు విద్యార్థులకు ఏ ఏ సమస్యలు ఉన్నాయని దానిపై అడిగి తెలుసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉపాధ్యాయులకు ఉందని చెప్పారు. ప్రతి విద్యార్థి ఒక్క విద్యపై మాత్రమే దృష్టి పెట్టాలని, చెడు ఆలోచనలకు దృష్టి పెట్టి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకుండా ఉండాలని చెప్పారు. ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడలు అన్నింటిలోనూ ఉత్సాహంగా ముందుండాలని చెప్పారు. ఉపాధ్యాయులు ఎంతో కష్టపడి విద్య బోధించినప్పుడు దానికి ఫలితం తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి చదవాలని చెప్పారు. తల్లితండ్రుల ఆశలతోపాటు ఉపాధ్యాయుల గౌరవాన్ని కూడా విద్యార్థులు కాపాడేందుకు ఉన్నత చదువులు చదవాలన్నారు. తల్లితండ్రుల ఆశలు ఆవిరి అవ్వకుండా, ఉపాధ్యాయుల గౌరవాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్క విద్యార్థిని చదువుపై దృష్టి సారించి బంగారు భవిష్యత్తును ఎంచుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు పరశురాం, మండల వైస్ ఎంపీపీ ఆనందరావు, స్థానిక సర్పంచ్ వెంకట్రావు, గుంటసీమ సర్పంచ్ నాగేశ్వరరావు, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు హరి, వైసిపి మండల నాయకులు విజయదశమి, శంకర్, కృష్ణ, భవిత తదితరులు పాల్గొన్నారు.

# ఆరు ఏళ్లుగా ఎన్నికల్లో పోటీ చేయకపోవడంతో పార్టీ రద్దుపై నోటీసు



**నర్సీపట్నం, పెన్ పవర్ ( ఆగస్టు 22) :**నర్సీపట్నం ఐదు రోడ్ల జంక్షన్ వేదికగా 2010లో మణి వర్మ అనే వ్యక్తి ఏర్పాటు చేసిన పొలిటికల్ ఎసెన్షియల్ ఆక్యురేట్ కౌన్సిల్ ఆఫ్ ఎక్సుర్ట్సు అనే రాజకీయ పార్టీని రద్దు చేసే దిశగా ఎన్నికల సంఘం చర్యలు ప్రారంభించింది. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం, ఒకసారి నమోదైన పార్టీ వరుసగా ఆరు సంవత్సరాల పాటు స్థానిక గానీ, సార్వత్రిక గానీ ఎన్నికల్లో పోటీ చేయకపోతే, ఆ పార్టీ రద్దు చేయబడే అవకాశం ఉంటుంది. ఈ క్రమంలోనే పార్టీ కొనసాగింపుపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ, ఆ పార్టీని ఎందుకు రద్దు చేయకూడదని వివరణ ఇవ్వాలంటూ ఎన్నికల సంఘం నోటీసు జారీ చేసింది. ఈ నోటీసును నర్సీపట్నం నియోజకవర్గంలోని రెవిన్యూ, మండల పరిషత్ కార్యాలయాల్లో అందజేసినట్లు నర్సీపట్నం తహసిల్దార్ రామారావు తెలిపారు. పార్టీ స్థాపనతో రాజకీయ రంగంలో ఒక కొత్త వేదిక ఏర్పడుతుందని ఆశించినా, ఆరు సంవత్సరాలుగా ఎలాంటి ఎన్నికల్లోనూ పోటీ చేయకపోవడంతో, ఆ పార్టీ భవిష్యత్తు అనిశ్చితిలో నిలిచిందని ఆయన పేర్కొన్నారు. ఈ పరిణామంపై స్థానిక రాజకీయ వర్గాలు కూడా చర్చించుకుంటూ, పార్టీ రద్దు ఖాయం కాబోతోందని వ్యాఖ్యానిస్తున్నాయి.

# 18 మందికి సీఎం సహాయనిధి చెక్కులు



**నర్సీపట్నం, పెన్ పవర్ ( ఆగస్టు 22) :**నర్సీపట్నం స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం గౌరవ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఒకే రోజు నియోజకవర్గంలోని 4 మండలాలకు చెందిన 18 మందికి చెక్కులు పంపిణీ చేయగా, మొత్తం రూ.12 లక్షలు అందజేశారు. వీటిలో గొలుగొండ మండలానికి 3, నాతవరం మండలానికి 5, మాకవరపాలెం మండలానికి 4, నర్సీపట్నం మండలం మరియు మున్సిపాలిటీకి 6 చెక్కులు మంజూరయ్యాయి.

స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ ప్రజల కష్టసుఖాల్లో తోడుగా నిలవడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ముఖ్యమంత్రి సహాయనిధి పేద కుటుంబాలకు ఆపద సమయంలో అండగా నిలుస్తోంది. గత సంవత్సరం కాలంలోనే నర్సీపట్నం నియోజకవర్గంలో 59 మందికి పైగా లబ్ధిదారులకు సుమారు రూ.46 లక్షల సహాయం అందేలా చర్యలు తీసుకున్నాం. అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఈ నిధి ఎంతో ఉపయుక్తంగా మారింది. భవిష్యత్తులో ప్రతి అర్హుడికి ఈ సహాయం అందేలా కృషి చేస్తాను అని స్పష్టం చేశారు.

# సేవ్ వైజాగ్ స్టీల్ ప్లాంట్

- స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ దద్దరిల్లిన కౌన్సిల్
- ప్లకార్డులూ ప్రదర్శించి మేయర్ పోడియంను చుట్టు ముట్టిన వైసీపీ,సిపిఎం, సిపిఐ, కార్పొరేటర్లు
- నల్ల రంగు వస్త్రధారనలతో నిరసన తెలిపిన వైసీపీ కార్పొరేటర్లు







**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం ఆగస్టు22:**

శుక్రవారం జీవీఎంసీ కౌన్సిల్ సమావేశం నేపథ్యంలో వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా "విశాఖ ఉక్కు – ఆంధ్రుల హక్కు" పేరుతో సందర్భంగా నల్లబ్యాడ్జీలు , నల్ల వస్త్రాలు ధరించిన వైసిపి కార్పొరేటర్ జీవీఎంసీ ప్రధాన ముఖ ద్వారం వద్ద నిరసన ర్యాలీ తెలియజేశారు. అనంతరం కౌన్సిల్ ప్రారంభం కాకముందు నుండే మేయర్ పోడియం వద్ద ప్రతిపక్ష వైసిపి సిపిఎం సిపిఐ కార్పొరేటర్లు స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకోస్తూ నినాదాలు చేస్తూ బైఠాయించారు.

మేయర్ రాకతో మరింత ఉధృతంగా సేవ్ స్టీల్ ప్లాంట్, స్టీల్ ప్లాంట్ ను కాపాడండి నినాదాలు చేశారు.

నిరసన కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటమురి సతీష్ ,పార్టీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస రావు , మాజీ మేయర్ గోలగాని హరి వెంకట కుమారి,మాజీ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకర్ రావు, కార్పొరేటర్లు అక్కరమాణి పద్మ – రాము నాయుడు, దౌలపల్లి ఏడుకొండల రావు, కోరుకొండ వెంకట రత్న స్వాతి దాస్, రోహిణి,కటారి అనిల్ కుమార్,మొల్లి లక్ష్మీ, నక్కిల లక్ష్మి ,సాది పద్మారెడ్డి, పల్లా అప్పల కొండ,బిపిన్ కుమార్ జైన్, తోట పద్మావతి, చెన్న జానకి రామ్, గుండాపు నాగేశ్వరరావు, కోడిగుడ్ల పూర్ణిమ, వావిలపల్లి ప్రసాద్, రెయ్యి వెంకట రమణ.బర్కత్ అలీ,కె.వి.శశికళ, గులిగిందల లావణ్య,పి.వి. సురేష్, బల్లా లక్ష్మణ్, మహమ్మద్ ఇమ్రాన్, గుడివాడ సాయి అనూష లతీష్, ఉరుకూటి రామచంద్రరావ ,భూపతి రాజు సుజాత, మాడపాటి సునీత, జాజుల ప్రసన్న లక్ష్మి, కో ఆప్షన్ సభ్యులు షరీఫ్, ఫాతిమా రాణి, సేనాపతి అప్పారావు. సిపిఎం కార్పొరేటర్ గంగారాం తదితరులు పాల్గొన్నారు.

## 13 వ వార్డు సమస్యలు కమిషనర్ దృష్టికి

- వార్డు సమస్యలు పరిష్కరించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ను కోరిన కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం ఆగస్టు 22:** జీవీఎంసీ 13వ వార్డులో అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తిచేయాలని, గుర్తించినప్పుడు అభివృద్ధి పనులు చేపట్టాలని కోరుతూ జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ కు వినతిపత్రం అందజేసిన 13వ వార్డు కార్పొరేట్ కెల్లా సునీత సత్యనారాయణ. జీవీఎంసీ కౌన్సిల్ సమావేశాలు సందర్భంగా వార్డ్ కార్పొరేటర్ 13వ వార్డు సమస్యలను పరిష్కారం కొరకు జీవీఎంసీ కమిషనర్ దృష్టి తీసుకుని వెళ్లారు వాటిల్లో ముఖ్యంగా
ముడసర్లోవ పార్కు అభివృద్ధి నీటి గ్యాలరీ ఆధునికరణ,
జే ఎన్ ఎన్ యు ఆర్ ఎం కాలనీ శ్రీకాంత్ నగర్,పైనాపిల్ కాలనీ దగ్గర గల ఆర్వో ప్లాంట్లు ప్రారంభించాలని,
పైనాపిల్ కాలనీ, శ్రీ కృష్ణాపురం లో కాలువలు మరియు రోడ్లు నిర్మాణం, రామకృష్ణాపురంలో మిగిలిన సిసి రోడ్లు పూర్తి చేయాలని, శ్రీకాంత్ నగర్ లో అసంపూర్తిగా నిలిచిపోయిన కమ్యూనిటీహాల్ పనుల పూర్తి చేయాలని ఆమె కోరారు.

## విద్యార్థినులకు చట్టాలపై డిఎస్పి అవగాహన...!

- కేజీబీవీ పాఠశాలలో డిఎస్పి వేణుగోపాల్ సమావేశం




**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 22:** బాలికలు సమాజంలో మంచి చెడులపై అవగాహన ఎంతో అవసరమని మహిళ పోలీస్ స్టేషన్ డిఎస్పి వేణుగోపాల్ అభిప్రాయపడ్డారు. శుక్రవారం మండలంలోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గుడ్ టచ్, బ్యాడ్ టచ్, శక్తి యాప్, బాల్యవివాహాలపై వచ్చే అనర్థాలు గూర్చి వివరించారు. అలాగే ఉమెన్ సేఫ్టీ విషయాలపై వారికి వివరించారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు వారి పిల్లలకు సమాజంలోని మంచి చెడుల పై అవగాహన కల్పించే ప్రయత్నం చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు సీఐ వెంకటరమణ, కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ, కేజీబీవీ పాఠశాల ఎస్ఓ పరిమళ, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మెగాస్టార్ చిరంజీవి 70వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించిన జనసేన నాయకులు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్ట్ 22:**పద్మ విభూషణ్, మెగాస్టార్ కొణిదెల శివశంకర్ వరప్రసాద్ చిరంజీవి యొక్క 70వ పుట్టినరోజు సందర్భంగా గూడెం కొత్తవీధి మండలం రింతాడ పంచాయతీ హెడ్ క్వార్టర్‌లో వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని చిన్నారుల ఆధ్వర్యంలో జనసేన పార్టీ జీకే వీధి మండల నాయకులు నిర్వహించారు.కేక్ కట్ చేసి చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. స్వయంకృషితో ఎదిగి, తెలుగు సినీ పరిశ్రమలో మెగాస్టార్‌గా వెలుగొందిన చిరంజీవి,ప్రజలు, సినీ కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ, నేత్రదానం, రక్తదానం వంటి సేవా కార్యక్రమాల్లోనూ ముందుండి నడిచారు. పేద ప్రజలకోసం ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించిన ఆయనకు జనసేన నాయకులు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఆయన వందేళ్ళు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్, మండల అధ్యక్షులు కొయ్యం బాలరాజు,రింతాడా పంచాయితీ జనసేన అధ్యక్షులు కొయ్యం ఇమ్మానుయేల్ (సిద్దు), ఉపాధ్యక్షులు మాచర్ల అనిల్, గిరి బాబు, కార్యదర్శి గేమ్మిలి వినీత్, వంచుల పంచాయతీ ఉపాధ్యక్షులు రఘు వంశీ, వనపల ఈశ్వరరావు, యువ నాయకులు పాంగి శ్రీను, పంచాయతీ ప్రధాన కార్యదర్శులు వంచుల జర్త బాబీ, మడపల సోమేశ్ కుమార్, అఖిల్ పెంట్రాజు, చింతపల్లి మండల నాయకులు సుర్ల వీరేంద్ర, గాజుల శ్రీను, యూత్ అధ్యక్షులు జై రాజ్, తదితర నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అతిమారుమూల జాజులబందకు ఐసిడిఎస్ బృందం



**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు22:** మండలంలోని మూలపేట పంచాయతీ, అతిమారుమూల జాజులబంద గ్రామాన్ని శుక్రవారం ఐసిడిఎస్ బృందం సందర్శించారు. ఈ సందర్భంగా బాల బాలికల తల్లిదండ్రులు, గర్భిణీలు, బాలింతలతో మాట్లాడి అంగన్వాడి కేంద్రం ద్వారా అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. పౌష్టికాహారం యొక్క ప్రాముఖ్యతను వారికి వివరించారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను సద్వినియోగపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో
సూపర్ వైజర్లు విజయలక్ష్మి, సత్యవతి, కనక మహాలక్ష్మి, బిపిసి సోమశేఖర్ పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం "వికలాంగుల"పై మానవత దృక్పథం చూపించండి...!

- తొలగించిన వికలాంగులు పెన్షన్లు తిరిగి పునరుద్ధరించాలి
- కొయ్యూరు ఎంపీపీ బడుగు రమేష్



**కొయ్యూరు, పెన్ పవర్ 22:** కూటమి ప్రభుత్వం వికలాంగులపై మానవతా దృక్పథం చూపించి
తొలగించిన వికలాంగుల పెన్షన్లు వెంటనే తిరిగి పునరుద్ధరించాలి అని కొయ్యూరు ఎంపీపీ బడుగు రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ...100% వికలాంగుల డిజేబులిటీ ఉన్న షీని జరీనా బేగం పెన్షన్ రద్దు చేయడం చాలా విచారకరమన్నారు. మండలంలో 150 కిలోమీటర్లు దూరం నుండి మండలం వ్యాపించి ఉందని మారుమూల మఠం భీమవరం, యు ఛీడిపాలెం, భూదరాళ్ల పంచాయితీ గ్రామాలలో వికలాంగులు చాలామంది రహదారులేని పరిస్థితుల్లో వారికి తెలియక ఉన్నారన్నారు. పెన్షన్లు ఎవరికైతే రద్దు చేయబడ్డాయో వారికి నోటీసులు ఇవ్వకుండా రద్దు చేయడం అన్యాయం అన్నారు. పెన్షన్లు తీసుకుంటున్న వికలాంగులు తిరిగి దరఖాస్తు చేసుకోవాలని ఏ అధికారి చెప్పలేదన్నారు. కొత్త పెన్షన్లు కూటమి ప్రభుత్వము ఇవ్వకపోగా ఉన్న పెన్షన్లను రద్దు చేయడం అన్యాయం అన్నారు. మంచం మీద నుంచి లేవలేని పరిస్థితుల్లో ఉన్న షీని జరీనా బేగం పెన్షన్ రద్దు చేయడం అన్యాయమన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో వికలాంగ గిరిజనులకు ఉన్న పెన్షన్లు దరఖాస్తు చేసుకోవాలని తెలియక వారు దరఖాస్తు పెట్టుకోలేదు అన్నారు. వికలాంగులకు తిరిగి పెన్షన్లు యధావిధిగా కొనసాగించి వారికి ప్రతి నెల పెన్షన్ అందించాలని డిమాండ్ చేశారు.

స్పౌజ్ పెన్షన్ కాక వితంతు పెన్షన్లు కూడా మంజూరు చేయాలి:
భర్త చనిపోయిన నెల రోజుల్లో భార్యకు స్పౌజ్ పెన్షన్ మంజూరు చేయడం శుభ పరిణామమే అన్నారు. అయితే ఐదు ఆరు సంవత్సరాల క్రితం భర్తచనిపోయిన ఇప్పటివరకు చాలా మందికి వితంతు పెన్షన్లు మంజూరు కావడం లేదని వీటిపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక సద్ధ తీసుకుని పెన్షన్లు మంజూరు చేయాలని ఎంపీపీ బడుగు రమేష్ బాబు కోరారు.

## కె.కోడిసింగి గ్రామ గిరిజన విద్యార్థి నేషనల్ ఫుట్‌బాల్ టీమ్‌కు ఎంపిక







**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 22**:అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం,లకవరపు పేట పంచాయతీకి చెందిన కె.కోడిసింగి గ్రామం గర్వించదగిన ఘనతను సాధించింది.గ్రామానికి చెందిన గిరిజన విద్యార్థి గడుతూరి మంజిత్, నేషనల్ ఫుట్‌బాల్ టీమ్‌కి ఎంపికయ్యాడు. గడుతూరి చంటిబాబు, విజయలక్ష్మి దంపతుల కుమారుడైన మంజిత్ ప్రస్తుతం గుంటూరు జిల్లా నల్లపాడులో ఉన్న లయోలా పబ్లిక్ స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్నాడు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని నోయిడా స్టేడియంలో ఆగస్టు 20 నుండి 22వ తేదీ వరకు నిర్వహించిన నేషనల్ ఫుట్‌బాల్ పోటీలకు మంజిత్ ఎంపిక కావడం గర్వకారణం.అతని ప్రతిభతో స్కూల్ యాజమాన్యం, కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, స్థానికులు హర్షాతిరేకాలను వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. గిరిజన గ్రామం నుంచి వచ్చిన విద్యార్థి నేషనల్ స్థాయిలో ఫుట్‌బాల్ క్రీడలో చోటు దక్కించుకోవడం ఇతర యువతకు ప్రేరణనిస్తుంది.

## సమాజాన్ని ప్రభావితం చేసే సినిమాను ఆదరించండి.

**సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగ్ రావు**

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం ఆగస్టు 22:** పి.నారాయణ మూర్తి దర్శకత్వంలో చేసిన సినిమా ఈ రోజు "యూనివర్శిటీ పేపర్ లీకేజ్ "ప్రజలు ఆదరించాలని వివిధ విద్యార్థి,కార్మిక, యువజ సంఘాలు, ప్రజలు విజ్ఞప్తి చేసారు.

యూనివర్శిటీ పేపర్ లీకేజ్ సినిమా ప్రస్తుతం విద్యా వ్యవస్థలో ఉన్న పరిస్థితులను కళ్ళకి కట్టినట్లు చూపించారు. నేడు విద్య కార్పొరేట్ విద్యాసంస్థలు చేస్తున్న దోపిడీని, విద్యావ్యవస్థను ప్రక్కతోవ పట్టించే విధానాన్ని, మార్కులు కోసం పరీక్ష పేపర్లు కొనుకోవడం, ర్యాంకుల ప్రచారం కోసం చేస్తున్న మోసాలు. విద్యను సరుకుగా మార్చేవిధాన్ని బాగా చూపించారు. రెండవ ప్రక్కన ప్రభుత్వ విద్యాసంస్థలపై నిర్లక్ష్యం, ప్రైవేటు వ్యాపారస్థులకు ప్రభుత్వ సంస్థలు కూడా ప్రక్క తోవ పట్టించడంవంటి సన్నివేసాలు బాగా చిత్రికరించారు.



సాధారణ ప్రజలు ఫీజులు కట్టలేక ఇబ్బందులు పడుతూ, ఫీజు రీయింబర్సీమెంట్ రాక హాల్ టిక్కెట్‌లు ఇవ్వక ఆత్మహత్య చేసుకొనే విధంగా చిత్రికరించారు.

ఇప్పుడు పరిస్థితులను ప్రజలకు అవగాహన చేయడానికి ఈ సినిమా ఉపయోగపడుతుంది. ఆ రకంగా ప్రమోట్ చేయాలని ప్రజలంతా ఈ సినిమా చూడాలని విజ్ఞప్తి.

ఈ పూర్ణామార్కెట్ వద్దనున్న క్రాంతి సినిమాహాల్‌లో బెనిఫిట్ షో వేయబడిరది. ఈ సినిమాకు సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్. నర్సింగరావు, వివిధ కార్మిక సంఘాల నాయకులు, ఎఐటియుసి నాయకులు ఆదినారాయణ మరియు ఎస్ఎఫ్ఐ యూనివర్శిటీ కమిటీ కార్యదర్శి వెంకటరమణ అధిక సంఖ్యలో యూనివర్శిటీ విద్యార్థులు తిలకించారు. ఈ సినిమాలో నటించిన యాక్టర్స్ కూడా పాల్గొన్నారు.

## అర్ధాంతరంగా నిలిచిపోయిన పంట కాలువ వంతెన...!



- ఖరీఫ్ వచ్చినా.. పూర్తికాని పంట కాలువ వంతెన నిర్మాణం..!
- సాగునీటికి నోచుకోక 500 ఎకరాల ఆయకట్టు రైతుల ఆందోళన



**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 22:**
ఖరీఫ్ సీజన్ వచ్చినా పంట కాలువ వంతెన నిర్మాణం పూర్తికాక పోవడంతో సుమారు 500 ఎకరాల ఆయకట్టు ప్రాంత రైతులు సాగునీటికి నోచుకోక రైతులు లబోదిబోమంటున్న వైనమిది. మండలంలోని మర్రివాడ పంచాయతీ దొడ్డవరం, తాళ్లపాలెం, మర్రివాడ తదితర గ్రామాల రైతులకు చెందిన సుమారు 500 ఎకరాల ఆయకట్టు ప్రాంతానికి సాగునీటిని అందించే పంట కాలువ వంతెన పూర్తిగా శిథిలమవడంతో గత ఏడాది రైతులంతా ద్రమ్ములతో తాత్కాలికంగా పంట కాలువ వంతెన నిర్మించుకున్న విషయం తెలిసిందే. దీనికి స్పందించిన అధికారులు పంట కాలువ వంతెన నిర్మాణానికి రూ. లక్షల నిధులు మంజూరు చేసారు. అయితే దేవుడు వరమిచ్చినా పూజారి వరమివ్వని చందంగా గుత్తేదారు పనులను పూర్తి చేయకపోవడంతో ఈ ఖరీఫ్ కు కూడా సాగునీటికి నోచుకోక రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

## "పుట్టుకతో దివ్యాంగుల పింఛన్ హక్కుకు గండం-బాధితుల పక్షంలో వైసీపీ నాయకులు"



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 22**:అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలోని వంచుల గ్రామపంచాయతీ పరిధిలోని పలు గ్రామాల దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం నుండి వచ్చిన పింఛన్ నోటీసులు తీవ్ర ఆవేదన కలిగిస్తున్నాయి. పుట్టుకతోనే దివ్యాంగులుగా జీవితం ప్రారంభించినప్పటికీ, ప్రభుత్వం వారిని సర్టిఫికేట్ వెరిఫికేషన్ కోసం నోటీసులు జారీ చేయడం బాధాకరమైన విషయంగా స్థానిక ప్రజలు అభిప్రాయపడ్డారు.వంచుల గ్రామం నుండి చల్లంగి నారాయణమూర్తి, వీరవరం గ్రామం నుండి కందుల శ్రీను, సిరిబల గ్రామం నుండి రిమల కొండలరావు, నడిమ వీధి గ్రామం నుండి జర్త జోగారావు, కోడిసింగి గ్రామం నుండి మర్రి నూకరాజు లాంటి దివ్యాంగులపై ఇలాంటి నోటీసులు జారీ కావడం అన్యాయమని పలువురు నాయకులు పేర్కొన్నారు.ఈ మేరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వైసిపి వాణిజ్య విభాగం అధ్యక్షులు వనపల రాజేష్, సీనియర్ నాయకులు లొంజా గణపతిరావు, వంచుల గ్రామపంచాయతీ వైసీపీ అధ్యక్షులు అరడ సత్తిబాబు, ఉపాధ్యక్షులు రిమల కృష్ణంరాజు, మండల వైసీపీ సెక్రటరీ పొత్తూరు గంగరాజు లు స్పందిస్తూ ు పుట్టుకతో దివ్యాంగులైన వారికి సర్టిఫికెట్ వెరిఫికేషన్ పేరుతో నోటీసులు జారీ చేయడం అన్యాయమని, వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విధానం పూర్తిగా ఖండించబడుతోందని తెలిపారు.దివ్యాంగుల పింఛన్లు యథావిధిగా కొనసాగించాలని, వారి మానసిక శాంతికి భంగం కలిగించే చర్యలపై అధికారులు చిత్తశుద్ధితో తిరిగి ఆలోచించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# రైతుబజార్లో మలేరియా డెంగ్యూ వ్యాధులపై అవగాహన

- ప్రజాచైతన్య వేదికలుగా రైతు బజార్లు ప్రజా సేవలో మేము సైతం
- సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన అవసరం: రైతు బజార్ ఎస్టేట్ అధికారి కె వరహాలు




**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖ పట్నం, ఆగస్టు 22.**
నగరంలోని ఎం వి పి కాలని రైతుబజార్లో విశాఖపట్నం మహా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా తదితర సీజనల్ వ్యాధుల పట్ల రైతులకు వినియోగదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి శుక్రవారం డ్రై డే పాటించి నీటి నిలవ ప్రదేశాలను శుభ్ర పరచా లన్నారు. దోమల నిర్మూలనకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చి దోమ తెరలు వాడటం అలవాటు చేసుకోవాలన్నారు. ఎవరికి ఎటువంటి అనుమానమున్నా వైద్యులను సకాలంలో సంప్రదించి తగిన వైద్యం చేయించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు బజార్ ఎస్టేట్ అధికారి కె.వరహాలు, సహాయకుడు కనక రాజు, వాచ్ మన్ శంకర్, రైస్ కౌంటర్ మురళి, జీవీఎంసీ వైద్య ఆరోగ్య సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రుషికొండ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ వరలక్ష్మీ వ్రతం ఘనంగా నిర్వహణ





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, ఆగస్టు 22. :**
నగరంలోని రుషికొండ శ్రీ మహాలక్ష్మి గోదా సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో వరల క్ష్మీ వ్రతం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో 1,200 మంది వివాహిత మహిళా భక్తులు (సువాసినులు) పాల్గొన్నారు. ప్రతి భక్తురాలికి జాకెట్‌తో పాటు 13 రకాల పూజా సామగ్రి మరియు శ్రీ మహాలక్ష్మి వెండి డాలర్ను అందించారు. శ్రావణమాసం ఆఖరి శుక్రవారం ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ఈ వ్రతం జరిగింది. అనంతరం భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామివా రితో పాటు శ్రీ పద్మావతి అమ్మవారి దివ్య దర్శ నం చేసుకున్నారు. దర్శనానంతరం భక్తులకు అన్నప్రసాదం అందించారు. ఈ వ్రతానికి కావల సిన పూజా సామాగ్రి అంతా విశాఖ శ్రీ వెంకట్ అన్నమాచార్య సేవా ట్రస్ట్ వారు సమకూర్చారు. టిటిడి ఈ కార్యక్రమాన్ని శాస్త్రోక్త విధానంలో, పూర్తిగా ఉచితంగా నిర్వ హించింది.
ఈ కార్యక్రమంలో భాగంగా కోలాట బృందాలు గుడి ముందు కోలాట ప్రదర్శన ఘనంగా నిర్వహించాయి.

# వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా

వైసీపీ కార్పొరేటర్లు నిరసన ర్యాలీ



**విశాఖ ఉత్తరం, పెన్ పవర్, ఆగస్టు 22.** :జీవీఎంసీ కౌన్సిల్ సమావేశం నేపథ్యంలో శుక్రవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్పొరేటర్లు వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా "విశాఖ ఉక్కు – ఆంధ్రుల హక్కు" పేరుతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భం గా నల్లబ్యాడ్జీలు , నల్ల వస్త్రాలు ధరించి జీవీఎం సీ కార్యాలయం వద్ద ర్యాలీ నిర్వహించారు. అనంతరం మీటింగ్ హాలుకు వెళ్ళి మేయర్ పోడియం వద్ద బయటాయించారు.
ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటమురి సతీష్ , పార్టీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస రావు , మాజీ మేయర్ గోలగాని హరి వెంకట కుమారి, మాజీ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ , డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకర్ రావు, కార్పొరేటర్లు అక్కరమణి పద్మ – రాము నాయుడు, దౌలపల్లి ఏడుకొండల రావు, కోరుకొండ వెంకట రత్న స్వాతి దాస్, అక్కరమని రోహిణి, కటారి అనిల్ కుమార్, మొల్లి లక్ష్మీ, నక్కిల లక్ష్మి , సాది పద్మారెడ్డి, పల్లా అప్పల కొండ, బిపిన్ కుమార్ జైన్, తోట పద్మావతి, చెన్న జానకి రామ్, గుండాపు నాగేశ్వరరావు, కోడిగుడ్ల పూర్ణిమ, వావిలపల్లి ప్రసాద్, రెయ్యి వెంకట రమణ , బర్కత్ అలీ, కె.వి. శశికళ, గులిగిందల లావణ్య, పి.వి. సురేష్, బల్లా లక్ష్మణ్, మహమ్మద్ ఇమ్రాన్, గుడివాడ సాయి అనూష లతీష్, ఉరుకూటి రామచంద్రరావు చందు ,భూపతి రాజు సుజాత, మాడపాటి సునీత, జాజుల ప్రసన్న లక్ష్మి, కో ఆప్షన్ సభ్యులు . షరీఫ్, ఫాతిమా రాణి, సేనాపతి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# షీలానగర్ ఏరియా ఇంటిలో జరిగిన గ్రేవ్ దొంగతనం కేసును చాకచక్యంగా ఛేదించారు







**గాజువాక , ఆగస్టు 21,** 2025 – విశాఖపట్నం సిటీ పోలీసులు, విజయ దుర్గ పాలిమేర్స్ కంపెనీ ఇంట్లో జరిగిన దొంగతనం కేసును అదునాతన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి త్వరితగతిన ఛేదించారు. ఈ కేసులో ముగ్గురు నిందితులు ఎ 1. చిటికెల నాగేశ్వరరావు అలియాస్ నాగేశ్ వయసు 34 సంవ ,ఎ 2 అర్జున జ్ఞాన ప్రకాశ్ 26 సంవ మరియు ఎ 3. లింగిబెడి రాంబాబు 30 సంవ ను అరెస్టు చేసి, దొంగిలించిన 100 తులాల బంగారు ఆభరణాలు లో 72 తులాల బంగారు ఆభరణాలను మరియు దొంగిలించిన కాష్ 13.5 లక్షలు లో కాష్ %=o%.9,04,200/– ను స్వాధీనం చేసుకున్నారు.
పోలీస్ లు కేసు వివరాలు తెలిపిన ప్రకారం జూలై 13, 2025 న, గాజువాక, షీలానగర్, వెంకటేశ్వర కాలనీ లో లక్ష్మి అపార్ట్ మెంట్ లో డోర్ నెంబర్ 32-10-7/3 లో నివాసం ఉంటున్న సప్ప నాగమణి తన ఇంటిలో దొంగతనం జరిగిందని గాజువాక క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆమె వాళ్ల ఫ్లాట్ లో పాలిషింగ్ వర్క్ చేయించాడం వాళ్ల, వారి ఫ్లాట్ లో పడుకోవదానికి ఇబ్బంది ఉంది అని, తన భర్త మరియు చిన్న కూతురు తో కలిసి జూలై 12, 2025 న రాత్రి సుమారు 22.30 గంటలకు వారి ఫ్లాట్ కి తాళం వేసి , క్రింద ఫ్లోర్ లో ఉన్న జి ఎఫ్ -2 ఫ్లాట్ లో పడుకున్నారని . దాని తరువాత మధ్యరాత్రి అనగా జూలై 13, 2025 న సుమారు 04.25 గంటలకు తిరిగి తమ ఫ్లాట్ దగ్గర కు వచ్చేసరికి ఇంటి ప్రధాన ద్వారం తాళాలు పగలగొట్టి ఉండటాన్ని గుర్తించారు. లోపల బీరువా లాకర్ కూడా పగలగొట్టి ఉండటంతో అందులో ఉన్న సుమారు 100 తులాల బంగారు ఆభరణాలు మరియు కాష్ 13.5 లక్షలు కనిపించలేదని ఫిర్యాదు చేశారు.
**పోలీసుల దర్యాప్తు:** విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ డా . శంఖబరతా బాగచ్చి ఐ పి ఎస్ మరియు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ క్రైమ్స్ కె.లతామాధురి ఐ పి ఎస్ ఆదేశాల మేరకు, సౌత్ సబ్ డివిజన్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ బృందం సాంకేతిక ఆధారాలను విశ్లేషించే సమయం లో తెలంగాణా రాష్ట్రంలో మలక్ పెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో మర్డర్ కేసులో క్రైమ్ నెంబర్ .265/2025 లో ఎ 2. అర్జున జ్ఞాన ప్రకాశ్ మరియు ఎ 3. లింగిబెడి రాంబాబు ను పట్టుకున్నట్లు, పోలీస్ స్టేషన్ లో ఉన్నట్లు సమాచారం రాగా, సౌత్ సబ్ డివిజన్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ కె. శ్రీనివాస రావు వారి ప్రత్యేక దర్యాప్తు బృందం తో తెలంగాణా రాష్ట్రంలో మలక్ పెట్ పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఎ 2. అర్జున జ్ఞాన ప్రకాశ్ మరియు ఎ 3. లింగిబెడి రాంబాబు ను ఎంక్వయిరీ చెయ్యగా నర్సీపట్నం కి చెందిన ఎ 1. చిటికెల నాగేశ్వరరావు ఈ దొంగతనానికి అసలు సూత్రదారి అని తెలిపారని . వెంటనే సౌత్ సబ్ డివిజన్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. శ్రీనివాస రావు వారి ప్రత్యేక దర్యాప్తు బృందం తో నర్సీపట్నం చేరుకొని, నిందితుడు ఎ 1. చిటికెల నాగేశ్వరరావు అలియాస్ నాగేశ్ సన్ ఆఫ్ సత్తిబాబు, వయస్సు 34 సంవత్సరాలు, నివాసం: ప్లాట్ నెం.298, అయ్యన్న కాలనీ, పీనరిపాలెం, ప్రభుత్వ డిగ్రీ కాలేజీ సమీపం, నర్సీపట్నం, అనకపల్లి జిల్లా) గురుంచి ఎంక్వయిరీ చెయ్యగా, అతడు గాజువాక ఏరియా లో ఉన్నటు సమచారం ఇచ్చినారు. వెంటనే సౌత్ సబ్ డివిజన్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ కె. శ్రీనివాస రావు వారి ప్రత్యేక దర్యాప్తు బృందం తో గాజువాక ఏరియా చేరుకొని బి సి రోడ్డు లో మస్జిద్ వద్ద ఎ 1. చిటికెల నాగేశ్వరరావు అలియాస్ నాగేశ్ ను పట్టుకొని, అక్కడ నుంచి పోలీస్ స్టేషన్ కి తీసుకు వచ్చి జూలై 26, 2025 న ఉదయం 09.30 గంటలకు అరెస్టు చేసి రిమాండ్‌కు పంపడం జరిగిందని దాని తరువాత ఆగష్టు 16, 2025 న నిందితులు ఎ 2. అర్జున జ్ఞాన ప్రకాశ్ సన్ ఆఫ్ మణి, వయస్సు: 26 సంవత్సరాలు, జాతి: గౌడలు, వృత్తి: వెల్డింగ్, నివాసం: గిరిజనుల కాలనీ, ఎల్లయ్యపాలెం, కడవలు మండలం, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్) మరియు ఎ 3. లింగిబెడి రాంబాబు సన్ ఆఫ్ లక్ష్మణరావు, వయస్సు: 30 సంవత్సరాలు, జాతి: గౌడలు, వృత్తి: ఆటో డ్రైవర్, ప్రస్తుత నివాసం: కొత్తకాలువ గ్రామం, మైపాడు మండలం, నెల్లూరు జిల్లా, శాశ్వత నివాసం: కొన్నె గ్రామం, గర్లా మండలం, శ్రీకాకుళం జిల్లా, తెలంగాణా రాష్ట్రంలో మలక్ పెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో మర్డర్ కేసులో క్రైమ్ నెంబర్ 265/2025 లో చెంచాలగూడ సెంట్రల్ జైలు ఉండగా, ఇద్దరు ముద్దాయిలను తీసుకు వచ్చి, ఏ సి ఐ ఏం కోర్ట్ లో హాజరు పరిచి, పి టి వారెంట్ ద్వారా ఈ కేసు లో కనెక్ట్ చేయడం జరిగినదన్నారు
నిందితులు నుంచి పోలీసులు రికవరీ చేసిన వస్తువులు మొత్తం 72 తులాల బంగారు ఆభరణాలు మరియు కాష్ %=o%.9,04,200/– ను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు
ఏ 1. చిటికెల నాగేశ్వరరావు అలియాస్ నాగేశ్, తండ్రి సత్తిబాబు, వయస్సు 34 సంవత్సరాలు, నివాసం: ప్లాట్ నెం.298, అయ్యన్న కాలనీ, పీనరిపాలెం, ప్రభుత్వ డిగ్రీ కాలేజీ సమీపం, నర్సీపట్నం, అనకపల్లి జిల్లా.
ఏ 2. అర్జున జ్ఞాన ప్రకాశ్, తండ్రి మణి, వయస్సు: 26 సంవత్సరాలు, జాతి: గౌడలు, వృత్తి: వెల్డింగ్, నివాసం: గిరిజనుల కాలనీ, ఎల్లయ్యపాలెం, కడవలు మండలం, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్.
ఏ 3. లింగిబెడి రాంబాబు, తండ్రి లక్ష్మణరావు, వయస్సు: 30 సంవత్సరాలు, జాతి: గౌడలు, వృత్తి: ఆటో డ్రైవర్, ప్రస్తుత నివాసం: కొత్తకాలువ గ్రామం, మైపాడు మండలం, నెల్లూరు జిల్లా, శాశ్వత నివాసం: కొన్నె గ్రామం, గర్లా మండలం, శ్రీకాకుళం జిల్లా.
గతంలో కూడా ఏ 1. చిటికెల నాగేశ్వరరావు ఏ నాగేశ్ మీద కాకినాడ జిల్లా పోలీస్ స్టేషన్ పరిధిలో %–% 3 కేసులు, అనకాపల్లి జిల్లా పోలీస్ స్టేషన్ పరిధిలో – 4 కేసులు మరియు వెస్ట్ గోదావరి జిల్లా పోలీస్ స్టేషన్ పరిధిలో – 1 కేసు, మొత్తం 8 ఇంటి దొంగతనం మరియు చైన్ స్నాట్చింగ్ కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ సంవత్సరంలో 2025 కాకినాడ జిల్లా పోలీస్ స్టేషన్ పరిధిలో ఏ ఆర్ ఏం ఎస్ యాక్ట్ కేసు క్రైమ్ నెంబర్ .44/2025 ఉన్నట్లు మరియు ఆ కేసు లో జైలు నుంచి జూన్ నెలలో రిలీజ్ అయినట్లు పోలీసులు తెలిపారు. చెడు అలవాట్లుకు బానిస అయ్యి వచ్చిన డబ్బులు చాలక ఇటువంటి దొంగతనాలకు పాల్పడుతున్నారు.
గతంలో కూడా ముద్దాయిలు ఏ 2. అర్జున జ్ఞాన ప్రకాశ్ మరియు ఏ 3. లింగిబెడి రాంబాబు మీద నెల్లూరు జిల్లా పోలీస్ స్టేషన్ పరిధిలో 5 దొంగతనం కేసులు మరియు 1 మర్డర్ కేసు, మొత్తం 5 ఇంటి దొంగతనం మరియు 1 మర్డర్ కేసులో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ముద్దాయిలు %ూ%2. అర్జున జ్ఞాన ప్రకాశ్ మరియు %ూ%3. లింగిబెడి రాంబాబు ఈ సంవత్సరంలో 2025 జూలై 15, 2025 న తెలంగాణా రాష్ట్రంలో మలక్ పెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో మర్డర్ కేసులో క్రైమ్ నెంబర్ .265/2025 ఉన్నట్లు పోలీసులు తెలిపారు. చెడు అలవాట్లుకు బానిస అయ్యి వచ్చిన డబ్బులు చాలక ఇటువంటి దొంగతనాలకు పాల్పడుతున్నారు.
విశాఖపట్నం సిటీ పోలీసుల సూచనలు: ప్రజలు ఇటువంటి రాత్రి మరియు పగటి పూత ఇంటి దొంగతనాలకు గురి కాకుండా ఉండాలంటే ఇంటి ప్రధాన ద్వారం మరియు బీరువాలకు నాణ్యమైన తాళాలు ఉపయోగించాలి. అలాగే మీ విలువైన బంగారు ఆభరణాలు, డబ్బులను ఇంట్లో కాకుండా బ్యాంకు లాకర్లలో భద్రపరచడం ఉత్తమం. ఇంటి లోపల మరియు బయట సీసీటీవీ కెమెరాలను అమర్చుకోవాలి. మీ ప్రాంతంలో అనుమానాస్పదంగా వ్యక్తులు సంచరిస్తున్నట్లయితే వెంటనే పోలీసులకు డయిల్ -112 ద్వార సమాచారం ఇవ్వాలని కోరారు .






# వినాయక చవితి మండపాలకు అనుమతి తప్పనిసరి

## అతిక్రమిస్తే కేసులు
## సర్కిల్ ఇన్స్పెక్టర్ వినోద్ బాబు



**చింతపల్లి పెన్ పవర్, ఆగస్టు 22 :-** చింతపల్లి మండలంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించేందుకు మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతులు తీసుకోవాలని చింతపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ వినోద్ బాబు అన్నారు. శుక్రవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు వినాయక చవితి ఉత్సవాలను మండలంలో ప్రశాంతంగా, ఆనందోత్సాహాలతో నిర్వహించేందుకు ముందస్తు చర్యలు చేపట్టినట్టు తెలిపారు. గణేష్ విగ్రహ మండపాలను ఏర్పాటు చేసే నిర్వాహకులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధికారిక వెబ్సైట్ (https://ganeshutsav.net) ను సందర్శించి వివరాలను ఇచ్చి, దరఖాస్తు చేసుకొని అనుమతి పత్రం పొందాలని సూచించారు. అనంతరం గణేష్ ఉత్సవాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలను వివరించారు. అందులో ప్రధానంగా చందాలను బలవంతంగా వసూలు చేయరాదని, పూజలకు విచ్చేసే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాల్సిన బాధ్యత ఉత్సవ కమిటీదేనని అన్నారు. గణేష్ మండపాలను చర్చిలు, మసీదులకు దగ్గరలో, ట్రాఫిక్కు అంతరాయం కలిగించే రహదారులలో, వివాదాస్పద స్థలాలలో పెట్టరాదని సూచించారు. మైక్ సౌండ్ సిస్టంను ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే ఉపయోగించాలని, మండపాల వద్ద సీసీటీవీ కెమెరాలు వినియోగించాలని, లేనిపక్షంలో ఒక వ్యక్తి మండపం వద్ద ఉండేటట్టు చూడాలన్నారు. విద్యుత్ అలంకరణలలో షార్ట్ సర్క్యూట్లు కాకుండా జాగ్రత్త వహించాలనీ, అగ్ని నిరోధక వ్యవస్థను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అన్న సంతర్పణకు ముందస్తుగా ఒక రోజు ముందు పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలలో అశ్లీలత లేకుండా చూసుకోవాలన్నారు. నిమజ్జనం ఏ రోజున చేస్తారో ముందుగా సమాచారం ఇవ్వాలని, ఆరోజున చిన్న పిల్లలను వెంట తీసుకువెళ్లరాదని, బాణాసంచాను వినియోగించకూడదని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా రికార్డింగ్ డాన్స్, పేకాట వంటి జూద క్రీడలు నిషేధమన్నారు. పై వాటికి అతిక్రమిస్తే నిర్వాహకులపై కేసులు తప్పవని ఈ సందర్భంగా సిఐ వినోద్ బాబు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎస్సై వెంకటేశ్వరరావు, అన్నవరం ఎస్సై వీరబాబు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీపై గిరిజన నిరుద్యోగులున్యాయపోరాటం తప్పదు




● జడ శ్రవణ్ కుమార్‌ను కలసిన నిరుద్యోగ యువత

**చింతపల్లి పెన్ పవర్ ఆగస్టు 22 :-** ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన నిరుద్యోగ అభ్యర్థులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆగస్టు 9న పాడేరులో ఆదివాసి దినోత్సవ వేడుకలలో జీవో నెంబర్ 3కు సమానమైన జీవోను ప్రవేశపెడతామని నిరుద్యోగులకు ఇచ్చిన హామీని నెరవేర్చుకోవాలని నిరుద్యోగుల జిల్లా కన్వీనర్ సాగిన సత్యనారాయణ అన్నారు. గతంలో ఉన్న జీవో నం. 3 రద్దు కావడంతో, ఆదివాసీ యువతకు రిజర్వేషన్లు తగ్గి, కేవలం 6% పోస్టులకే అర్హత లభించనుందని దీనివల్ల వందలాది మంది గిరిజన అభ్యర్థులు అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సత్యనారాయణ ఆధ్వర్యంలో పలువురు గిరిజన డీఎస్సీ అభ్యర్థులు మాజీ న్యాయమూర్తి జడ శ్రవణ్ కుమార్‌ను కలిశారు. జీవో నం. 3 రద్దు వల్ల తమకు జరుగుతున్న అన్యాయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కేవలం 6% పోస్టులకే పరిమితం కావడం తమ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తుందని వారు వాపోయారు. తమ సమస్యను శ్రద్ధగా ఆలకించిన మాజీ న్యాయమూర్తి జడ శ్రవణ్ కుమార్, గిరిజన యువతకు న్యాయం చేసేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ విషయంలో కోర్టులో పిల్ (పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్) దాఖలు చేస్తానని, కేసును తానే స్వయంగా స్వీకరిస్తానని భరోసా ఇచ్చారు. ప్రభుత్వ నిర్ణయంపై పునరాలోచించి, ఆదివాసీ యువతకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం తమ సమస్యపై సానుకూలంగా స్పందించకపోతే, న్యాయపోరాటం తప్పదని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డి. రాజు, టి. రవి, జి. రామలింగం, వి. చింతల్లి, మూర్తి వంటి పలువురు గిరిజన నిరుద్యోగ యువకులు పాల్గొన్నారు.

# సముద్రంలో మునిగిన ఫిషింగ్ బోటు

● సురక్షితంగా ఒడ్డుకు చేరిన జాలర్లు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఆగస్టు 22 :**సముద్రంలోకి శుక్రవారం ఉదయం నాలుగున్నర గంటల సమయంలో చేపల వేటకు వెళ్లిన ఫిషింగ్ బోటు ఐఎన్డీ ఏపీబీ5 యం యం817 ప్రమాదవశాత్తు నీట మునగడంతో బోటులో వేట సాగిస్తున్న ఐదుగురు జాలర్లు మరో బోటు ఎక్కి సురక్షితంగా ఫిషింగ్ హార్బర్ కు చేరుకున్నారు..ఈ సందర్భంగా జాలర్లు శుక్రవారం రాష్ట్ర మరపడవల సంఘం కార్యాలయంలో మాట్లాడుతూ తాము చేపల వేట సాగిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు బోట్లోకి నీరు చేరడంతో ఈ సంఘటన జరిగిందన్నారు.దీంతో తాము అక్కడకు దగ్గరలో చేపల వేట సాగిస్తు న్న మోటరైజ్డ్ బోటు ఎక్కి ఒడ్డుకు చేరుకున్నామని తెలిపారు.సముద్రంలో నౌకలు లంగరు వేసిన ప్రాంతానికి దగ్గర్లో బోటు మునిగిపోయిం ది.ఒడ్డుకు చేరుకున్న జాలర్లలో వాసుపల్లి తులసీరావు, వాసుపల్లి రమేష్,పుక్కళ్ల హరికృష్ణ,అబ్దుల్ ఘోస్,చింతపల్లి గురుమూర్తి ఉన్నారు. బోటు ఓనర్ జి బాలకృష్ణ ప్రమాదం జరిగిన తీరును వివరించారు. బోటు మునిగిన విషయాన్ని మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ కు తెలియజేశామని ఏపీ మెకనైజ్డ్ ఫిషింగ్ బోటు అసోసియేషన్ అధ్యక్షులు మైలపల్లి లక్ష్మణరా వు తెలిపారు. మునిగిన బోటుకు ప్రభుత్వం నుండి తగు నష్టపరిహారం చెల్లించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# వలశెల పంట సాగులో మెలుకవులు

● రైతులకు శిక్షణ కార్యక్రమం
● ఏ డి ఆర్ డాక్టర్ అప్పలస్వామి





**చింతపల్లి పెన్ పవర్ ఆగస్టు 22:-**చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానంలో గిరిజన ఉపప్రణాళిక 2025-26 లో భాగంగా వలశెలలో ప్రథమ శ్రేణి ప్రదర్శన క్షేత్రాల మీద దుచ్చెర్లపాలెం, ఏబులం మరియు అసరాడ రైతులకు శిక్షణా కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఆర్ డాక్టర్ అప్పలస్వామి వలశెల పంట సాగులో మెలుకవులు, ఆకాశ పందిరి వల్ల కలిగే నష్టము, ఆకాశ పందిరి విత్తనాలు వలసల విత్తనాల నుండి ఏ విధంగా వేరు చేయాలో తెలిపారు, తేనెటీగల యొక్క ప్రాధాన్యత వివరించారు. ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బయ్యపురెడ్డి వలశెల ప్రథమ శ్రేణి ప్రదర్శన క్షేత్రాల లక్ష్యము, పాటించవలసిన నియమాలు తీసుకోవలసిన జాగ్రత్తలు, జీవన ఎరువుల ఉపయోగాలు వివరించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ బాల హుస్సేన్ రెడ్డి, డాక్టర్ వెంకటేష్ బాబు మరియు శ్రీ సందీప్ నాయక్ పాల్గొన్నారు. రైతులకు ఈ కార్యక్రమంలో భాగంగా వలశెల విత్తనాలు, జీవన ఎరువులు, వానపాములు ఎరువు పంపిణీ చేశారు. రైతులకు ఆకాశ పందిరి విత్తనాలను వలశెల విత్తనాల నుండి జల్లెడ పద్దతి ద్వారా వేరు చేయటం మరియు ఉప్పు ద్రావణం ద్వారా వేరు చేయటం చూపించారు. ద్రవ జీవన ఎరువుల ఏ విధముగా వాడాలో ప్రదర్శించి చూపించారు.

# ఎరువుల నిల్వలపై జాయింట్ టాస్క్ ఫోర్స్ మెరుపుదాడులు చేయాలి





**జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్**

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, అనకాపల్లి ఆగస్టు 22 :**అమరావతి నుంచి శుక్రవారం ఖరీఫ్ - 2025 సమయంలో ఎరువుల లభ్యతపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, జిల్లా వ్యవసాయ అధికారులు, తదితరులతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ లు, వ్యవసాయ శాఖ స్పెషల్ సిఎస్ సమీక్ష నిర్వహించారు. శుక్రవారం అనకాపల్లి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ , తదితరులు పాల్గొన్నారు. మండల స్థాయిలో మల్టీ డిసిప్లినరీ టీమ్స్ ను సంబందిత ఎమ్మార్వో ఎంపీడీవో ఎస్ హెచ్ ఓ, మండల స్పెషల్ ఆఫీసర్ మరియు ఎంఏఓ లతో ఏర్పాటు చేసి యాదృచ్చికముగా ఎంపిక చేసిన ఎరువుల దుకాణలను తనిఖీ చేయవలెను యూరియా ఎరువుల గురించి ప్రతికూల వార్తలు వచ్చినప్పుడు వాస్తవ పరిస్థితులు బట్టి రెజాయినడర్ వెంటనే ఇవ్వవలెను. జిల్లాలో ఉన్న సాగు విస్తీర్ణమును బట్టి ఎరువుల సరఫరా మరియు లభ్యత వివరములు ప్రతీదీనము జిల్లా కాలేక్టరు వారికి సమర్పించవలెను. ప్రతీ ఎరువుల షాప్ నందు ఒక వి. ఆర్. ఏ. ను నియమించి ఎరువుల అమ్మకమును, అమ్మకపు ధరను పర్యవేక్షిం చవలెను. ఆర్. ఎస్. కె. పరిధిలో ఉన్న వ్యవసాయ పంటల సాగు విస్తీర్ణమునకు తగినంత యూరియా లభ్యత వివరములు మరియు అవసరత ప్రతీదీనము 8 గం. లకు మల్టీ డిసిప్లినరీ కమిటీ కి తెలియచేయవలెను.

6. దీనికి సంబందిత జిల్లా వ్యవసాయ కార్యాలయములోనూ మరియు ఎంపీడీవో కార్యాలయములోనూ కంట్రోల్ రూము ఏర్పాటు చేయవలెను. జిల్లా వ్యవసాయ కార్యాలయములో కంట్రోల్ రూము ఫోన్ నెం. 8331056471జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా కోపరేటివ్ అధికారి మరియు మార్కఫెడ్ మేనేజర్ జిల్లా లో యూరియా కేటాయింపు లమీద సమన్వయం చేసుకొని సొసైటీలు మరియు %=ాఖ% లకు సరఫరా చేయవలెను.

# వైసిపి అసత్య ఆరోపణలను ఖండిస్తున్న కళింగ కార్పొరేషన్ డైరెక్టర్లు

## నీచ రాజకీయాలు చేయొద్దని ఖండిస్తున్నాం కూన రవి కుమార్



**శ్రీకాకుళం, పెన్ పవర్, ఆగస్టు 22 :** ఇటీవల కొన్ని రోజులగా ఆంధ్రప్రదేశ్ ఆముదాలవలస నియోజకవర్గం శ్రీకాకుళం జిల్లా, ఆముదలవలస శాసనసభ్యులు కూన రవికుమార్ పియుసి చైర్మన్ మీద అసత్య, నిరాధారమైన ఆరోపణలను ఆంధ్ర రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్లు ఖండించారు. ఆముదలవలస నియోజకవర్గంలో ఒక మహిళ ప్రిన్సిపల్ ను పావుగా వాడుకొని, వైఎస్ఆర్సిపి నాయకులు మరియు రవికుమార్ రాజకీయ ఎదుగుదలను ఓర్వలేక కొంతమంది అతనిపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నటువంటి అందరికీ కూడా చెప్పేది ఒక్కటే. రాజకీయంగా కోన రవికుమార్ ని ఎదుర్కోలేని వారికి ఇటువంటి అసత్య ప్రచారాలు చేస్తే, వైఎస్ఆర్సిపి పార్టీకి మరియు అందరికీ ఇవే మేము చెప్పేది, మహిళలను అడ్డుపెట్టుకొని మీ నీచ రాజకీయాలు చేయొద్దని ఖండిస్తున్నామని, రవి కుమార్కి 33 సంవత్సరాల రాజకీయ నిర్దోషని, రాజకీయ జీవితం అందరికీ తెలిసిన విషయమే. అటువంటి నాయకుడిని లక్ష్యంగా చేసుకొని, తప్పుడు కేసులు పెట్టించడం, కులాన్ని రచ్చకి ఈడ్చడం సమాజానికి మేలు చేయదన్నారు. కలింగులు ఎప్పుడూ సమానత్వాన్ని పాటించి, అన్ని కులాలని అక్కున చేర్చుకునేవారే కానీ కొంతమంది రాజకీయ ప్రయోజనాల కోసం దళితుల పేరుతో కలింగులని చెరిపివేయాలని ప్రయత్నించడం అన్యాయం ఈ విషయంపై తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దీనిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్లు పొన్నాడ రమణారావు,

మామిడి దుర్గారావు ఉన్నారు. ఈ కార్యక్రమంలో 89వ వార్డు కళింగ సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు సెక్రెటరీ మరియు 89వ వార్డు కళింగ సంక్షేమ సేవా సంఘం కార్యవర్గం కలింగ పెద్దలు అందరూ పాల్గొని ఖండించడం జరిగింది. అంతేకాకుండా ఏపీ రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్లు 89వ వార్డు కళింగ సంక్షేమ సేవా సంఘం ప్రెసిడెంట్ పూజారి గురునాధరావు, సెక్రటరీ కొప్పల సత్యం మరియు సామాజిక కార్యవర్గం, కలింగ పెద్దలు దివ్వెల పోలయ్య, సనపల రామారావు, అంపోలు రామారావు, ఎద్దుల శ్రీనివాసరావు, మొదలవలస లక్ష్మణరావు, పూజారి వేణుగోపాలరావు, సత్తార్ శ్రీరామ్ మూర్తి, బుడుమూరు అనిల్ కుమార్, ఎండ మహంకాళి, చౌదరి భాస్కరరావు ఉన్నారు.

# శ్రీ స్వామివారికి శంఖం, చక్రనామాలతో 6 పేటల బంగారు చైను బహుకరణ







**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 22 :** శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామివారి దేవస్థానం, సింహాచలం ఆలయానికి స్వామివారి శంఖం, చక్రనామాలతో 6 పేటల బంగారు చైను బహుకరణ చేశారు. శ్రీ లక్ష్మీనరసింహ మోటార్స్, శ్రీకాకుళం నివాసి వైశ్యరాజు రాజారాం, కిరణ్ రాజ్ తమ భక్తి భావంతో శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామివారికి సుమారు 49 గ్రాముల బరువైన శంఖం, చక్రనామాలతో 6 పేటల బంగారు చైను ను కానుకగా బహుకరించారు. ఈ విరాళం ఆలయ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సింగం రాధా, ఆలయ ప్రధానార్చకులు శ్రీనివాస్ ఆచార్యులు, మరియు పర్యవేక్షణాధికారి త్రిమూర్తులు సమక్షంలో ఆలయానికి సమర్పించబడింది. ఆలయ సంప్రదాయం ప్రకారం, దాతకు శ్రీ స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించబడింది. అనంతరం ఆలయ వేదపండితులు ఆయనకు వేదాశీర్వచనం చేసి, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. దాత ఉదార విరాళానికి ఆలయ అధికారులు కృతజ్ఞతలు తెలుపుతూ, వారి భక్తి ఇతర భక్తులకు స్ఫూర్తిదాయకమని అభినందించారు.

# శ్రీ స్వామివారిని దర్శించుకున్న ప్రముఖ టీవీ యాంకర్ అనసూయ



**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 22 :** శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం, సింహాచలంలో ప్రముఖ టీవీ యాంకర్ మరియు నటి అనసూయ భరద్వాజ్ స్వామివారిని దర్శించుకున్నారు. ముందుగా కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకుని, తర్వాత స్వామివారినీ దర్శించుకున్నారు. దర్శనం అనంతరం, వేద పండితులు వారికి వేద ఆశీర్వచనాలు అందించారు. వారికి స్వామివారి ప్రసాదాలను కూడా అందజేశారు.

# విశాఖపట్నం పోర్టు ప్రాధికారిలో 'వైజాగ్ స్కిల్ సేల్ - 2025' ప్రారంభం






**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం, ఆగస్టు 22. :**విశాఖపట్నం పోర్టు ప్రాధికారిలో శుక్రవారం 'వైజాగ్ స్కిల్ సేల్ %-% 2025' నైపుణ్య అభివృద్ధి సదస్సు, గ్రీన్ పోర్ట్ స్టార్టప్ కార్యక్రమాన్ని ప్రారం భించారు. ఈ కార్యక్రమం ద్వారా సముద్ర రంగం లో నైపుణ్యాల పెంపు, పచ్చపోర్ట్ ఆవిష్కరణల ప్రోత్సాహం లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రభుత్వా ధికారులు, పరిశ్రమాధిపతులు, విద్యావేత్తలు పాల్గొని నైపుణ్యాభివృద్ధి, వ్యాపారావకాశాలు, పర్యావరణహిత పోర్ట్ పరిష్కారాలపై చర్చిం చారు.విశాఖపట్నం పోర్టు ప్రాధికార ఛైర్మన్ డా. ఎం. అంగముత్తు, ఐఏఎస్, ప్రారంభ సభలో మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ విజన్ 'విక్సిత్ భారత్ %-% 2047' కు అనుగుణంగా తక్షణ, దీర్ఘకాల ప్రణాళికలను వివరించారు. విశాఖ సముద్ర రంగంలో ఉన్న అపార అవకాశాలను చాటుతూ, నైపుణ్యాభివృద్ధి కేంద్రంగా, రాష్ట్ర ఆర్థిక రాజధానిగా నగరాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. నితి ఆయోగ్ విశాఖను పోర్టు రంగంలో కీలక వృద్ధి కేంద్రంగా గుర్తించిందని ఆయన వెల్లడించా రు. పోర్టు ప్రతీ సంవత్సరం 5 వేల మంది విద్యార్థులకు శిక్షణ, 2030 నాటికి 50 వేల మందికి, 2047 నాటికి 5 లక్షల మందికి శిక్షణ ఇవ్వాలన్న సంకల్పం ఉందని వివరించారు.

జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం 'స్వర్ణాంధ్ర 2047' లక్ష్యంతో 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను సాధించాలనే దిశగా కృషి చేస్తున్న దని తెలిపారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలోనే పొడవైన తీరరేఖ ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో సముద్ర రంగం ప్రధాన ప్రాధాన్యం పొందుతోందని అన్నారు. పోర్టు ఆధారిత తయారీ రంగాన్ని ప్రోత్సహించడం, నైపుణ్యవంతులైన మానవ వనరుల తయారీ అత్యవసరమని ఆయన సూచించారు.పోర్ట్స్ జాయింట్ సెక్రటరీ ఆర్. లక్ష్మణన్ వర్చువల్ ప్రసంగంలో కేంద్ర మంత్రి త్వశాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలసి నైపు ణ్యాభివృద్ధి అమలు చేస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం షిప్ బిల్డింగ్ క్లస్టర్లు అభివృద్ధి చేయడంలో ముందడుగు వేసిందని తెలిపారు.

కస్టమ్స్ ప్రిన్సిపల్ కమిషనర్ ఎన్. శ్రీధర్ మాట్లా డుతూ, విశాఖపట్నం పోర్టు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు త్వరలోనే ఫలితాలు ఇస్తాయని, ప్రత్యేకంగా పర్యావరణహిత పోర్టు గా మారుస్తాయని అభిప్రాయపడ్డా రు.పోర్ట్స్ కార్యదర్శి టి.కె. రామచంద్రన్ మాట్లాడుతూ, 'గ్రీన్ పోర్ట్ స్టార్టప్ ఇన్నోవేషన్ ఛాలెంజ్' ద్వారా పచ్చపోర్టు, పచ్చ నౌకల అభివృద్ధి, ప్లాస్టిక్%-% టు%-%ప్రొడక్ట్ ఆవిష్కరణలు, సర్క్యులర్ ఎకాన మీ, నౌకాశ్రయాల్లో పునరుత్పత్తి శక్తి వనరుల వినియోగం వంటి అంశాలను ప్రోత్సహిస్తున్నా మని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రోత్సా హకర నాయకత్వం కింద 'హార్బర్స్ ఫర్ గ్రోత్, హార్బర్స్ ఫర్ అడ్వాన్స్‌మెంట్' సిద్ధాంతం పోర్టు ల ఆధునీకరణకు మార్గదర్శకమని ఆయన ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో ఐఎంయూ, సిఇఎంఎస్‌తో పాటు పలు విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొన్నారు. నిపుణులతో చర్చల్లో విద్యార్థులు చురుకుగా పాల్గొని సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

అంతిమంగా ఐఆర్టీఎస్ అధికారి దుర్గేష్ కుమార్ దూబే ధన్యవాదాలు తెలిపారు.పోర్టు కార్యదర్శి టి. వేణుగోపాల్ ఈ సమాచారాన్ని మీడియాకు విడుదల చేశారు.

# వరద తగ్గేవరకు అప్రమత్తంగా ఉండాలి

- **డిఆర్వో కొత్త మాధవి**



**అమలాపురం. పెన్ పవర్ ఆగస్టు 22:**వరద ప్రభావం తగ్గే వరకు అప్రమత్తంగా ఉండాలని డిఆర్ఓ కొత్త మాధవి అధికారులను ఆదేశించారు. శుక్రవారం అమలాపురం నియోజవర్గం అల్లవరం మండలం స్థానిక మండల పరిధిలోని పల్లిపాలెం, బోడసకుర్రు గ్రామాల్లోని వరద ముంపు ప్రభావిత ప్రాంతాలలో పర్యటించి వరద ఎక్కువైతే సహాయక చర్యలు చేపట్టేందుకు అధికారులు సిద్ధం కావాలన్నారు.వరద తాజా పరిస్థితిపై స్థానిక అధికారులతో సమీక్షించారు.గోదావరి వరద ప్రభావం తగ్గే వరకు అధికారులు అంతా అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు.వరద తాజా పరిస్థితి,పై రెవిన్యూ విద్యుత్తు, వైద్య ఆరోగ్య శాఖ, ఫిషరీస్, ఐసిడియస్, తదితర శాఖల అధికారులతో చర్చించారు. 8, 9 నెలల గర్భిణీ స్త్రీలను సమీప పిహెచ్సీ, సిహెచ్సి లకు తరలిం చాలని, ఒక్క గర్భిణీ కూడా ఇంటి వద్ద ఉండకుండా మరొక సారి పరిశీలన చేసుకోవాలన్నారు. నివాస ప్రాంతాల్లో పర్యటించి బాధితులకు భరోసాను ఇచ్చారు. విద్యుత్తు సరఫరా నిత్యవ సరాలు సహాయక భద్రత చర్యల కొరకు సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు గోదావరి నదీ పరీవాహక ప్రాంతాలలోని లోతట్టు గ్రామ ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామాలలో సీజనల్ వ్యాధుల నియంత్రణ ఫీవర్ సర్వే ముమ్మరంగా సాగుతుందన్నారు.నదిలో ప్రయాణించడం, వరద నీటిలో ఈతకు వెళ్ళడం,చేపలు పట్టడం, స్నానాలకు వెళ్ళడం లాంటివి చేయరాదన్నారు సూచించారు. ముంపు బారినపడిన కాజువే లు, కాలువలు దాటే ప్రయత్నం చేయరాదని సూచించారు. ముంపు ప్రాంత వాసులకు రక్షిత మంచి నీటి సరఫరాలో సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఇప్ప టికే మూడు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను ఆయా నివాస ప్రాంతాల రేషన్ దుకా ణాలలో సిద్ధంగా ఉంచామన్నారు.పల్లి పాలెంలో రేషన్ డిపో ను సందర్శించి నిల్వలను పరిశీలించారు.వరద హెచ్చరికలకు అనుగుణంగా వరద పరిస్థితి పై స్థానిక బృందాలు సహాయక చ ర్యలు చేపడతాయన్నరు.ప్రజలు ఎవరికి ఎలాంటి సహాయం కావాలన్నా, స్థానిక అధికారుల దృష్టికి తీసుకువస్తే సత్వరమే స్పందించడం జరుగు తుందని ఆమె స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నరసింహారావు,అదనపు డి ఎం అండ్ హెచ్ ఓ సి హెచ్ వి భరత లక్ష్మి, వైద్యులు డాక్టర్ స్పందన స్థానిక అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సజావుగా జరిగిన పోలీస్ కానిస్టేబుల్స్ సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ ప్రక్రియ





**అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా**

**విశాఖపట్నం(కైలాసగిరి), పెన్ పవర్, ఆగస్టు 22 :** ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ ఇటీవల విడుదల చేసిన కానిస్టేబుల్ ఫలితాలలో సివిల్ మరియు ఏపీఎస్పీ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు విశాఖపట్నం, కైలాసగిరి పోలీస్ పెరేడ్ మైదానం నందు సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ ప్రక్రియ జిల్లా ఎస్పీ మేరకు అదనపు ఎస్పీలు ఎం.దేవప్రసాద్, ఎల్.మోహనరావు పర్యవేక్షణలో సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ ప్రక్రియ సజావుగా కొనసాగింది. మొత్తం 659 మంది అభ్యర్థులు ఈరోజు వెరిఫికేషన్ ప్రక్రియకు హాజరవ్వాల్సి ఉండగా 627 మంది అభ్యర్థులు ఈరోజు హాజరయ్యారు. మొత్తం 32 మంది అభ్యర్థులు ఈ సర్టిఫికెట్ వెరిఫికేషన్ కు హాజరు కాలేదు. ఈ 659 మంది అభ్యర్థుల్లో 70 మంది మహిళ అభ్యర్థులు ఉన్నారు. వీరిలో ఒకరు సర్టిఫికెట్ వెరిఫికేషన్ కి హాజరు కాలేదు. ఈ వెరిఫికేషన్ ప్రక్రియ కోసం కైలాసగిరి మైదానం నందు మొత్తం పది కౌంటర్లు ఏర్పాటు చేశారు. మహిళల కొరకు ప్రత్యేకంగా రెండు కౌంటర్లు ఏర్పాటు చేశారు. అభ్యర్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా త్రాగునీరు మరియు టాయిలెట్ వంటి అవసరమైన సదుపాయాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్. డి.ఎస్.పి. పి.నాగేశ్వరరావు, సోషల్ మీడియా మరియు సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ బి.వెంకట రావు, ఆర్.ఐ.లు మన్మధరావు, రామకృష్ణారావు, డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సిహెచ్.తిలక్ బాబు, ఐటి కోర్ ఎస్సై బి.సురేష్ బాబు, డిపిఓ సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# జీవీఎంసీ సర్వసభ్య సమావేశం







- **స్టీల్ ప్లాంట్ రక్షణకై ఏకమైందే కౌన్సిల్**
- **నగర మేయర్ పీలా శ్రీనివాసరావు**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్ ఆగస్టు 22. :** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ సర్వసభ్య (సాధారణ) సమావేశంలో పలు అంశాలకు సభ్యులు ఆమోదం తెలిపారని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని నూతన సమావేశ మందిరంలో పలువురు శాసనసభ్యులు, కార్పొరేటర్లతోపాటు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జీవీఎంసీ ఉన్నతాధికా రులు లతో కలిసి సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ప్రధాన అజెండాలోని 84 అంశాలు, 67 అంశాలతో టేబుల్ అజెండాల తో పాటు మొత్తం 151 అంశాలు పొందుపరిచగా, వాటిని సభ్యులు చర్చించి ప్రధాన అజెండాలోని మొదటి అంశంలో నాలుగు అంశాలపై చర్చ జరిగిందని, అలాగే 40, 41 అంశాలు వాయిదా వేయగా టేబుల్ అజెండాలోని అన్ని అంశాలకు సభ్య లు ఆమోదం తెలిపారని మేయర్ తెలిపారు. కౌన్సిల్ సమావేశం ప్రారంభంలోనే కార్పొరేటర్లు అందరూ స్టీల్ ప్లాంట్ పై చర్చ జరిపి స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తీర్మానం చేసి ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. అనంతరం మేయర్ జీరో అవర్ ప్రకటించగా సభ్యులు తమ వార్డులలోని పలు అంశాలతో పాటు అభివృద్ధి పనుల పై జీరో అవర్లో చర్చించగా, ఆయా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని సభ్యులకు మేయర్ తెలిపారు.

# ఆదర్శ హై స్కూల్లో స్కాలర్షిప్ టెస్ట్

## 120 మంది విద్యార్థులు టెస్ట్ కి హాజరు







**గంగవరం, పెన్ పవర్ ,ఆగస్టు 22:**తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం కొత్తపల్లి ఆదర్శ హై స్కూల్ లో శుక్రవారం జెసిఐ ఆధ్వర్యంలో హై స్కూల్ విద్యార్థులకు స్కాలర్షిప్ టెస్ట్ నిర్వహించారు. జె సి ఐ జోనల్ ప్రెసిడెంట్ ఆదర్శ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ డైరెక్టర్ జె ఎఫ్ ఎస్ సంతోష్ కుమార్, జే సి ఐ ఫస్ట్ లేడీ ఆదర్శ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ జాయింట్ సెక్రెటరీ జెఎఫ్పి ప్రవల్లిక ,జెసిఐ కాకినాడ ఆదర్శ డైమండ్స్ ప్రెసిడెంట్ వినిల్ ఆధ్వర్యంలో స్కాలర్షిప్ టెస్ట్ నిర్వహించారు. గత నెలలో నిర్వహించిన రిజిస్ట్రేషన్ లో 120 మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ తీసుకొనుగా వారికి శుక్రవారం మ్యాథ్స్ సైన్స్ జనరల్ నాలెడ్జి సంబంధించిన ప్రశ్నల తో టెస్ట్ నిర్వహించడం జరిగిందని ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ తెలిపారు. టెస్ట్ కు హాజరైన విద్యార్థులందరికీ ఆదర్శ కాలేజీ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపల్ డాక్టర్ త్రినాధరావు, కోఆర్డినేటర్ శ్రీనివాస్ సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ స్కాలర్షిప్ టెస్ట్ ను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకురాలు ప్రసన్నను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# జీవీఎంసీ కౌన్సిల్లో పదనిసలు




గాడితప్పిన కౌన్సిల్ సమావేశం
త్రాగి వచ్చిన వారు సమావేశం నుండి బయటకు పోండి
నేను చెప్పింది వినాలి నేను చెప్పిందే రూల్ అంటూ మేయర్ హుకుం,,,
మేయర్ కు తప్పని ఇంటిపోరు సహనం కోల్పోయిన మేయర్ పీలా శ్రీనివాస్
అన్ని తానై వ్యవహరించిన జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్లిఇది మేయర్ పీఠానికి అవమానంకాదా,,,
చేజారిన మేయర్ పరువు కౌన్సిల్ను రూల్ చేసిన కమిషనర్
కూటమి ప్రభుత్వంలో ఏమైనా సాధ్యమే అంటున్నా ప్రజలు




## వినాయక చవితి మండపాలకు పోలీస్ అనుమతులు తప్పనిసరి



**మండపేట. పెన్ పవర్ ఆగస్టు 22 :** వినాయక చవితి ఉత్సవాలు సందర్భంగా మండపాల ఏర్పాటుకు సంబంధిత నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్ అనుమతులు తీసుకోవాలని రామచంద్రపురం డీఎస్పీ రఘువీర్ విజ్ఞప్తి చేశారు. మండపాల ఏర్పాటుకు ఎటువంటి ఫీజులు చెల్లించాల్సిన అవసరం లేదని, కేవలం అనుమతులు పొందితే సరిపోతుందన్నారు.

ఆన్‌లైన్ ద్వారా సులభంగా దరఖాస్తు చేసుకునే సౌకర్యం కల్పించామని డీఎస్పీ వివరించారు. సింగిల్ విండో విధానం ద్వారా వేగంగా అనుమతులు మంజూరు చేస్తామని చెప్పారు. వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించాలనుకునే కమిటీ సభ్యులు %స్త్రుఖఅవంష్ట్రబ్ఖిజ.అవ్% వెబ్‌సైట్ ద్వారా కొత్త దరఖాస్తు క్లిక్ చేసి, మొబైల్ నంబర్ నమోదు చేసి ఓటీపీ వెరిఫికేషన్ పూర్తి చేయాలని సూచించారు. దరఖాస్తులో నిర్వాహకుల పేరు, మొబైల్ నంబర్, ఇమెయిల్, చిరునామా, అసోసియేషన్, కమిటీ సభ్యుల వివరాలు, వారి ఫోన్ నంబర్లు నమోదు చేయాల్సి ఉంటుందని చెప్పారు. అలాగే మండపం స్థలం, విగ్రహం ఎత్తు, మండపం ఎత్తు, నిమజ్జనం తేదీ, ఉపయోగించే వాహనాలు తదితర వివరాలు పొందుపరచాలని తెలిపారు. దరఖాస్తు అనంతరం సంబంధిత ప్రాంగణాన్ని పోలీసులు పరిశీలించి అనుమతులు మంజూరు చేస్తారని డీఎస్పీ రఘువీర్ తెలిపారు. వినాయక చవితి ఉత్సవాలను శాంతియుతంగా, ఎటువంటి అల్లర్లు, ఘర్షణలకు తావులేకుండా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

## మునిగినది అమరావతి కాదు వైసీపీ పార్టీ భవిష్యత్.



**మండపేట.పెన్ పవర్.ఆగస్టు 22** :చంద్రబాబు విజనరి తో రాజధాని అమరావతి నిర్మాణం తో రాష్ట్ర యువతకు భవిషత్తు.
సల్మాన్ హుస్సేన్
తెలుగుదేశం రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి.
టీడీపీ కార్యాలయం మండపేట:
జగన్ సొంత అడ్డ పులివెందులలో ఇటి వల్ల జరిగిన ఎన్నికలలో వైస్సార్ పార్టీ డిపాజిట్ రాక పార్టీ పరిస్థితి అయోమయం లో పడింది. భారత్ దేశ రాజకీయ పండితుల చూపు చంద్రబాబు అమోఘమైన సుపరిపాలన చూసి ఆశ్చరయ్య పోతున్న సమయం లో ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు అమ్మలు సూపర్ సిక్స్ పథకాలు అమలు సూపర్ హిట్ గా ప్రజలలోకి వెళ్లడంతో చటికిలప డిన వైస్సార్ శ్రేణులు. రాబోయే రోజులలో వైస్సార్ పార్టీ మునిగిపోయే నావలా గల్లంతు అవడం ఖాయం.
మునిగింది పార్టీ పరువు పులివెందుల లో అయితే రాజధాని అమరావతి ములగింది అని మతి బర్మించి గగ్గోలు పెడుతున్న వైసీపీ అధిష్టానం.

ఫేక్ ప్రచారలకు అడ్డా గా మారిన వైస్సార్ పార్టీవారి కి సమాజం మీద గౌరవం, రాష్టం మీద ప్రేమ అభిమానం ఏకోసన కనబడడంలేదు,వైస్సార్ పార్టీ కుటిల రాజకీయా క్రీడ కు రాష్ట్ర భవిష్యత్, భవితరాల భవిషత్తు సర్వనాసననీకె జగన్ కంకణం కట్టు కున్నాట్లు కనబడుతుంది.
ఆందుకే సైకో 5 సం "పరిపాలన లో వరదల సమయములో అతి వేగముగా ప్రవహించే వరద నీటి లో 2 భారీ పడవలను నీటీ ప్రవాహ%శీ%లో వదిలి విజయవాడ కృష్ణ బ్యారేజ్ డి కొట్టి బ్యారేజ్ను డేమేజ్ చేసి రాజధాని అమరావతి ములిగిపోతే చంద్రబాబు పరిపాలన విజయవంతం కా కుండ చంద్రబాబు పరిపాలన మీద బుర్రద చల్లి అప్రరిస్ట పాలు చేయవచ్చని సైకో జగన్ పన్నీన పన్నాగము వికటించి%శీ%దీ.శాసనసభ ఎన్నికలలో అతి ఘోరం గా ప్రజలు ఓడించిన తన సైకో పిచ్చి చేష్టలతో మరల ప్రజలను తప్పు దోవ పట్టిడి%శీ%చడానికి పెయిడ్ మీడియా మాధ్యమల ద్వార్రా రాజధాని అమరావతి మునిగింది అంటుఫేక్ ప్రచారంనికి తెరలేపుటున్నరు.
ఎక్కడో పాకిస్తాన్ దేశంలో వరద నీటిలో ములిగిన ప్రాంతాలను రాజధాని అమరావతి లోనే ఆ మునిగిన చెరువులు ఉన్నట్లు చూపించడం వాళ్ల సైకో మైండ్ గేమ్ కు పరాకాష్ట.సాధారణముగా కురిసే వర్షలకు వర్షం నీరు పంటభూ ములలో ఉండడం సహజం.
జగన్ మీడియా మాధ్యమాలలో వచ్చిన వార్తలు నిజమే అయితే రాజధాని అమరావతి లో ఉన్న తాడేపల్లి ప్యాలస్ ను ముంపు ప్రాంతాము లో ఎందుకు జగన్ నిర్మాణం చేసుకున్నాట్లు
ఈ 5 సం"మునిగిన నీటిలో నుండే పరిపాలన చేస్తూ తన శాడిస్ట్ బ్యాచ్ తో రాజధాని అమరావతి నుండీ జగన్ సైకో బ్యాచ్ మర్రపడవలపై తిరుగుతూ పరిపాలన సాగించరా ?
ఇకనైనా రాష్ట్రప్రజల కోసం
మనుషూలు గా మార్పు చెంది భావి తరాల భవిషత్తు కోసం రాష్ట్ర ప్రజలు కోసం పనిచెయలి, మీ మైండ్ గేమ్సేకు బోర్లా పడే అమాయక ప్రజలు ఎవరు లేరని, ఇకనైనా వైసీపీ పార్టీ తమ తప్పులు తెలుసుకొని మెలగలని మర్రో సారి ప్రజా అగ్రహ%శీ% చవి చూడవలసి ఉంటదని తెలియజ్ స్తూన్నాను.

## మునిగిపోయేది కూటమి ప్రభుత్వం.

కౌన్సిలర్ మందపల్లి రవికుమార్.



**మండపేట. పెన్ పవర్ ఆగస్ట్ 22** :త్వరలో మునిగి పోయేది కూటమి ప్రభుత్వం అని మండపేట 8వ వార్డు కౌన్సిలర్ మందపల్లి రవికుమార్ అన్నారు. టీడీపీ నాయకులు సల్మాన్ హుస్సేన్ తన ద్వంద వైఖరి, మేకపోతు గాంభీర్యం ప్రదర్శించకుండా ఉంటే మంచిదని హెచ్చరించారు. నిజానికి మునిగిపో యేది కూటమి ప్రభుత్వమే అన్నారు. ఇటీవల సాక్ష్యాత్తు సల్మాన్ నోటితోనే తమ పార్టీ వైఫల్యాలను బయటపెట్టారన్నారు. అర్హులకు పింఛన్లు తీసేయడం మంచిది కాదని ఏడ్చి గగ్గోలు పెట్టారన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తారన్నారు. వాళ్ళు ఏమైనా అమాయకులు అనుకుంటున్నారా అని ప్రశ్నించారు. ప్రజలు తెలివైన వాళ్ళనీ వారికి అన్నీ తెలుసన్నారు. వారి పార్టీ వైఫల్యాలను వారే బయటపెట్టినందుకు అభినందిస్తున్నాననీ పేర్కొన్నారు. ఆయన చెప్పింది అక్షరాల నిజమన్నారు. వారి పార్టీ అర్హులకు అన్యాయం చేస్తూ తూతూ మంత్రంగా పథకాలు అమలు చేస్తూ లేని గొప్పలు చెప్పుకుంటుందనీ విమర్శించారు. ఒకప్పుడు షరతులు లేని పథకాలు అమలు చేస్తాం అన్నారనీ నేడు ప్రతి పథకంలోనూ ఏరివేత పెట్టీ తీవ్ర అన్యాయం చేస్తున్నారనీ విమర్శించారు. ఇందుకు వారి ప్రకటనలే సాక్ష్యమన్నారు. ఆయన ప్రకటనతో అయినా కూటమి నేతలు అందరూ సిగ్గు తెచ్చుకోవాలని కోరారు. రాబోయే రోజుల్లో ప్రజలు వైసిపి కే పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని తెలుసుకోవాలనీ హితవు పలికారు.

## వాడపల్లిలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు - పోటెత్తిన మహిళా భక్తులు




**ఆత్రేయపురం పెన్ పవర్ ఆగస్టు 22**:డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రావణమాసం పురస్కరించుకుని శుక్రవారం ఉదయం విశేషంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించబడ్డాయి. వందలాది మహిళా భక్తులు తరలివచ్చి భక్తిశ్రద్ధలతో వ్రతపూజల్లో పాల్గొన్నారు.
వ్రతంలో పాల్గొన్న మహిళలకు దేవస్థానం వారు వరలక్ష్మి రూపును అందజేశారు. భక్తులకు ప్రసాదంగా పులిహోర, లడ్డు వితరణ చేశారు. ఉదయం స్వామివారికి అష్టోత్తర పూజ, శ్రీ లక్ష్మీ సహిత వెంకటేశ్వర హోమం నిర్వహించగా, అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.
ఈ కార్యక్రమాన్ని దేవస్థానం డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు స్వయంగా పర్యవేక్షించారు. పూజా కార్యక్రమం అనంతరం ఏడు వారాల వెంకన్న స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## గాజుల అలంకరణతో శ్రీ సుబ్బాలమ్మ అమ్మవారి దర్శనం



**అమలాపురం. పెన్ పవర్ ఆగస్టు 2:** శ్రావణ మాసం చివరి శుక్రవారం కావడంతో భక్తులు పట్టణంలోని శ్రీ సుబ్బాలమ్మ అమ్మవారిని అధిక సంఖ్యలో దర్శించుకు న్నారు..శ్రీ సుబ్బాలమ్మ నూకాలమ్మ రాజ్యలక్ష్మి ఆలయ అభివృద్ధి కమిటీ, కార్యనిర్వహణ అధికారి ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు..అనంతరం భక్తులకు ప్రసాదం వితరణ నిర్వహించారు.

## అందరివాడు మెగాస్టార్ చిరంజీవి

- ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు



**అమలాపురం. పెన్ పవర్ ఆగస్టు 22:**కోట్లాదిమంది అభిమానుల హృదయాలను తన విలక్షణమైన నటనతో గెలుచుకున్న మెగాస్టార్ చిరంజీవి అందరివాడని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పేర్కొన్నారు. తెర మీదే కాదు తెర వెనక కూడా ఎన్నెన్నో సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు విశేషమైన సేవలు అందిస్తున్న రియల్ హీరో పద్మవిభూషణ్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా అమలాపురం గడియారస్తంభం వద్ద మెగాభిమానులు ఏర్పాటు చేసిన పుట్టినరోజు వేడుకలలో పాల్గొని ఆయన మాట్లాడారు.మెగా అభిమానుల సమక్షంలో ఆయన కేక్ కట్ చేశారు.కార్యక్రమంలో ఆముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు,నామన రాంబాబు,చిరంజీవి ఫాన్స్ అధ్యక్షులు నల్లా చిట్టిబాబు, యేడిద శ్రీను,నల్లా రాంబాబు, జనసేన నాయకులు కల్వకొలను తాతాజీ,నల్లా శ్రీధర్,మార్కెట్ కమిటీ చైర్మన్ అధికారి జయవెంకటలక్ష్మి బాబ్జీ,మాజీ జడ్పిటిసి దేశంశెట్టి లక్ష్మీనారాయణ,మెట్ల సత్య,ఇసుకపట్ల రఘుబాబు, అకేటి పెద్ద,బొర్రా వెంకటేశ్వరరావు,ఆకుల బుజ్జి,కంచిపల్లి అబ్బులు, దున్నాల దుర్గా,పిండి రాజా,ఆశెట్టి ఆదిబాబు,నల్లా మల్లిబాబు, కొప్పుల నాగ మానస,పేరూరి విజయలక్ష్మి చిరంజీవి యువత, అభిమానులు పాల్గొన్నారు.

# హాస్పిటల్లో చేరిన అంబానీ తల్లి కోకిలాబెన్.. పరిస్థితి విషమం!



**పెన్ పవర్ డెస్క్:** రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ అయినటువంటి ముఖేష్ అంబానీ తల్లి కోకిలాబెన్ అంబానీ ఆరోగ్య పరిస్థితి చాలా విషమంగా ఉంది అంటూ జాతీయ మీడియా ఛానల్స్ లో వార్తలు వినిపిస్తున్నాయి.. మరి ఇంతకీ ముకేశ్ అంబానీ తల్లి కోకిలాబెన్ కి ఏమైంది..? ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి వస్తున్న వార్తల్లో ఉన్న నిజమెంత? అనేది ఇప్పుడు తెలుసుకుందాం..

**విషమంగా అంబానీ తల్లి ఆరోగ్యం..**

దిగ్గజ పారిశ్రామికవేత్తగా.. రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేతగా..దేశంలోనే కాదు ప్రపంచంలోనే ఎన్నో పేరు ప్రఖ్యాతలు గాంచిన ముకేశ్ అంబానీ అంటే తెలియని వారు ఉండరు.. దేశంలో అత్యంత సంపన్నుడిగా పేరు తెచ్చుకున్న అంబానీ కి సంబంధించి ఏ విషయమైనా సరే క్షణాల్లో చాలా వైరల్ గా మారుతుంది. అయితే అలాంటి ముకేశ్ అంబానీ తల్లి గురించి తాజాగా ఒక సంచలన విషయం వెలుగు లోకి వచ్చింది. అదేంటంటే..ముఖేష్ అంబానీ తల్లి కోకిలాబెన్ అంబానీ గారి ఆరోగ్య పరిస్థితి చాలా విషమంగా ఉందని, జాతీయ మీడియా ఛానల్స్ లో గత కొద్ది గంటల నుండి వార్తలు వినిపిస్తున్నాయి.

**91 ఏళ్ల వయసులో హాస్పిటల్లో చేరిన కోకిలాబెన్..**

91 ఏళ్ల వయసు ఉన్న ముఖేష్ అంబానీ తల్లి కోకిలాబెన్ వృద్ధాప్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నట్టు తెలుస్తోంది. దాంతో కోకిలాబెన్ ని వెంటనే ముంబైలోని %ఎచ్% రిలయన్స్ హాస్పిటల్ కి శుక్రవారం ఉదయం తీసుకువెళ్లినట్టు తెలుస్తోంది. కోకిలాబెన్ ని ప్రత్యేకమైన హెలికాప్టర్ ద్వారా హాస్పిటల్ కి తీసుకు వెళ్లినట్టు జాతీయ మీడియాలో వార్తలు వినిపిస్తున్నాయి. అయితే కోకిలాబెన్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది అనే విషయం తెలియడంతోనే అంబానీ కుటుంబ సభ్యులందరూ హుటాహుటిన ముంబైలోని రిలయన్స్ హాస్పిటల్ కి వెళ్తున్న వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. ఇప్పటికే ముకేశ్ అంబానీ ఫ్యామిలీ మొత్తం టైట్ సెక్యూరిటీతో హెచ్ ఎన్ హాస్పిటల్ కి చేరుకున్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి.అలాగే ముకేశ్ అంబానీ సోదరుడు అనిల్ అంబానీ కూడా ఆయన భార్యతో కలిసి హెచ్ ఎన్ హాస్పిటల్ కి వెళ్లారు..

**ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందంటే?**

అయితే ఉదయం నుండి కోకిలాబెన్ ఆరోగ్య పరిస్థితి విషమంగానే ఉన్నట్టు జాతీయ మీడియాలో వార్తలు వినిపిస్తున్నప్పటికీ ఇప్పటివరకు ముకేశ్ అంబానీ ఫ్యామిలీ నుండి ఎలాంటి అధికారిక ప్రకటన కూడా రాలేదు. అలాగే కోకిలాబెన్ ని జాయిన్ చేసిన హెచ్ఎన్ హాస్పిటల్ నుండి కూడా డాక్టర్లు ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి ఎలాంటి సమాచారం కూడా ఇవ్వలేదు.. ప్రస్తుతం కోకిలాబెన్ ఆరోగ్య పరిస్థితి విషమంగానే ఉన్నట్టు తెలుస్తోంది. సీనియర్ డాక్టర్ ల పర్యవేక్షణలో కోకిలాబెన్ కి ట్రీట్మెంట్ అందిస్తున్నట్టు సమాచారం.

# సీరియస్-చర్యలు తప్పవ్-ఆగ్రహం: ఇంతేగా ..!




**హైదరాబాద్ పెన్ పవర్:** ఇవీ.. తప్పులు చేస్తున్న తమ్ముళ్లకు సంబం ధించి టీడీపీలో జరుగుతున్న చర్చ. అంతేకాదు.. అనుకూ ల మీడియాలో పెద్ద ఎత్తున వస్తున్న వార్తల సారాంశం కూడా. కానీ.. ఎక్కడా చర్యలు తీసుకుంటున్న పరిస్థితి కనిపించడం లేదు. దీంతో తప్పులు చేసిన వారు లైట్ తీసుకుంటున్నారు. మిగిలిన వారు కూడా వీటినే ఆదర్శంగా తీసుకుంటున్నారు. దీంతో ఎక్కడా తమ్ముళ్లకు చెక్ పడడం లేదన్నది తెలిసిందే.

తాజాగా శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డారాజశేఖర్ వ్యవహారం వెలుగు చూసిన తర్వాత.. ఎక్కువ మంది చెప్పిన మాట ఏంటంటే.. "బాబుగారు.. అలా అంటారు అంతే!. ఏం చేస్తారు. ఎవరిని వదులుకుంటారు?" అనే. మెజారిటీ నాయకుల్లో ఇదే తరహా పరిస్థితి నెలకొంది. అయితే.. చంద్రబాబు సీరియస్ అవుతున్నా.. చర్య లు తీసుకోకపోవడానికి రెండు కారణాలు ఉన్నాయి. వారే తెలుసుకుంటారు అనే ఆలోచనతో పాటు.. అందరూ పెద్ద వాళ్లే అనే ఆలోచన. ఈ రెండు కారణాలతో ఆయన దూకుడుగా నిర్ణయాలు తీసుకోలేక పోతున్నారున్నది వాస్తవం.కానీ, అవకాశం ఇచ్చారన్న కారణంగా.. నాయకులను చంద్రబాబు వెనుకేసుకు వస్తున్నట్టు కాదు. గతంలో వైసీపీ నేతలు తప్పు చేస్తే.. వెనుకేసుకువచ్చిన పరిస్థితి ఉంది. అప్పటి ఎంపీ గోరంట్ల మాధవ్ తప్పు చేస్తే.. ఆయనను ఉపేక్షించారు. ఎమ్మెల్సీ అనంతబాబు తప్పు చేస్తే.. కనీసం పార్టీ నుంచి సస్పెండ్ చేయడానికి కూడా వారాల తరబడి సమయం తీసుకున్నారు. పన్నెత్తు హెచ్చరిక కూడా చేయలేదు. కానీ, అలా కాకుండా.. చంద్రబాబు ఎప్పటికప్పుడు హెచ్చరిస్తున్నారు. మారాలని కోరుతున్నారు.ఈ సున్నిత విషయాన్ని చంద్రబాబు ఆలోచనను అర్థం చేసుకోలేక పోతున్న తమ్ముళ్లు.. "తప్పులు చేసిన వారిని ఏం చేశారు? మేం చేస్తే మాత్రం తప్పేముంది?" అనే ధోరణిలో వ్యవహరిస్తున్నారు. ఈ పరిణామ మే వారికి ఆయుధంగా కూడా మారుతోంది. కానీ, ఇది ఎంత వరకు సమంజసం? అనేది ప్రశ్న. హెచ్చరిక లు, నివేదికలు అని కోరుతున్నారంటే.. ఎమ్మెల్యేల స్థాయికి ఇవి కొరడా ఝుళిపించినట్టే. కానీ, అర్థం చేసుకునే వారు మాత్రం కొరవడుతున్నారు. ఇలానే కొనసాగితే.. వారికి వచ్చే ఎన్నికల నాటికి కష్టాలు ఖాయం అంటున్నారు సీనియర్లు.

# బాబు -బాబో - బాబోయ్ .. !

**హైదరాబాద్ పెన్ పవర్:** సీఎం చంద్రబాబు తీసుకుంటున్న నిర్ణయాలు.. మంచివే అయినా.. తమ్ముళ్లలో గుబులు రేపుతున్నాయి. నేరుగా చంద్రబాబు వారిని ఏమీ అనకపోయినా.. ఇటు సోషల్ మీడియాలోను.. అటు ప్రధాన మీడియాలో ను పెద్ద ఎత్తున వస్తున్న విశ్లేషణలు, వార్తలు.. నాయకులను ఉక్కిరి బిక్కిరికి గురి చేస్తున్నాయి. దీనికి ప్రధాన ఉదాహరణ పీ-4. ఈ కార్యక్రమం కింద ధనవంతులైన వారు పేదలను దత్తత తీసుకోవాలని చంద్రబాబు చెబుతున్నారు. తాను స్వయంగా 250 కుటుంబాలను దత్తత తీసుకున్నానని పదే పదే చెబుతున్నారు. తీసుకున్నారు కూడా.అయితే.. ఈ పరిణామం.. స్థానికంగా ఎమ్మెల్యేలు, ఎంపీలపైనా ప్రభావం చూపుతోంది. జిల్లాల వారీగా ఉన్న నాయకులపై వార్తలు వచ్చేలా సోషల్ మీడియాలో కామెంట్లు వచ్చేలా కూడా చేస్తోంది. ఇది ఇబ్బందిగా మారింది. ప్రస్తుతం టీడీపీలో 70 శాతం మంది ఎమ్మెల్యేలు, 90 శాతంమంది ఎంపీలు అత్యంత ధనవంతులు. గుంటూరు ఎంపీ దేశంలోనే అత్యంత ధనవంతుడైన ఎంపీగా ఉన్నారన్నది తెలిసిందే. వీరంతా కూడా పీ-4లో ఎందుకు భాగస్వామ్యం కావడం లేదన్నది ప్రస్తుతం జరుగుతున్న చర్చ.అయితే.. వారు మాత్రం అనేక కోణాల్లో ఆలోచన చేస్తున్నారు. పేదరికాన్ని రూపు మాపడం మంచిదే అయినా.. అది సాధ్యం కాదన్నది నిశ్చితాభిప్రాయం. పైగా.. రాజకీయాల్లో ఉన్న నాయకులు చేయలేమని.. చెబుతున్నారు.అలాగని వారిపై వస్తున్న వార్తలను, సోషల్ మీడియా కామెంట్లను మాత్రం వారు ఆపలేక పోతున్నారు. ఈ పరిణామమే .. ఇబ్బందిగా మారింది. దీంతో చంద్రబాబు సంకల్పంపై కొందరు అంతర్గత చర్చల్లో బాబోయ్ అనేస్తున్నారు. వాస్తవానికి చంద్రబాబు ఎవరినీ ఒత్తిడి చేయడం లేదు.పైగా పీ-4లో మార్గదర్శకులుగా చేరేవారు తమ ఇష్టానుసారంగా చేరొచ్చని కూడా ఇటీవల తేల్చి చెప్పారు. ఈ విషయంలో చంద్రబాబు క్లారిటీతోనే ఉన్నారు. అయినప్పటికీ.. ఎంపీలు, ఎమ్మెల్యేలపై మాత్రం ఒత్తిడి పెరుగుతోంది. ఈ క్రమంలో తాజాగా ఒకరిద్దరు ఎంపీలు.. పీ-4లో నేరుగా తాము జోక్యం చేసుకోకుండా. కొంత మేరకు ఫండ్ ఇస్తామని.. పీ-4 ఫండ్ ఏర్పాటు చేయాలని చంద్రబాబు కు సూచనలు చేశారు. ఇది కూడా మంచిదే. సమాజంలో అందరూ నేరుగా దత్తత తీసుకోకపోయినా.. ఫండ్ ఇచ్చేందుకు రెడీగా ఉంటారు. మరి దీనిని సాకారం చేస్తే.. చంద్రబాబు ఆశయం పరుగులు పెట్టే అవకాశం ఉంటుంది.

# మెగాస్టారే కాదు..మద్రాసు పుట్టిందీ ఈరోజే..హైదరాబాద్ కంటే చిన్నదే



**హైదరాబాద్ పెన్ పవర్:** మదరాసీ.. ఈ పదం ఒకప్పుడు దక్షిణ భారతదేశానికి ప్రతీక..! తమిళనాడు, ఏపీ, తెలంగాణ, కర్ణాటక, కేరళ ఎక్కడివారైనా సరే.. ఢిల్లీ వెళ్తే మదరాసీ అనే అనేవారట..! అలాంటి నగరం కాలక్రమేణా చెన్నపట్టణం నుంచి చెన్నైగా మారింది... 30 ఏళ్ల కిందట మద్రాస్ పేరు చెన్నైగా మార్చినప్పుడు అందరూ కాస్త పలికేందుకు ఇబ్బంది పడ్డారు. ఇప్పుడు మాత్రం అలవాటు పడ్డారు.ఆగస్టు 22ను టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజుగా అందరూ చూస్తారు... కానీ, ఈ రోజు మద్రాస్ పుట్టిన రోజు...! అఫ్ కోర్స్.. మెగాస్టార్ చిరంజీవి నటుడిగా పుట్టింది మద్రాస్ లోనే అనుకోండి. అందుకే ఏటా ఈ రోజున మద్రాస్ డే వేడుకలు నిర్వహిస్తుంటారు. ఈ సంప్రదాయం కూడా ఎప్పటినుంచో రాలేదు.. 2004 నుంచి మొదలైంది.

**ఇలా పుట్టింది మద్రాస్....**

బ్రిటిషర్లు మన దేశానికి వచ్చి ఈస్ట్ ఇండియా కంపెనీ పేరిట వ్యాపార కార్యకలాపాలు నిర్వహించసాగారు. అలాంటి సమయంలో 1639 ఆగస్టు 22న అప్పటి రాజు నుంచి కొంత భూమిని కొని సెయింట్ జార్జ్ కోటను నిర్మించారు. అలా దానిచుట్టూ స్థానికులు, బ్రిటిషర్లూ నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. చివరకు అదే పెద్ద మద్రాస్ గా ఎదిగింది. ఆగస్టు 29న ఈస్ట్ ఇండియా కంపెనీ భూమిని కొనుగోలు చేసింది కాబట్టి.. ఆ రోజును మద్రాస్ డే అంటూ 1939లో నిర్ణయించారు. కానీ, తర్వాత ఎవరూ పట్టించుకోలేదు.

**2004 నుంచి మొదలుపెట్టి...**

మద్రాస్ చారిత్రక నేపథ్యం, కల్చర్ ను కాపాడే ఉద్దేశంతో మైలాపోర్ టైమ్స్ పేపర్ ఎడిటర్ విన్సెంట్ డిసౌజా, ప్రెస్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇండియా ఎడిటర్ శశినాయర్, చరిత్రకారుడు ముత్తయ్య చొరవ చూపడంతో 2004 నుంచి క్రమం తప్పకుండా మద్రాస్ డేను నిర్వహిస్తున్నారు. అలా ఆగస్టు 22న నగరం చరిత్రను వివరిస్తూ, సదస్సులు, మారథాన్ పరుగు నిర్వహిస్తుంటారు. చారిత్ర కట్టడాలు, పర్యాటక ప్రదేశాల ప్రాముఖ్యతను వివరించేలా ఎగ్జిబిషన్లు, స్టాల్స్ ఏర్పాటు చేస్తుంటారు.

**సినీ నగరి.. ఆటోమొబైల్ రాజధాని..**

ఓ 25 ఏళ్ల కిందటి వరకు దేశంలోని నాలుగు ప్రధాన నగరాల్లో ఉష్ణోగ్రతలు అంటూ ఢిల్లీ, ముంబై, కోల్ కతాలతో పాటు చెన్నై పేరు చెప్పేవారు. అంటే, అప్పటికే చెన్నై దేశంలోని పెద్ద నగరాల్లో ఒకటిగా మారిందిన్నమాట. ఇక అమెరికాలో ఆటోమొబైల్ కు పేరుగాంచిన నిడెట్రాయిట్ తో చెన్నైను పోలుస్తారు. చెన్నై పారిశ్రామిక ప్రగతిని సూచించేలా ఇలా పిలుస్తారు. ఇక మరీ ఆసక్తికరం ఏమంటే.. 30 ఏళ్ల కిందటి వరకు చెన్నై (మద్రాస్) దక్షిణ భారత సినీ పరిశ్రమలు (తమిళ, కన్నడ, తెలుగు, మలయాళం) అన్నింటికీ కేంద్రం. ఆ తర్వాత ఒక్కోటి తమ సొంత రాష్ట్రాలకు వెళ్లిపోయాయి. అంటే.. ఒకప్పుడు విశ్వవిఖ్యాత నట సార్వభౌమ ఎన్టీఆర్ నుంచి కన్నడ కంఠీరవ రాజ్ కుమార్, తమిళ తెరవేల్పు ఎంజీఆర్ అందరూ చెన్నైలోనే ఉండేవారన్నమాట.

**మద్రాస్ కొరియర్... హైదరాబాద్ కంటే చిన్నదే..**

1996లో డీఎంకే ప్రభుత్వం మద్రాస్ పేరును చెన్నైగా మార్చింది. 'మద్రాస్ కొరియర్' అనేది ప్రపంచంలోనే రెండో అతి ప్రాచీన ఆంగ్ల పత్రిక. దీన్ని 1785లో ప్రారంభించారు. ఇప్పటికీ నడుస్తోంది.

ఇక మద్రాస్ పుట్టింది 1639లో అనుకుంటే దాని వయసు 386 ఏళ్లు. అంటే మన హైదరాబాద్ కంటే మద్రాస్ చిన్నదే అనుకోవాలి. ఎందుకంటే.. హైదరాబాద్ కు 1591లో మొహమ్మద్ కులీ కుతుబ్ సా చేతుల మీదుగా పునాదిరాయి పడింది. ఈ లెక్కన చూస్తే హైదరాబాద్ కంటే చెన్నై దాదాపు 50 ఏళ్లు చిన్నది. కానీ, హైదరాబాద్ కంటే ముందే పెద్ద నగరంగా ఎదిగింది. బహుశా సముద్రం తీరం ఉండడమే కారణం కావొచ్చేమో..?

# నవారో.. ట్రంప్ వాణిజ్య యుద్ధ వ్యూహకర్త.. భారత్ పాలిట విలన్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియా టారిఫ్‌ల మహారాజ్.. మనకు వస్తువులు అమ్మి.. ఆ డబ్బుతో రష్యా నుంచి చమురు కొని ఉక్రెయిన్ యుద్ధానికి పరోక్షంగా సహకరిస్తోంది.. ఈ మాటలు అన్నది ఏ శత్రు దేశం నాయకుడో కాదు..! సాక్షాత్తు అగ్ర రాజ్యం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నకు వాణిజ్య సలహాదారు. అసలు రెండు దేశాల మధ్య టారిఫ్‌ల వార్ కు ఆయనే సూత్రధారి అనడంలో సందేహం లేదు. ట్రంప్ విధించిన 50 శాతం టారిఫ్ ల అమలు ఈ నెల 27 నుంచి కాకుండా మరికొన్ని రోజులు వాయిదా పడుతుందని ఏమూలనో ఉన్న ఆశలను కూడా చిదిమేస్తున్నారు.

**ట్రంప్ ను ముంచే సలహాదారు....!**

అమెరికా అధ్యక్ష భవనం వైట్ హౌస్ సలహాదారు నవారో గురించి టెస్లా అధినేత మస్క్ ను అడిగితే బాగా చెబుతారు. అతడిని మూరు?డు అని కూడా అంటారు. ఇప్పుడ ఈ నవారోనే భారత్-అమెరికా సంబంధాలపై పెట్రోల్ చల్లుతున్నారు. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడాన్ని తప్పుబడుతున్నారు. ప్లాన్ ప్రకారం రష్యా నుంచి చమురు కొంటూ భారత్ లాభపడుతోందని నిందిస్తున్నారు. భారత్ టారిఫ్ లు అధికం అని.. రష్యా చమురుతో ఆ దేశ రిఫైనరీలు అధిక లాభాలు గడిస్తున్నాయని ఆరోపించారు. అసలు భారత్ కు రష్యా చమురు అవసరం లేదని అంటున్నారు. రష్యా పట్ల ఆ దేశం వైఖరి మార్చుకోవాలని సూచిస్తున్నారు.

**సంబంధాలను దెబ్బతీసేలా...**

భారత్-అమెరికా సంబంధాలు గత మూడు దశాబ్దాలుగా బలపడుతున్నాయి. వాటిని నవారో తన వివాదాస్పద ప్రకటనల ద్వారా విచ్ఛిన్నం చేస్తున్నారనే అభిప్రాయం నెలకొంది. అయితే, ట్రంప్ ఇచ్చిన స్వేచ్ఛ నవారోకు పట్ట పగ్గాలు లేకుండా చేస్తోంది. 75 ఏళ్ల నవారో ట్రంప్ తొలిసారి అధ్యక్షుడు అయినప్పుడు కూడా వాణిజ్య సలహాదారుగా ఉన్నారు. అయితే, ఆయన పవర్తన ట్రంప్ సొంత పార్టీ రిపబ్లికన్లకే నచ్చడం లేదు. ఒకప్పటి డెమోక్రాట్ అయిన నవారో.. వియత్నాంపై అమెరికా సాగించిన యుద్ధాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. కాలిఫోర్నియాలో ఉద్యమాలు చేశారు. ప్రఖ్యాత హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో ఎకనామిక్స్ లో పీహెచ్డీ చేసిన నవారోకు ఎన్నికల్లో గెలిచిన చరిత్ర లేదు.

**మస్క్ నే వెళ్లగొట్టిన మొనగాడు...**

-1990ల్లో జాతీయవాదిగా మారిన నవారో... స్వేచ్ఛా వాణిజ్యాన్ని వ్యతిరేకిస్తూ, రక్షణాత్మక వాణిజ్య విధానాలను సమర్థించడం చేశారు. ట్రంప్ రెండోసారి అధ్యక్షుడు అయ్యాక కూడా వాణిజ్య సలహాదారుగా నియమితులైన నవారో... ఎలాన్ మస్క్ ను ట్రంప్ నకు దూరం చేశారు. వస్తూనే అల్యూమినియం దిగుమతులపై 25శాతం సుంకం విధించడంలో కీలక పాత్ర పోషించారు. విదేశాల్లో తయారైన విడిభాగాలతో అమెరికాలో కార్లు తయారు చేస్తారని మస్క్ ను నిందించి.. ఆయనను కార్ అసెంబ్లర్ అంటూ దూషించారు.

-భారత్ పై టారిఫ్ ల విషయంలో ట్రంప్ ను రెచ్చగొడుతున్నది నవారోనే అని అభిప్రాయం. లిలిరష్యా-ఉక్రెయిన్ యుద్ధం ఆగితే ట్రంప్ నకు నోబెల్ శాంతి బహుమతి వస్తుంది. అది జరగాలంటే.. ఒత్తిడి పెంచేలా రష్యా నుంచి భారత్ చమురు కొనకూడదులిలి అనేది నవారో విచిత్ర ప్రతిపాదన.

-2020లో ట్రంప్ రెండోసారి అధ్యక్ష ఎన్నికకు పోటీ చేసి ఓడిపోయాక క్యాపిటల్ హిల్స్ వద్ద ఆయన మద్దతుదారులు సమావేశమై అనంతరం అల్లర్లకు దిగారు. ఇందులో నవారోనే కీలకంగా పేర్కొంటారు. అందుకే ఆయనను అమెరికా కాంగ్రెస్ విచారణకు పిలిచింది. కానీ, ఆయన వెళ్లలేదు. దీంతో నాలుగు నెలల జైలు శిక్ష విధించగా నవారో దానిని అనుభవించారు.

# టీడీపీ పార్టీ క్యాడర్ వీక్...గవర్నమెంట్ స్ట్రాంగ్...నెక్ట్స్ పరిస్థితి ఏంటి ?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వం ఎలా ఉంది అంటే బలంగానే ఉంది అని జవాబు వస్తుంది. చంద్రబాబు అసలే వ్యూహకర్త. ఆయనకు తోడు అన్నట్లుగా మరో రెండు పార్టీలు వచ్చి చేరాయి. దాంతో మూడు పార్టీలతో ఏర్పడిన కూటమి ప్రభుత్వం అత్యంత పటిష్టంగా ఉంది. పైగా బాబు అనుభవశాలి కావడంతో కూటమిలో ఎలాంటి లుకలుకలు లేకుండా చూసుకుంటున్నారు. అంతా ఒక మాట ఒకే బాటగా ముందుకు సాగుతున్నారు.

**సూపర్ సిక్స్ తో దూకుడు :**

ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో మెజారిటీని టీడీపీ ప్రభుత్వం అమలు చేసి చూపించింది. సాధారణంగా టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను పెద్దగా నిలబెట్టుకోలేదని ఒక విమర్శ ఉంది. ఈసారి మాత్రం అలాంటిది ఏదీ లేకుండా సాధ్యమైనంత త్వరగానే హామీలను నెరవేర్చడం ద్వారా టీడీపీ కూటమి ప్రభుత్వం తన నిబద్ధతను చాటుకుంది. సూపర్ సిక్స్ హామీలు కూటమి ప్రభుత్వం నెరవేర్చలేదని వైసీపీ భావించినా అలాంటిది ఏదీ లేదని నిరూపించింది. దాంతో సూపర్ సిక్స్ హామీలతో కూటమి ప్రభుత్వం పూర్తి బలంగా ఉంది అని నివేదికలు వస్తున్నాయి.

**దూసుకుని పోతున్న వేళ :**

అలా కూటమి ప్రభుత్వం బ్రేకుల్లేని బండిగా దూసుకుని పోతున్న వేళ టీడీపీకి అడ్డూ అవాంతరాలు విపక్షాల నుంచి అయితే రావడం లేదు అని అంటున్నారు. మరెక్కడ నుంచి అంటే పార్టీ క్యాడర్ నుంచే అని చెబుతున్నారు. వింతగా విచిత్రంగా ఉన్నా ఇదే నిజం అని అంటున్నారు. ఎంతో క్రమశిక్షణ కలిగిన తెలుగుదేశం పార్టీలో కార్యకర్తలు ఎందుకు ఈ విధంగా వ్యవహరిస్తున్నారు అంటే మాకెందుకు అన్న నిర్లిప్తతతో ఉంటున్నారు అని అంటున్నారు. పనిచేయడం లేదని అంటున్నారు. వైసీపీలో క్యాడర్ సహాయ నిరాకరణ ఎలా ఉందో అచ్చం అలాగే టీడీపీలో ఉంది అని అంటున్నారు.

**కేసులు ఎందుకు పెట్టించుకోవాలి :**

మరీ దూకుడు చేస్తూ జనంలో ఉంటూ గట్టిగా పనిచేస్తే రేపటి రోజున వైసీపీ ప్రభుత్వం వస్తే తమ మీద కేసులు పడతాయని కార్యకర్తలు అంటున్నారని టాక్ ఉందిట. అంతే కాదు ప్రభుత్వం పథకాల మీద దృష్టితో ఉంది. దాంతో క్యాడర్ తో గ్యాప్ అయితే వస్తోంది అని అంటున్నారు. ఇక ఎమ్మెల్యేల తీరు చూస్తే అది కూడా ఇబ్బందిగానే ఉంది అని అంటున్నారు. ఎవరి స్థాయిలో వారు చేస్తున్న దూకుడు వల్ల అవినీతి ఎక్కువగా గ్రౌండ్ లెవెల్ లో ఉందని అంటున్నారు. ఎమ్మెల్యేల అవినీతి మీద కథలు కథలుగా వస్తున్నా చంద్రబాబు అయితే సరైన యాక్షన్ తీసుకోవడం లేదు అన్న చర్చ కూడా ఉంది. బహుశా ఈ రకమైన ధైర్యం వల్లనే వారు మరింత స్పీడ్ పెంచి తమకు తోచినట్లుగా వ్యవహరిస్తున్నారు అని అంటున్నారు.

**ప్రభుత్వానికే మార్కులు కానీ :**

ప్రభుత్వం బాగానే పనిచేస్తోంది అన్నది సాదర జనంలో వస్తున్న మాట. ఆ విధంగా మంచి మార్కులు పడుతున్నాయి. కానీ పార్టీ తీరే టీడీపీలో బాగా లేదని అంటున్నారు. క్షేత్ర స్థాయిలో జరుగుతున్నది పై స్థాయికి తెలియదా తెలిసినా యాక్షన్ తీసుకోలేకపోతున్నారా అన్నదే అంతా ఆలోచిస్తున్నారు. ఇక ఎమ్మెల్యేలు చాలా మంది పార్టీ ఆఫీసు ముఖం కూడా చూడడం లేదంటే ఆలోచించుకోవాల్సిందే అని అంటున్నారు. సంపాదనలో పడిన నేపథ్యంలో వారి వల్లనే జనంలో వ్యతిరేకత అయితే వేగంగా వస్తోంది అంటున్నారు.

ఎంత ప్రభుత్వం బాగా పనిచేసినా పార్టీ తీరు కూడా బాగుంటేనే మేలు జరుగుతుందని అంటున్నారు. అందువల్ల పార్టీని కూడా సూపర్ అనేలా హైకమాండ్ సరైన చర్యలు తీసుకోవాలని అంటున్నారు. లేకపోతే తర్వాత పరిస్థితి ఏమిటి అన్నదే పెద్ద ప్రశ్నగా మిగిలిపోతుందని అంటున్నారు. ఈ విషయంలో అయితే ఎవరికి వారుగానే పార్టీ హితైషులుగా సలహాలు సూచనలు ఇస్తున్నారు. మరి పెద్దలు ఫోకస్ పెట్టాల్సిందే అంటున్నారు. సో మొత్తానికి అదన్న మాట అసలు మ్యాటర్.

### యుఎస్ ఓపెన్ డ్రా రిలీజ్.. అందరి చూపు ఆ ముగ్గురిపైనే..

# తొలి రౌండ్‌లోనే జొకోవిచ్‌కు టఫ్ ఫైట్



**హైదరాబాద్ పెన్ పవర్:** టెన్నిస్ ఫ్యాన్స్ ఎంతగానో ఎదురు చూస్తున్న యూఎస్ ఓపెన్ డ్రా వచ్చేసింది. ఆదివారం (ఆగస్టు 24) నుంచి మొదటి రౌండ్ మ్యాచ్‌లు ప్రారంభం కానున్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్ గా వరల్డ్ నెంబర్ వన్ ప్లేయర్ సిన్నర్ బరిలోకి దిగనున్నాడు. హార్డ్ కోర్ట్ లో తిరుగులేకుండా దూసుకెళు_న్న సిన్నర్ మరో టైటిల్ పై కన్నేశాడు. 2024లో హార్డ్ కోర్ట్ లో జరిగిన రెండు గ్రాండ్ స్లామ్స్ టైటిల్స్ తో పాటు ఈ ఏడాది హార్డ్ కోర్ట్ లో జరిగిన ఆస్ట్రేలియా ఓపెన్ ను సిన్నర్ కైవసం చేసుకున్నాడు. తిరుగులేని ఫామ్ లో ఉన్న ఈ ఇటలీ ప్లేయర్ హాట్ ఫేవరెట్ గా బరిలోకి దిగబోతున్నాడు. తొలి రౌండ్ లో కోప్రివ్ తో సిన్నర్ టైటిల్ వేట ప్రారంభించనున్నాడు. జొకోవిచ్, అల్కరాజ్ లేకపోవడంతో తన డ్రా లో లేకపోవడంతో అలవోకగా ఫైనల్ కు చేరుకునే అవకాశం కనిపిస్తోంది. సెర్బియా లెజెండ్ నోవాక్ జొకోవిచ్ 38 ఏళ్ళ వయసులో గ్రాండ్ స్లామ్ సాధించాలని ఆరాటపడుతున్నాడు. జొకోవిచ్ కు రెండేళ్లుగా గ్రాండ్ స్లామ్ టైటిల్ లేదు. ఎలాగైనా యూఎస్ ఓపెన్ గెలిచి తిరిగి పుంజుకోవాలని భావిస్తున్నాడు. తొలి రౌండ్ లోనే ఈ సెర్బియా స్టార్ కు కఠినమైన డ్రా ఎదురైంది. 19 ఏళ్ళ లెర్నర్ టియెన్‌తో తన తొలి మ్యాచ్ ఆడనున్నాడు. టియెన్ 2025 ఆస్ట్రేలియన్ ఓపెన్ నాలుగో రౌండ్ లో డేనియల్ మెద్వెదేవ్‌ను ఓడించాడు.

స్పెయిన్ స్టార్ కార్లోస్ అల్కరాజ్‌తో రీల్లీ ఒపెల్కాతో తన తొలి మ్యాచ్ ఆడనున్నాడు. నాలుగో రౌండ్ లో 2021 ఛాంపియన్ డేనియల్ మెద్వెదేవ్ తో తలపడే అవకాశం ఉంది. ఇటీవలే టొరంటో టైటిల్ గెలిచి ఊపు మీదున్న బెన్ షెల్టన్ లేదా 2022 ఫైనలిస్ట్ కాస్పర్ రూడ్ లలో ఒకరితో క్వార్టర్ ఫైనల్స్ ఆడనున్నాడు. సెమీస్ లో జొకోవిచ్, ఫైనల్లో సిన్నర్ ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయి. టేలర్ ఫ్రిట్జ్,అలెగ్జాండర్ జ్వెరెవ్, జాక్ డ్రేపర్,బెన్ షెల్టన్ తొలి గ్రాండ్ స్లామ్ సింగిల్స్ టైటిల్ గెలవాలనే ఆశతో ఉన్నారు. 2014 ఛాంపియన్ మారిన్ సిలిక్ అలెగ్జాండర్ బుబ్లిక్‌తో తలపడనున్నాడు.

# అసాధ్యం అనుకుంటే అద్భుతం జరిగింది.. 29 బంతుల్లోనే 102 పరుగులు ఫినిష్



**హైదరాబాద్ పెన్ పవర్:** టార్గెట్ 40 బంతుల్లో 102 పరుగులు.. కొట్టాల్సిన రన్ రేట్ 15 ఉంది. క్రీజ్ లో పెద్దగా హిట్టింగ్ చేయలేని జోర్డాన్ కాక్స్, సామ్ కరణ్. ఇలాంటి పరిస్థుల మధ్య ఆ జట్టు గెలవడం దాదాపుగా అసాధ్యం. ఒకవేళ గెలిచినా చివరి వరకు మ్యాచ్ వెళ్లడం ఖాయం. కానీ హండ్రెడ్ లీగ్ లో సంచలనం చోటు చేసుకుంది. ట్రెంట్ రాకెట్స్ పై ఓవల్ ఇన్విన్సిబుల్స్ అద్భుత విజయాన్ని సొంతం చేసుకుంది. చివరి 40 బంతుల్లో 102 పరుగులు చేయాల్సిన దశలో టార్గెట్ మరో 11 బంతులు మిగిలించి ఫినిష్ చేయడం హైలెట్ గా మారింది. జోర్డాన్ కాక్స్ (58), సామ్ కుర్రాన్ (54) ధాటికి ట్రెంట్ రాకెట్స్ బౌలర్ల వద్ద సమాధానమే లేకుండా పోయింది. ఛేజింగ్ లో ఓవల్ ఇన్విన్సిబుల్స్ కు మంచి ఆరంభం దక్కలేదు. మొదటి 60 బంతులు ముగిసేసరికి కేవలం 70 పరుగులు మాత్రమే చేసింది. అయితే ఇక్కడ నుంచి అసలు విధ్వంసం మొదలైంది. 60 నుంచి 65 మధ్య 19 పరుగులు వచ్చాయి. కాక్స్ ఒక సిక్స్ కొడితే కరణ్ రెండు సిక్సర్లకు కొట్టాడు. ఆ తర్వాత సామ్ కుక్ వేసిన ఓవర్లో ఏకంగా 32 పరుగులు వచ్చాయి. అతను వేసిన 5 బంతుల్లో ఏకంగా 32 పరుగులు రావడంతో మ్యాచ్ ఒక్కసారిగా ఇన్విన్సిబుల్స్ వైపు మళ్లింది. రెండు 60 నుంచి 70 బంతుల మధ్య 51 పరుగులు రావడం విశేషం. స్టయినీస్ (81–85) వేసిన ఓవర్లో 25 పరుగులు రావడంతో మ్యాచ్ పై ట్రెంట్ రాకెట్స్ ఆశలు వదిలేసుకుంది. 87, 88 బంతులకు ఫోర్లు కొట్టి కాక్స్ జట్టుకు థ్రిల్లింగ్ విక్టరీ అందించాడు. అంతకముందు మొదట బ్యాటింగ్ చేసిన ట్రెంట్ రాకెట్స్ నిర్ణీత 100 బంతుల్లో 7 వికెట్లకు 171 పరుగులు చేసింది. రాకెట్స్ ఇన్నింగ్స్‌ను జో రూట్ (41 బంతుల్లో 76) టాప్ స్కోరర్ గా నిలిచాడు. లిండే 8 బంతుల్లో మూడు సిక్సర్లు, ఒక ఫోర్ తో 25 పరుగులు చేసి మెరుపులు మెరిపించాడు. లక్ష్య ఛేదనలో ఓవల్ ఇన్విన్సిబుల్స్ మరో 11 బంతులు మిగిలి ఉండగానే 4 వికెట్ల నష్టానికి 173 పరుగులు చేసి విజయం సాధించింది.

# చిన్నస్వామిలో వరల్డ్ కప్ మ్యాచ్‌లు లేవు.. వేరే స్టేడియానికి తరలించిన ఐసీసీ



**హైదరాబాద్ పెన్ పవర్:** సెప్టెంబట్ 30 నుంచి ప్రారంభం కానున్న ఐసీసీ విమెన్స్ వరల్డ్ కప్ వేదికలో స్వల్ప మార్పు చోటు చేసుకుంది. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిధ్యమిస్తున్న ఈ మెగా టోర్నీకి బెంగళూరులోని ఐకానిక్ ఎం. చిన్నస్వామి స్టేడియం ఆతిథ్య హక్కులను కోల్పోయింది. ఈ స్టేడియంలో మ్యాచ్ లు జరగవని ఐసీసీ శుక్రవారం (ఆగస్టు 22) కన్ఫర్మ్ చేసింది. 2025 జూన్ 4న చిన్నస్వామి స్టేడియంలో విషాదం చోటు చేసుకోవడమే ఇందుకు కారణం. చిన్నస్వామి స్టేడియంలో ఐపీఎల్ విజయోత్సవ వేడుకల తర్వాత జరిగిన తొక్కిసలాటలో 11 మంది ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. 32000 సీటింగ్ కెపాసిటీ ఉన్న చిన్నస్వామి స్టేడియంలో ఇకపై క్రికెట్ ఆడే సూచనలు కనిపించడం లేదు. ఇందులో భాగంగా ఈ స్టేడియంలో వరల్డ్ కప్ మ్యాచ్ లు కూడా వేరే స్టేడియానికి మార్చారు. ఈ స్టేడియంలో జరగాల్సిన ఐదు మ్యాచ్‌లను ఇప్పుడు నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంకు తరలించారు. షెడ్యూల్ ప్రకారం టోర్నమెంట్ తొలి మ్యాచ్ తో పాటు సెమీఫైనల్ జరగాల్సి ఉంది. “ఊహించని పరిస్థితుల కారణంగా షెడ్యూల్‌ను సర్దుబాటు చేసి వేదికను మార్చాల్సి వచ్చింది. అత్యుత్తమ మ్యాచ్ లను అందించగలిగే ఐదు ప్రపంచ స్థాయి వేడుకలు ఉండడం మాకు సంతోషంగా ఉంది”.అని ఐసిసి చైర్మన్ జే షా అన్నారు.ఇండియా, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, శ్రీలంక, బంగ్లాదేశ్, పాకిస్తాన్ .. ఈ జట్లు వరల్డ్ కప్ కోసం పోటీ పడనున్నాయి. ఆస్ట్రేలియా డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతోంది. సొంత దేశంలో టోర్నీ కావడంతో భారత్ హాట్ ఫేవరెట్. భారత్ చివరగా 2013లో ప్రపంచ్ కప్?కు ఆతిథ్యం ఇవ్వగా.. ఈ టోర్నీలో ఇండియా ఉమెన్స్ టీమ్ గ్రూప్ దశలోనే నిష్క్రమించింది. 2017లో లార్డ్స్‌లో జరిగిన ఫైనల్‌లో ఇంగ్లాండ్ చేతిలో ఓడిపోవడంతో వన్డే వరల్డ్ కప్ భారత మహిళలకు కలగానే మిగిలింది. ఈ సారి టోర్నీ భారత్?లోనే జరుగుతుండటంతో హర్మన్‌ప్రీత్ కౌర్ సేన టైటిలే లక్ష్యంగా బరిలోకి దిగుతోంది. మొత్తం ఎనిమిది జట్లు పాల్గొనే ఈ టోర్నీ 2025, సెప్టెంబర్ 30 నుంచి 2025 నవంబర్ 2 వరకు భారత్, శ్రీలంకలోని ఐదు వేదికలలో హైబ్రిడ్ మోడ్?లో జరగనున్నట్లు ఐసీసీ వెల్లడించింది. భారత్?లోని ముంబై, గౌహతి, ఇండోర్, విశాఖపట్నం స్టేడియాల్లో మ్యాచులు జరగనున్నాయి. పాకిస్తాన్ తమ మ్యాచ్‌లను శ్రీలంక కొలంబోలోని ఆర్ ప్రేమదాస స్టేడియంలో ఆడనుంది. భద్రతా కారణాల దృష్ట్యా పాక్ వెళ్లేందుకు భారత జట్టు నిరాకరించింది. దీంతో టోర్నీని హైబ్రిడ్ మోడ్?లో నిర్వహించి.. భారత్ ఆడే మ్యాచులను దుబాయ్ వేదికగా నిర్వహించారు.

# నటవారసుడంటే పడి చస్తున్న లారిస్సా బోనెస్సి

పూనమ్ బజ్వా ఫ్యాషన్‌కి నిప్పు పెడుతోంది





సోనమ్ బజ్వా దీవెనలలో నివసిస్తున్నారు



కింగ్ ఖాన్ షారూఖ్ వారసుడు ఆర్యన్ ఖాన్ తెరకెక్కించిన ‘ది బాలిలిలిడ్స్ ఆఫ్ బాలీవుడ్’ ప్రోమో ఇటీవల విడుదలైన సంగతి తెలిసిందే. ఈ ప్రోమోలో దర్శకుడిగా ఆర్యన్ ఖాన్ ప్రతిభను చూపాడని ఇండస్ట్రీ వర్గాలు ప్రశంసించాయి. ముఖ్యంగా టీజర్ విడుదలైన తర్వాత, కరణ్ జోహార్ – అనన్య పాండే సహా పలువురు సినీ ప్రముఖులు ఆర్యన్‌ను ప్రశంసలతో ముంచెత్తారు. వెబ్ సిరీస్ రాక కోసం ఎగ్జయిటింగ్ గా వేచి చూస్తున్నామని ప్రకటించారు.

అయితే ఇండస్ట్రీ వర్గాల నుంచి ప్రశంసల సంగతి అటుంచితే, ఆర్యన్ జీవితంలో అత్యంత ముఖ్యమైన వ్యక్తి లారిస్సా బోనెస్సీ ప్రశంస గురించే ప్రపంచం ఎక్కువగా పట్టించుకుంటోంది. ఆర్యన్ విదేశీ బ్యూటీ లారిస్సాతో డేటింగ్ చేస్తున్నట్లు పుకార్లు చాలా కాలంగా ఉన్నాయి. బ్రెజిలియన్ బ్యూటీ ఆర్యన్ తో సాన్నిహిత్యాన్ని ఎక్కువగా కోరుకుంటోంది. అందుకే ఇప్పుడు లారిస్సా పొగడ్త మీడియా హెడ్ లైన్స్ లోకి వచ్చింది.

ఇంతకీ లారిస్సా ఏమని పొగిడేసింది? అంటే... టీజర్ యూట్యూబ్ లో విడుదల కాగానే... “అన్‌స్టాపబుల్.., సాటిలేనిది.. నిజంగా ప్రపంచంలో ఎ1! గర్వించదగిన ప్రయత్నం.. తక్కువ అంచనాతో ఎక్కువగా రీచ్ అవుతుంది!” అంటూ వ్యాఖ్యను జోడించింది. ఆర్యన్ విషయంలో లారిస్సా మరీ ఇంతగా ఎందుకు ఎమోషనల్ అవుతోంది? అనేది అందరిలో సందిగ్ధతను నింపుతోంది. అసలింతకీ ఆర్యన్ తో లారిస్సా బాండింగ్ ఎలాంటిది? అనేది స్పష్టం కావాల్సి ఉందని నెటిజనులు వ్యాఖ్యానిస్తున్నారు.లారిస్సా బోనెసి ఎవరు? అంటే.. ప్రముఖ నటి కం మోడల్. 1990 మార్చి 28న బ్రెజిల్‌లో జన్మించిన ఈ బ్యూటీ బాలీవుడ్, టాలీవుడ్ కి సుపరిచితురాలు. రాజ్ అండ్ డి.కె 2013 యాక్షన్ కామెడీ ‘గో గోవా గాన్’లో కనిపించింది. టాలీవుడ్ లో సాయి ధరమ్ తేజ్ యాక్షన్–కామెడీ తిక్కలో కథానాయికగా ఆడిపాడింది. ఇవేగాక కొన్ని సౌత్ సినిమాల్లోను నటించింది. ఓలే, లాంకోమ్, లెవిస్ వంటి కొన్ని టాప్ బ్రాండ్స్ ప్రకటనల ప్రచారాలలో కూడా భాగమైంది.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com